

# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

## 400 రోజులు, 4000 కిలోమీటర్లు



# 1600




కి.మీ



# చైతన్యరథం



సమాజమే దేవాలయం. ప్రజలే దేవుళ్ళు


**Voice of the leader**

టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే వైసీపీ నాయకులు దోచుకున్నదంతా వెనక్కి రప్పించే బాధ్యత తీసుకుంటాను. ప్రతి మహిళకు ఏడాదికి రూ.20 వేలు ఆర్థిక లబ్ది చేకూర్చేలా ప్రత్యేక పథకాలను రూపొందించాం. సంపద సృష్టిస్తే సంక్షేమ పథకాలు ఇవ్వొచ్చు. పేదల సంక్షేమమే టీడీపీ లక్ష్యం. పేదలను ధనికులను చేస్తాం.

- నారా చంద్రబాబునాయుడు

FIRST TELUGU MULTIMEDIA E-PAPER

# జగన్ అవినీతిపై చర్యలు ఎప్పుడు?



- ప్రకటనలతోనే సరిపెడతారా?
- కేంద్ర మంత్రులకు టీడీపీ అధినేత సూటి ప్రశ్న
- అమిత్ షా వ్యాఖ్యలపై వైసీపీ బ్యాచ్ ఎందుకు స్పందించడం లేదు?
- వైసీపీ దోచుకున్నదంతా కక్కిస్తాం
- టీడీపీతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం
- కుప్పంపై కక్షగట్టారు
- ప్రభుత్వంపై మండిపడ్డ చంద్రబాబు

3



## సంక్షేమం ముసుగులో ప్రజలపై అప్పులు మోపిన జగన్



- జగన్ పాలనలో రాష్ట్రం అస్తవ్యస్తం... ఆర్థిక పరిస్థితి ఛిన్నాభిన్నం
- ప్రతి ఒక్కరిపై రూ.2.50 లక్షల అప్పు వేశారు
- బీజేపీ సపోర్ట్ లేకుండానే అవినాష్‌రెడ్డి అరెస్ట్ ఆగిందా?
- టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడు వెల్లడి

10,11



## రైతురాజ్యం తెస్తానని రైతులేని రాజ్యం చేస్తున్న జగన్!

- అసమర్థ పాలనతో అప్పుల్లో రాష్ట్రాన్ని మొదటి స్థానంలో నిలిపాడు
- టిడిపి అధికారంలోకి రాగానే హార్టీ కల్చర్ రీసెర్చి సెంటర్లు
- సోమశిల ముంపు బాధితులందరికీ పరిహారం అందజేస్తాం
- వ్యవసాయమంత్రి కోర్టు దొంగ... ఆయన సిబిఐ కేసులో బిజీ
- రైతులతో ముఖాముఖిలో యువనేత నారా లోకేష్

4,5

ఆత్మకూరు అసెంబ్లీ నియోజకవర్గంలో

## హోరెత్తిన యువగళం!

6 లో



దోపిడీదారులు, అవినీతిపరులతోనే

## నా పోరాటం

13 లో

చైతన్యరథం

# జగన్ అవినీతిపై చర్యలు ఎప్పుడు?







వైసీపీ ప్రభుత్వం పీకల్లోతు అవినీతిలో కూరుకుపోయిందని, సీఎం జగన్ అంత అవినీతిపరుడు దేశంలో ఎవరూ లేరని సాక్ష్యాత్తు కేంద్ర హోంమంత్రి అమిత్ షానే చెప్పడం రాష్ట్రంలోని పరిస్థితులకు అద్దంపడుతున్నాయని, సీఎం అవినీతిపై కేంద్ర మంత్రులు ప్రకటన చేయడం కాదు... జగన్‌పై చర్యలు ఎప్పుడు తీసుకుంటారో చెప్పాలి? అని టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు డిమాండ్ చేశారు. ప్రతిచిన్న విషయానికి టీడీపీపై ఆరోపణలు చేసే వైసీపీ బ్యాచ్ బీజేపీ నాయకుడు అమిత్ షా వ్యాఖ్యాలను ఎందుకు ఖండించలేదో చెప్పాలన్నారు. మూడు రోజుల పర్యటనలో భాగంగా బుధవారం చిత్తూరు జిల్లా కుప్పంలో పర్యటించిన ఆయన... వైసీపీ అరాచక పాలనను ఎండగట్టారు. వైసీపీ నాయకులు ఇష్టారీతిన కుప్పంలో గ్రానైట్‌ను దోచుకుంటున్నారని, అధికారంలోకి వచ్చాక దోచినదంతా కక్కిస్తానని స్పష్టం చేశారు. టీడీపీ అధికారం చేపట్టిన వెంటనే రాష్ట్రంలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తామని, ఏపీలో నిరుద్యోగులకు ఉద్యోగాలు రావాలంటే టీడీపీ అధికారంలోకి రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని పునరుద్ఘాటించారు. పేదలను ధనికులుగా మార్చడమే తమ లక్ష్యమని అందుకోసం ప్రత్యేకంగా పథకాలు రూపొందించామన్నారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీ కార్యకర్తలు ఉత్సాహంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. తెలుగుదేశంపార్టీ హయాంలోనే కుప్పం అభివృద్ధి జరిగిందని, పులివెందులకు సైతం నీళ్లు ఇచ్చిన ఘనత టీడీపీదేనని బాబు గుర్తు చేశారు. కానీ కుప్పంపై వైసీపీ సర్కార్ కక్ష కట్టిందని, ఈ నాలుగేళ్లలో కుప్పంలో ఏ ఒక్క పని చేయలేదని మండిపడ్డారు. కుప్పంను వైసీపీ నేతలు దోచుకుంటున్నారని, ఆ దొంగలను తరిమికొట్టాల్సిన బాధ్యత ప్రజలదేనన్నారు. 14 ఏళ్లగా ఈ రాష్ట్రానికి సేవలందించిన తనకే సొంత నియోజకవర్గంలో ఇల్లు కట్టుకోవడానికి అనుమతులు ఇవ్వడం లేదంటే అధికారులు ఎంత దిగజారి ప్రవర్తిస్తున్నారో అర్థం చేసుకోవచ్చునన్నారు. "నా ఇల్లు నేను కొట్టుకోవడానికి ఎందుకు అనుమతి ఇవ్వట్లేదు? రాష్ట్రం మీ తాత జాగీరా? మీ నాన్న సొత్తా? ఆంధ్రప్రదేశ్ ఐదు కోట్ల మంది ప్రజలది. రౌడీలను ఎక్కడికక్కడ అణగదొక్కుతాం. కుప్పంలో రౌడీయిజం చేస్తూ నాపైనే దాడికి యత్నించారు. పోలీసు వ్యవస్థ నిర్వీర్యమైపోయింది. తప్పుడు కేసులు పెట్టిన వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదు". అని చంద్రబాబు తెల్చిచెప్పారు. జగన్‌రెడ్డి అరాచకాన్ని ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించేది లేదని, బాబాయి హంతకుల్ని పట్టుకోలేని వాడు రాష్ట్రాన్ని పరిపాలించే అర్హత లేదన్నారు. సొంత చెల్లికి, తల్లికి న్యాయం చేయలని వాడు ప్రజల్ని ఏం ఉద్ధరిస్తాడు? అని చంద్రబాబు నిప్పులు చెరిగారు.

## పేదలను ధనికులను చేడయమే మా లక్ష్యం

"టీడీపీ అధికారంలోకి వస్తే ఏపీలో మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణంతో పాటు, ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఇస్తాం. 18 నుంచి 59ఏళ్ల వయసున్న ప్రతిమహిళకు నెలకు రూ.1500 చొప్పున ఆర్థిక సాయం చేయాలని నిర్ణయించాం. ఒకఇంటిలో ఎందరు మహిళలుంటే, అందరికీ ఆర్థికసాయం చేస్తాం. చదువుకునే పిల్లలు ఎంతమంది ఉంటే, అందరికీ ఒక్కొక్కరికి సంవత్సరానికి రూ.15వేలు ఇస్తానని చెప్పిన జగన్... మోసం చేశాడు. అమ్మఒడి పేరుతో దోచుకుంటున్నారు. ఒక ఇంట్లో ఎందరు విద్యార్థులుంటే, అందరికీ వారి చదువుల కోసం ఏటా రూ.15వేల చొప్పున ఆర్థికసాయం అందిస్తాం. సంపద సృష్టించేది పేదలను ధనికులను చేసేందుకే పేదలను ధనికులను చేసే కార్యక్రమం చేపడతున్నాం. సంపద సృష్టిస్తే ఆదాయం పెరుగుతుంది. ఆదాయం పెరిగితే సంక్షేమ కార్యక్రమాలు చేపట్టవచ్చు. జగన్ పాలనలో రాష్ట్రంలోని యువత నిర్వీర్యమైంది. 2.30లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేస్తానని హామీ ఇచ్చి మాటతప్పి మడమ తిప్పాడు. టీడీపీ హయాంలో నిరుద్యోగులకు నెలకు రూ.2వేల నిరుద్యోగభృతి అందించింది. జగన్ ముఖ్యమంత్రి అయ్యాక దాన్ని రద్దు చేశాడు. టీడీపీ ప్రభుత్వం వచ్చిన వెంటనే రూ.3వేల నిరుద్యోగభృతితో పాటు 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తాం. ప్రతిరైతుకి సంవత్సరానికి రూ.20వేల ఆర్థిక సాయం అందిస్తాం. పేదలకు ఉచితంగా ఇంటింటికి తాగునీరు కల్పించడం, బీసీలకు రక్షణకు ప్రత్యేక చట్టం వంటి కార్యక్రమాలు చేపడతాం.






పాదయాత్ర హామీ ఏమైంది జగన్ రెడ్డి?

తేది : 03-12-2017
స్థలం : కర్నూలు జిల్లా, కోడుమూరు
హామీ : రైతుల కోసం బీమా

3

రైతన్న కోసం..
వైఎస్సార్ బీమా



నేడు

పాత బీమాని నిలిపివేసి
సంవత్సరానికి
ఒక లక్ష కుటుంబాలకు
జరగవలసిన మేలును
జగన్‌రెడ్డి అందకుండా
వంచించాడు

మాట తప్పి మడమ తిప్పిన జగన్‌రెడ్డి

చైతన్యరథం



# రైతురాజ్యం తెస్తానని రైతులేని రాజ్యం చేస్తున్న జగన్!

ఆత్మకూరు: రాష్ట్రంలో రైతు రాజ్యం తెస్తానన్న జగన్ రైతులేని రాజ్యంగా మారుస్తున్నాడని యువనేత నారా లోకేష్ పేర్కొన్నారు. ఆత్మకూరు అసెంబ్లీ నియోజకవర్గం నాయుడుపల్లిలో రైతులతో యువనేత లోకేష్ ముఖాముఖి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ జగన్ అసమర్థ పాలన కారణంగా రైతు ఆత్మహత్యల్లో ఏపి దేశంలోనే నంబర్ 3 గా ఉంది రైతు పై ఉన్న తలసరి అప్పు లో ఏపిని నంబర్ 1 చేశాడు జగన్. టిడిపి హయాంలో ఒక్కో రైతు పై రూ.75 వేలు అప్పు ఉంటే ఇప్పుడు జగన్ పాలనలో ఒక్కో రైతుపై రూ.2.50 లక్షలకు చేరింది. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులకు ఆదుకోవడానికి అన్నదాత పథకం కింద ఏడాదికి రూ.20 వేలు ఇస్తాం. వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చడమే టిడిపి లక్ష్యం. టిడిపి హయాంలో ఒకే సంతకంతో 50 వేల లోపు ఉన్న రుణాలు అన్ని మాఫీ చేసాం.విత్తనాలు, ఎరువులు, పురుగుల మందులు అన్ని సబ్సిడీ లో అందించాం. ఉపాధి హామీ పథకాన్ని లింక్ చేసి పంట కుంటలు తవ్వాం. 90 శాతం సబ్సిడీ తో డ్రిప్ ఇరిగేషన్ ఇచ్చాం. రైతు రథాలు, ఎన్టీఆర్ జలసిరి కింద బోర్ వేసి సోలార్ పంపు సెట్లు, సూక్ష్మ పోషకాలు ఇచ్చాం. ప్రతి ఎకరాకు సాగునీరు అందించడం లక్ష్యంగా సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేశాం.

### సోమశిల నిర్వాసితులకు పరిహారం ఇస్తాం

టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే సోమశిల ప్రాజెక్టు పూర్తి చేసి ముంపు బాధితులకు పరిహారం అందిస్తాం. పిల్ల కాలువలు కూడా పూర్తి చేసి ప్రతి ఎకరానికి సాగు నీరు అందిస్తాం. హార్టి కల్చర్ ని టిడిపి హయాంలో పెద్ద ఎత్తున ప్రోత్సహించాం. వైసిపి ప్రభుత్వం వచ్చిన తరువాత కనీస సహకారం ఇవ్వడం లేదు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే హార్టి కల్చర్ పంటల వారీగా రీసెర్చ్ సెంటర్లు ఏర్పాటు చేస్తాం. ఎక్కువ రకాలు సాగు చేసేలా రైతులకు అన్ని విధాలా సహకారం అందిస్తాం. ప్రతి పంటకు రీసెర్చ్ సెంటర్లు ఏర్పాటు చేసి తక్కువ ధరకే మొక్కలు అందిస్తాం. మామిడి, అరటి, దానిమ్మ, కర్బూరం, బొప్పాయి ఇతర దేశాలకు కూడా ఎగుమతి చేసేలా కంపెనీలతో ఒప్పందం చేసుకొని రైతులను ఆదుకుంటాం. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే విత్తనం దగ్గర నుండి గిట్టుబాటు ధర ఇచ్చే వరకూ బాధ్యత తీసుకుంటాం. పల్పింగ్ యూనిట్లు ఏర్పాటు చేస్తాం. ఫుడ్ ప్రాసెసింగ్ కంపెనీలు ఏర్పాటు చేస్తాం. జగన్ పాలనలో రైతులకు ఇచ్చే అన్ని సంక్షేమ కార్యక్రమాలను రద్దు చేసి రూ.7,500 ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారు.

(మిగతా వివరాలు 5వ పేజీలో)

జగన్ పనైపోయింది...

## రాబోయేది టిడిపి ప్రభుత్వమే!

జగన్ పనైపోయింది. రాబోయేది టిడిపి ప్రభుత్వమే. మిర్చి, పత్తి రైతులు తీవ్రంగా నష్టపోయారు. కల్తీ విత్తనాలు, ఎరువులు, పురుగుల మందులు కారణంగా నష్టపోతున్నారు. కల్తీ విత్తనాలు వైసిపి నాయకులే సరఫరా చేస్తున్నారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే నకిలీ విత్తనాలు పంపిణీ చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం. మిర్చి రైతులు పెట్టుబడి పెరిగి తీవ్రంగా నష్టపోతున్నారు. ఇన్పుట్ సబ్సిడీ, విత్తనాలు సబ్సిడీలో అందిస్తాం. మిర్చి అమ్ముకోవడానికి లోకల్ మార్కెట్లు ఏర్పాటు చేస్తాం. గుంటూరు వెళ్లి అమ్ముకోవాల్సిన కష్టాలు తొలగిస్తాం. నకిలీ విత్తనాలు, పురుగుల మందులు, ఎరువులు అమ్మకుండా ప్రత్యేక చట్టం తీసుకొస్తాం. గోదావరి, కృష్ణా, పెన్నా అనుసంధానం చేస్తేనే రాష్ట్రంలో సాగునీటి సమస్య శాశ్వతంగా పరిష్కారం అవుతుంది. ఒక అవగాహన లేని వ్యక్తి ముఖ్యమంత్రి అయితే ఎంత ప్రమాదమో రాష్ట్రంలోని ప్రాజెక్టులు చూస్తే అర్దం అవుతుంది. అన్నమయ్య డ్యాం కొట్టుకుపోయింది. పొగాకు రైతులు కూడా తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. పెట్టుబడి పెరిగి తీవ్రంగా నష్టపోతున్నారు. అంతర్జాతీయ స్థాయిలో పొగాకు కు రేటు బాగున్నా ఇక్కడి రైతులకు గిట్టుబాటు ధర ఉండటం లేదు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే పొగాకు రైతులని ఆదుకుంటాం. మద్దతు ధర వచ్చేలా చర్యలు తీసుకుంటాం.



## నెల్లూరు జిల్లాకు అన్యాయం చేసిన అనిల్

వైసిపి పాలనలో మొదటి రెండేళ్లు నెల్లూరు జిల్లాకి చెందిన అనిల్ ఇరిగేషన్ మంత్రి గా ఉన్నారు. నెల్లూరు జిల్లా లో ఒక్క ప్రాజెక్టు పూర్తి చెయ్యలేదు. నెల్లూరు జిల్లాకి ఆయన తీవ్ర అన్యాయం చేశారు. ఇప్పుడు నెల్లూరు జిల్లా కి చెందిన కాకాణి గోవర్ధన్ రెడ్డి గారు వ్యవసాయ శాఖ మంత్రిగా ఉన్నారు. కాకాణి కోర్టు దొంగ. ఆయన సీబిఐ కేసులో బిజీగా ఉన్నాడు. సొంత జిల్లా లో అకాల వర్షాలతో రైతులు నష్టపోతే వారిని ఆదుకోవాలనే ఆలోచన కూడా కోర్టు దొంగ కి రాలేదు. జగన్ పాలనలో భూసార పరీక్షా కేంద్రాలకు కరెంట్ బిల్లులు చెల్లించక మూతబడ్డాయి. ప్రతి నియోజకవర్గం లో ఏడాదికి 500 బోర్లు వేస్తానని జగన్ ఎన్నికల ముందు హామీ ఇచ్చి, మాటతప్పాడు. అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను వైసిపి ప్రభుత్వం ఆదుకోలేదు. వైసిపి పాలనలో వరి రైతులు తీవ్రంగా నష్టపోయారు. గతంలో రూ.20 వేలు పెట్టుబడి అయితే ఇప్పుడు రూ.40 వేలు అవుతుంది. కనీసం ఎంత ధాన్యం కొంటారో చెప్పలేని దుస్థితి. నెల్లూరు జిల్లాలో ధాన్యం కుంభకోణం రాష్ట్రం మొత్తం చూసింది. వరి రైతులని టిడిపి ప్రభుత్వం వచ్చిన వెంటనే గిట్టుబాటు ధర ఇచ్చి ఆదుకుంటాం. సకాలంలో డబ్బులు వేస్తాం.





చైతన్యరథం

# రైతురాజ్యం తెస్తానని రైతులేని రాజ్యం చేస్తున్న జగన్!











**ముఖాముఖీ సమావేశంలో రైతుల అభిప్రాయాలు**

**కలారి రమణయ్య, పడమటి నాయుడుగారిపల్లి :** సోమశిల ప్రాజెక్టు కింద మా గ్రామాన్ని ముంపు గ్రామంగా ప్రకటించారు. ముంపు గ్రామంగా ప్రకటించిన పదేళ్ల నాటి నుండి గ్రామంలో ఒక్క పనీ చేయడంలేదు. మాకు రోడ్లు ఇవ్వడం లేదు..మరుగుదొడ్లు మంజూరు చేయడం లేదు. ఆర్ అండ్ ఆర్ కింద ప్యాకేజీ ఇస్తామన్నారు..ఇవ్వలేదు. టీడీపీ ప్రభుత్వం వచ్చాక మాకు మౌళిక సదుపాయాలు కల్పించి, పరిహారం ఇప్పించండి.

**చెన్నారెడ్డి :** హార్టికల్చర్ అయితేనే మాకు బాగుంటుంది. కానీ ఈ ప్రభుత్వం వచ్చాక సబ్సిడీలేమీ లేవు. సబ్సిడీలు ఇంకా పెంచాలి. ఆర్గానిక్ డెవలప్ చేస్తే ప్రజలకు ఉపయోగపడుతుంది.

నర్రా రమణయ్య, గౌరివరం: ఉద్యాన వనాలకు గతంలో సబ్సిడీ వచ్చేది..ఇప్పుడు ఇవ్వడం లేదు. మిర్చి విత్తనాలు కొనాలంటే లక్షల్లో ధర ఉంటోంది. ఈ ప్రభుత్వం సూక్ష్మపోషకాలు అందించడం లేదు. స్ప్రేయర్లు కూడా ఇవ్వడం లేదు. మీ ప్రభుత్వం వచ్చాక గతంలో ఇచ్చిన సబ్సిడీలు మళ్లీ ఇవ్వండి.

**శ్రీనివాసులు :** ఆత్మకూరు పరిధిలోని మెట్టప్రాంతంలో పామాయిల్ సాగు ఎక్కువగా ఉంది. గతంలో రూ.40 ఉన్న మొక్క ఇప్పుడు రూ.250 ఉంది. మీ డబ్బులతో సొంతంగా తెచ్చుకోండి..తర్వాత సబ్సిడీ ఇస్తాం అంటున్నారు. అవి ఎప్పుడు ఇస్తారో తెలియదు. పామాయిల్ పంటకు రుణాలు కూడా ఇవ్వడం లేదు. కర్జూర మొక్క కూడా ఎక్కువ ధర ఉంది..అది కూడా సబ్సిడీలో అందించాలి. గతంలో పైపులైన్లు వేసుకున్నాం..మొక్కలకు పెట్టే పేపరు బండిల్స్ సబ్సిడీతో ఇస్తే బాగుంటుంది. నైరుతి - ఈశాన్య రుతుపవనాలకు మా ప్రాంతం చివర ఉంటుంది. సాగునీటి ప్రాజెక్టులతో చెరువులను అనుసంధానం చేస్తే భూగర్భ జలాలు పెరుగుతాయి.

**పెంచలయ్య, మర్రిపాడు :** మేము ఎక్కువగా పొగాకు సాగు చేస్తాం. పెట్టుబడి ఎక్కువగా అవుతోంది..మద్దతు ధర రావడం లేదు. కనీస మద్దతు ధర రూ.30 వేలు ఉంటేనే మిగులు ఉంటుంది. ఐదెకరాలకు రూ.8 లక్షలు పెట్టుబడి అయితే రాబడి రూ.7లక్షలే ఉంటోంది. పొగాకు పంటకు మద్దతు ధర కావాలి.



రమణయ్య, చుంచులూరు : మేము ఎక్కువగా మిర్చి సాగు చేస్తాం. గతంలో రూ.25 వేలు ఉండే మిర్చి విత్తనాలు ఇప్పుడు రూ.లక్షకు చేరింది. పచ్చిమిర్చికి ధర లేనప్పుడు పండుమిర్చికి ఉంచుతున్నాం. ఎండిన తర్వాత వాటిని గుంటూరు వెళ్లి అమ్ముకుంటున్నాం. పండుమిర్చికి స్థానికంగా యార్డు ఏర్పాటు చేయాలి.

**కలసల శ్రీనివాస్ యాదవ్, పడమటినాయుడుపల్లి:** మా గ్రామంలో యేటా 500 ఎకరాలు పత్తి సాగుచేస్తాం. ఈ ప్రభుత్వంలో కల్తీ విత్తనాలు సరఫరా చేశారు. ఎకరాకు 25 క్వింటాలు రావాల్సిన పత్తి 3 క్వింటాలు వచ్చింది. గిట్టుబాటు లేక, దిగుబడి లేక రైతులు ఆత్మహత్య చేసుకునే పరిస్థితి వచ్చింది. మీ ప్రభుత్వం వచ్చాక నకిలీ విత్తనాలు అరికట్టాలి.

**కేతా విజయభాస్కర్ రెడ్డి, రావులపాడు :** మర్రిపాడు మండలం మినహా మిగతా 4 మండలాల్లో ఎక్కువగా వరి సాగు ఉంది. గతంలో అమ్మిన వరికి ఇప్పటికీ డబ్బులు చెల్లించలేదు. ధాన్యం రవాణా పేరుతో రూ.180 కోట్లు దోచుకున్నారు. ప్రతి పీపీసీ సెంటర్ వద్ద కల్లం ఏర్పాటు చేయాలి. కల్లం నుండే మిల్లులకు ధాన్యాన్ని నేరుగా తరలించాలి. టీడీపీ హయాంలో 15 రోజులకే ధాన్యం డబ్బులు వచ్చేవి..ఇప్పుడు నెలలు గడుస్తున్నా డబ్బులు ఇవ్వడం లేదు.





చైతన్యరథం

## ఆత్మకూరు అసెంబ్లీ నియోజకవర్గంలో...

# హోరెత్తిన యువగళం!

### అడుగడుగునా యువనేతకు జననీరాజనం... వినతుల వెల్లువ 1600 కి.మీ. మైలురాయికి చేరిక... చుంచులూరు వద్ద హార్టీకల్చర్ సొసైటీకి శిలాఫలకం



ఆత్మకూరు: యువనేత నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర ఆత్మకూరు అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో హోరెత్తించింది. అడుగడుగునా యువనేతకు మహిళలు, యువకులు, వృద్ధులు ఎదురేగి ఘన స్వాగతం పలికారు. దారిపొడవునా గ్రామాల్లో పార్టీ కార్యకర్తలు, అభిమానులు యువనేతను ఘనంగా స్వాగతించారు. అడుగడుగునా మహిళలు హారతులతో నీరాజనాలు పట్టారు. 126వ రోజు పాదయాత్ర నాయుడుపల్లె క్యాంపు సైట్ నుంచి ప్రారంభమైంది. మర్రిపాడు మండలం చుంచులూరు వద్ద పాదయాత్ర 1600 కి.మీ మైలురాయి చేరుకుంది. ఈ సందర్భంగా చుంచులూరులో హార్టికల్చర్ కోఆపరేటివ్ సొసైటీ ఏర్పాటుకి యువనేత శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. దీనిద్వారా ఉద్యానవన పంటలు సాగుచేసే రైతులకి అన్నివిధాలా మేలు జరుగుతుంది. అధికారంలోకి వచ్చిన వెంటనే సొసైటీ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటానని చెప్పారు. పాదయాత్ర ప్రారంభానికి ముందు నాయుడుపల్లె క్యాంప్ సైట్ లో రైతులతో ముఖాముఖి సమావేశమై వారి సాధకబాధకాలు తెలుసుకున్నారు. యువనేత ఎదుట వివిధ గ్రామాల ప్రజలు, దళితులు, రైతులు తాము ఎదుర్కొంటున్న సమస్యలపై వినతిపత్రాలు సమర్పించారు. టీడీపీ అధికారంలోకి వచ్చాక అందరి సమస్యలు పరిష్కరిస్తుందని భరోసా ఇచ్చి ముందుకు సాగారు. 126వరోజున యువనేత లోకేష్ 14 కి.మీ. పాదయాత్ర చేశారు. ఇప్పటివరకు యువగళం పాదయాత్ర 1611 కి.మీ. పూర్తయింది.









## యువనేత ఎదుట వ్యక్తమైన సమస్యలు

### వృధాప్య పెన్షన్ తొలగించారు

నాకు పదేళ్ల నుండి వృధాప్య పెన్షన్ వస్తోంది. ఇప్పుడు నా వయసు 73 ఏళ్ళు. వైసీపీ ప్రభుత్వం వచ్చాక కూడా మూడేళ్లపాటు పెన్షన్ వచ్చింది. కానీ ఏడాది క్రితం తొలగించారు. ఎందుకు తొలగించారని అడిగితే మీకు పొలం ఎక్కువగా ఉంది అన్నారు. మా ముగ్గురు అన్నదమ్ములకు కలిసి 10 ఎకరాలు ఉంది. కాకుంటే కుటుంబం అంతా ఒకే రేషన్ కార్డులో ఉన్నాం. పది ఎకరాలు ఉండి, ఒకే కార్డులో ఉన్నప్పటికీ గతంలో వచ్చింది.. కానీ ఇప్పుడు జీవో వచ్చింది.. ఇవ్వొద్దని చెప్పారని అంటున్నారు.

- కర్రావుల రామయ్య, పదమటినాయుడుపల్లి.

### మూడేళ్లుగా బస్సు సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నాం

మా గ్రామానికి గత మూడేళ్ళుగా బస్సు సౌకర్యం లేదు. మేము సెంటర్ కు వెళ్లాలంటే 3కిలోమీటర్లు కాలినడకన వెళ్లాల్సివస్తోంది. అనంతపురం, బీసీ కాలనీ, కుంటవెల్లిపాడు, పి.నాయుడుపల్లె గ్రామాలకు గతంలో బస్సు సౌకర్యం ఉండేది. అనంతపురం-కుంటవెల్లిపాడు గ్రామాల మధ్య బ్రిడ్జి సౌకర్యం లేకపోవడంతో బస్సు సౌకర్యం లేదు. బ్రిడ్జి గురించి నాయకులు, అధికారులను ఎన్నిసార్లు అడిగినా ఎవరూ పట్టించుకోవడం లేదు. మా గ్రామంలోని పాఠశాలకు ఆటస్థలం లేదు. మాకు శ్మశానవాటిక ప్రత్యేకంగా లేదు. కాలువగట్ల మీద శవాలను ఖననం చేయాల్సివస్తోంది.

- రాంబాబు, అనంతపురం గ్రామం, మర్రిపాడు మండలం.

### ప్రాథమిక పాఠశాలకు రోడ్డు సౌకర్యం లేదు

'మా గ్రామంలో రోడ్లు అధ్వానంగా ఉన్నాయి. సీసీ రోడ్లు గత ప్రభుత్వంలో వేసినవే తప్ప, వైసీపీ పాలనలో ఒక్క రోడ్డు కూడా వేయలేదు. మా గ్రామంలోని ప్రాథమిక పాఠశాలకు వెళ్లే రోడ్డు అస్తవ్యస్తంగా ఉంది. వర్షాకాలం వస్తే పిల్లలు స్కూలుకు వెళ్లడానికి అనేక ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు, నాయకులు దీనిగురించి పట్టించుకోవడం లేదు. మాకు మంచినీటి కుళాయి సౌకర్యం లేదు. మేమే సొంతంగా మోటార్లు పెట్టుకుని దాహార్తిని తీర్చుకోవాల్సివస్తోంది. డ్రైనేజీలు లేవు. మురుగునీరు, వర్షపునీరు ఇళ్లముందే నిల్వ ఉండడంతో దోమల బెడద అత్యధికంగా ఉంటోంది. నిత్యం రోగాల బారిన పడుతున్నాం.

-వినోద్, నాయుడుపల్లె బీసీ కాలనీ, మర్రిపాడు మండలం

చైతన్యరథం

# యువనేత ఎదుట వైసిపి కబ్జా బాధితుల ఆవేదన

## రికార్డులు మార్చేసి నా భూమి కొట్టేశారు!



రికార్డులు తారుమారు పేరుచేసి తమ పొలాన్ని కబ్జాచేయడమేగాక, తమపై ఎమ్మెల్యే బావమరిది శ్రావణ్ కుమార్ ఎదురు కేసు పెట్టించాడని మర్రిపాడుకు చెందిన ఎస్ కె మహబూబ్ బాషా యువనేత నారా లోకేష్ వద్ద వాపోయాడు. నాయుడుపల్లిలో తమకు జరిగిన అన్యాయాన్ని ఆయన యువనేతకు తెలియజేస్తూ... 2002లో టీడీపీ ప్రభుత్వ హయాంలో అల్లంపాడు రెవెన్యూ పరిధిలోని సర్వే నంబర్ 528లో మాకు 7ఎకరాల బీడు భూమిని ఇచ్చారు. దాన్ని మేము బాగుచేసుకుని సాగు చేసుకుని జీవనాధారంగా మలుచుకున్నాం. 2018లో మల్లిపెద్ది రవీంద్రనాథ్, కుంచెం రమణయ్య, చేజర్ల జ్యోతి, కన్నె మరకల రమణయ్య అనేవారు అడంగల్ ను మార్ఫింగ్ చేసి మా భూమితోపాటు ఈ సర్వే నెం.లోని 17.26 ఎకరాలను వారిపేరిట రాయించుకున్నారు. ఈ నలుగురిలో ముగ్గురు మా గ్రామానికి సంబంధించిన వారే కాదు. వీరు మా పేర్లను 1బి అడంగల్ నుండి తొలగించి, వారి పేర్లను నమోదు చేసుకుని బ్యాంకుల్లో లోన్లు కూడా తెచ్చుకున్నారు. దీనిపై మేము ఎమ్మార్వోను కలువగా 1బి అడంగల్ రికార్డుల్లో భూమి వేరే వారి పేరుమీద మార్చబడి ఉందని, అది వారి పేరిట రిజిస్ట్రేషన్ కూడా అయిందని చెప్పారు. మేం ఆరాతీయగా ఆత్మకూరు మున్సిపాలిటీ వైస్ చైర్ పర్సన్ శ్రావణ్ కుమార్ తల్లి కోడూరు కౌశల్యమ్మ పేరు మీద మా పొలం రిజిస్ట్రేషన్ అయినట్లు తెలిసింది. మా పొలంతో పాటు పక్కనున్న మరో 7 ఎకరాలు ఆమె పేరుమీద రిజిస్ట్రేషన్ జరిగినట్లు తెలుసుకున్నాం. శ్రావణ్ కుమార్ అనే వ్యక్తి ప్రస్తుత ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డికి బావ కావడంతో మాపై కక్షపూరిత చర్యలకు పాల్పడుతున్నాడు. మేము ఆయనపై న్యాయం పోరాటం చేస్తున్నందుకు మాపై 2022 నవంబర్ 25న అట్రాసిటీ కేసును పెట్టించారు. ఆయనతో పోరాడలేక మర్రిపాడు మండల ఎమ్మార్వో కార్యాలయం ఎదుట పెట్రోల్ పోసుకుని ఆత్మహత్యాయత్నం చేయగా, పోలీసులు నన్ను అడ్డుకున్నారు. మండల సర్వేయర్ కూడా భూమి మాదేనని సర్టిఫికెట్ కూడా ఇచ్చినా, ఆర్డీఓ, ఎమ్మార్వో పట్టించుకోలేదు. సీజేఎఫ్ఎస్ పొలం ఎలా రిజిస్ట్రేషన్ అవుతుందని నేను ఎమ్మార్వోను ప్రశ్నించగా... రాజకీయ వత్తిళ్లు ఉన్నాయని చెప్పారు. మా పొలాన్ని మాకు ఇప్పించి మాకు న్యాయం చేయాలని వేడుకున్నాడు. టీడీపీ అధికారంలోకి రాగానే రికార్డులను పరిశీలించి న్యాయం చేస్తానని యువనేత లోకేష్ హామీ ఇచ్చారు.

## భూమిలోకి వెళ్లనీయకుండా వైసిపినేత అడ్డుకుంటున్నాడు!

వైసిపి నేత తన పొలాన్ని ఆక్రమించి, భూమిలోకి రాకుండా అడ్డుకుంటున్నాడని చేజర్ల మండలం కాళాయపాలెంకు చెందిన బొర్రా రామయ్య యువనేత లోకేష్ ఎదుట ఆవేదన వ్యక్తం చేశాడు. నాయుడుపల్లి క్యాంప్ సైట్‌లో యువనేత లోకేష్ తమభూమిని వైసిపి నేత ను కలిసి తమ సమస్యను తెలియజేశాడు. నాగుల వెల్లటూరు పంచాయతీ కాళాయపాలెం గ్రామంలోని సర్వే నంబర్ 10/3లో 2.03సాగు చేసుసెంట్లు, పక్కనే ఉన్న అసైన్ మెంట్ 2 ఎకరాల భూమి నా పేరు మీద ఉంది. దీన్ని మేము 45 ఏళ్లుగా కుంటున్నాము. అదే గ్రామానికి చెందిన వైసీపీ నేత దాపాటి రవీంద్రనాయుడు ఆయనకున్న 35ఎకరాలతోపాటు మా 4ఎకరాలు కూడా కౌలుకు తీసుకుని గతంలో సాగు చేసుకున్నాడు. తర్వాత మా పొలం మేము సాగు చేసుకుంటామని చెప్పడంతో, ఆయన పొలం పక్కన నుండి వచ్చే కాల్వ నీటిని మా పొలంలోకి రాకుండా అడ్డుకున్నారు. మాకున్న 4 ఎకరాల పొలం తనదేనని, నా ఎంజాయ్ మెంట్లో ఉందని అన్నాడు. మా 4ఎకరాలకు తన పేరుపై పట్టా ఇవ్వాలని భూరక్ష సర్వే సమయంలో అధికారులను ప్రలోభపెట్టాడు. 1-బి అడంగల్ లో ఇప్పటికీ నా పేరుమీదే పొలం వివరాలు ఉన్నాయి. తహసీల్దార్ కు కూడా జరిగిన విషయాన్ని తెలిపగా, పొలం మీ పేరు మీదనే ఉందన్నారు. అయినా వైసీపీ నేత రవీంద్ర నాయుడు మీ భూమి నాకు అమ్మారంటూ దొంగ పత్రాలు చూపిస్తూ, పొలంలోకి రానివ్వకుండా బెదిరిస్తున్నాడు. మీరు మాకు న్యాయం చేయాలని విన్నవించాడు. టీడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రికార్డులను పరిశీలించి న్యాయం చేస్తామని లోకేష్ భరోసా ఇచ్చారు.





## 1600 కి.మీ. మైలురాయికి చేరిన యువగళం!

### చుంచులూరు వద్ద హార్టీకల్చర్ సొసైటీకి శిలాఫలకం




రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి అరాచకపాలనను తుదముట్టించడమే లక్ష్యంగా అప్రతిహతంగా సాగుతున్న యువగళం పాదయాత్ర ఈరోజు 1600 కి.మీ. మైలురాయికి చేరుకోవడం సంతోషంగా ఉంది. ఈ సందర్భంగా ఆత్మకూరు నియోజకవర్గం మర్రిపాడు మండలం చుంచులూరు వద్ద హార్టికల్చర్ కోఆపరేటివ్ సొసైటీ ఏర్పాటుకి శిలాఫలకాన్ని ఆవిష్కరించాను. దీనిద్వారా ఉద్యానవన పంటలు సాగుచేసే రైతులకి అన్నివిధాలా మేలు జరుగుతుంది. అధికారంలోకి వచ్చిన వెంటనే సొసైటీ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటానని యువగళం సాక్షిగా మాట ఇస్తున్నాను.

\- నారా లోకేష్

చైతన్యరథం

# సమస్యలను సావధానంగా వింటున్న యువనేత

## ప్రత్యేక చొరవ తీసుకుని పరిష్కరిస్తానని బాధితులకు లోకేష్ భరోసా





**నారా లోకేష్‌ను కలిసిన గోగులపల్లె గ్రామ రైతులు**

ఆత్మకూరు నియోజకవర్గం గోగులపల్లె గ్రామ రైతులు యువనేత లోకేష్‌ను కలిసి తాము ఎదుర్కొంటున్న సమస్యలపై వినతిపత్రం సమర్పించారు.మా గ్రామంలో రైతులంతా బోరు బావులపై ఆధారపడి వ్యవసాయం చేస్తున్నాం.గ్రామంలో అత్యధికంగా మిరప పంట పండిస్తున్నాం. మర్చికి ప్రభుత్వం మద్దతు ధర ప్రకటించడం లేదు.పురుగుమందులు, ఎరువుల ధరలు విపరీతంగా పెరిగిపోయాయి.వ్యవసాయ ఖర్చులు పెరిగడం, మద్దతు ధర లేకపోవడంతో తీవ్రంగా నష్టపోతున్నాం.ఆరుగాలం పండించిన పంటను దళారులకు తెగనమ్ముకోవాల్సి వస్తోంది.వైసీపీ ప్రభుత్వంలో డబ్బులు కట్టినా విద్యుత్ కనెక్షన్,సకాలంలో ట్రాన్స్ ఫార్మర్లు ఇవ్వడం లేదు.మీరు అధికారంలోకి వచ్చాక సబ్సిడీ ఎరువులు, పురుగుమందులు, డ్రిప్ ఇప్పించాలని కోరుతున్నాం.

**నారా లోకేష్ స్పందిస్తూ...**

జగన్మోహన్ రెడ్డి చేతగాని పాలన రైతుల పాలిట శాపంగా మారింది.నాలుగేళ్లుగా తీవ్ర నష్టాల్లో కూరుకుపోయిన రైతులు ఆత్మహత్యలకు చేసుకుంటున్నారు.దేశం మొత్తమ్మీదఏపి రైతులు అప్పుల్లో మొదటి స్థానం, రైతు ఆత్మహత్యల్లో 3వస్థానంలో ఉన్నారు.రైతుల పంటలకు గిట్టుబాటు ధరలు ఇవ్వకుండా దళారులను ప్రోత్సహిస్తున్నారు. కల్తీవిత్తనాలు, ఎరువులు, పురుగుమందుల మాఫియాను పెంచి పోషిస్తున్నారు.టిడిపి అధికారంలోకి వచ్చాక ఎరువులు, పురుగుమందుల ధరలను అదుపులోకి తెస్తాం.కల్తీవిత్తనాల మాఫియాపై ఉక్కుపాదం మోపి, ఏపి సీడ్స్ ద్వారా నాణ్యమైన విత్తనాలు పంపిణీ చేస్తాం.పంట పెట్టుబడులను తగ్గించి వ్యవసాయాన్ని లాభసాటిగా మారుస్తాం. దళారీ వ్యవస్థకు చరమగీతం పాడతాం.

**నారా లోకేష్‌ను కలిసిన బొమ్మవరం గ్రామ దళితులు**

ఆత్మకూరు నియోజకవర్గం బొమ్మవరం గ్రామ దళితులు యువనేత లోకేష్ ను వినతిపత్రం సమర్పించారు. 2012లో అప్పటి ప్రభుత్వం మా గ్రామంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీలకు 280ఎకరాలు డీఫారం పట్టాలు ఇచ్చారు.నేటి వైసీపీ పాలకులు మా భూములను కబ్జా చేస్తున్నారు.బొమ్మవరం చెరువు పక్కనున్న పోరంబోకు పొలాన్ని పలువురు కబ్జా చేశారు.బొమ్మవరం చెరువును పూడ్చి ఇళ్లకు ప్లాట్లు వేశారు.చెరువుకిందమున్న ఆయకట్టు పొలాలు నీరులేక పంటలు ఎండిపోతున్నాయి.మా డీఫారం పట్టాలను కొంతమందికి 1బి అడంగల్ లో ఎక్కించలేదు.మా గ్రామంలోని రహదారులను కొంతమంది కబ్జా చేస్తున్నారు.ఎమ్మార్వోకు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడం లేదు.మీరు అధికారంలోకి వచ్చాక కబ్జాదారులనుంచి మా భూములకు రక్షణ కల్పించండి.

**నారా లోకేష్ స్పందిస్తూ...**

రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక ప్రభుత్వ ఆస్తులతోపాటు ప్రజల ఆస్తులకు కూడా రక్షణ లేకుండా పోయింది.ఏపి చరిత్రలో తొలిసారిగా జగన్ అధికారంలోకి వచ్చాక దళితుల భూ విస్తీర్ణం తగ్గిపోయినట్లు గణాంకాలు చెబుతున్నాయి. దళితుల వద్దనున్న 12వేల ఎకరాల భూమిని జగన్ ప్రభుత్వం అడ్డగోలుగా లాగేసుకుంది.ప్రశ్నించిన దళితులపై వైసిపి ప్రభుత్వం తప్పుడు కేసులు పెట్టి వేధింపులకు గురిచేస్తోంది.వైసిపి భూబకాసురులు కొండలు, గుట్టలు, వాగులు, వంకలను కూడా వదలకుండా కబ్జా చేస్తున్నారు.టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే దళితుల వద్దనుంచి వైసిపి నేతలు లాక్కున్న భూములను తిరిగి దళితులకు అప్పగిస్తాం.వైసిపినేతల పత్తిళ్లకు రికార్డులను తారుమారు చేసిన అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటాం.

**నారా లోకేష్ ను కలిసిన బొమ్మవరం గ్రామ రైతులు**

ఆత్మకూరు నియోజకవర్గం బొమ్మవరం గ్రామ రైతులు యువనేత లోకేష్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. మా పంచాయతీలో పొలాలకు సాగునీరు అందుబాటులో లేదు. బోర్ల మీద ఆధారపడి పంటలు సాగు చేస్తున్నాం. రెండేళ్లుగా వర్షాలు లేకపోవడంతో భూగర్భ జలాలు కూడా అడుగంటిపోయి బోర్లు కూడా ఎండిపోయాయి. సోమశిల ప్రాజెక్టు ఉత్తర కాలువ పనులను గత ప్రభుత్వ హయాంలో ఎమ్మెల్యే ఆనం మొదలు పెట్టారు. వైసీపీ అధికారంలోకి వచ్చాక పనులు ముందుకు సాగడం లేదు.నూరుగుండ్ల వాగు చెరువు క్రింద 300 ఎకరాల ఆయకట్టు ఉంది.కానీ ఈ చెరువులోకి నీటి వనరులు లేవు.చెరువు స్థలాన్ని కొంత పూడ్చి ప్లాట్లు వేశారు. చెరువులో ఎక్కువ నీరు నిల్వకు అవకాశం లేక త్వరగా ఎడిపోతోంది.దీంతో పంటలు ఎండిపోయి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు.మీరు అధికారంలోకి వచ్చాక ఉత్తరకాలువ పనులను పూర్తిచేసి రైతులను ఆదుకోండి.

**నారా లోకేష్ స్పందిస్తూ...**

ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి దాచుకోవడం. దోచుకోవడం తప్ప ప్రాజెక్టులు, ఇరిగేషన్ కాల్వల నిర్మాణంపై శ్రద్ధ లేదు.గతంలో నిర్మించిన ప్రాజెక్టులకు కనీసం నిర్వహణ నిధులు కూడా ఖర్చుచేయలేని దుస్థితి నెలకొంది. గత నాలుగేళ్లుగా కొత్తప్రాజెక్టులను కట్టక పోగా, కనీసం పిల్లకాల్వలను సైతం జగన్ ప్రభుత్వం తవ్వలేక పోయింది. టిడిపి ప్రభుత్వ హయాంలో సాగునీటి ప్రాజెక్టులకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చాం. 5ఏళ్లలో సాగునీటి ప్రాజెక్టులపై 68, 294 కోట్లు ఖర్చుచేశాం. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సోమశిల ప్రాజెక్టు ఉత్తర కాల్వ పనులు పూర్తిచేసి, రైతాంగానికి సాగునీరు అందిస్తాం. రైతుల సంక్షేమానికి మహానాడులో ప్రకటించిన విధంగా అన్నదాత పథకంకింద ఏటా రూ.20వేలు అందజేస్తాం.













# ఏమి ఉద్ధరించారని, ఉద్యోగ సంఘాల కీర్తనలు?

మంత్రి వర్గ సమావేశంలో ఉద్యోగులకు మేలు చేసేలా అద్భుతమైన నిర్ణయాలు తీసుకున్నారంటూ సిఎం జగన్ రెడ్డిని ఉద్యోగ సంఘాల నేతలు కీర్తిస్తూ ఆకాశానికి ఎత్తారు. ప్రభుత్వం తీసుకొన్న అద్భుత నిర్ణయాలు ఏమిటి? ఏ డిమాండ్‌ను నెరవేర్చింది? ప్రధానమైన డిమాండ్లలో ఒక్కదానిపైనా స్పష్టత ఇవ్వలేదు అయినా ఈ భజనా వళి ఏమిటని సామాన్య ఉద్యోగులు సహా ప్రశ్నిస్తున్నారు. సీపీఎస్ రద్దు కుదరనే కుదరదని జగన్ సర్కారు తేల్చిచెప్పింది. ఎన్నికల ముందు అవగాహన లేకుండా హామీ ఇచ్చామని, సీపీఎస్ స్థానంలో జీపీఎస్ అమలు చేస్తామంటున్నారు.అధికారంలోకి వచ్చిన వారంలో సీపీఎస్ రద్దు చేసి ఓపీఎస్ పునరుద్ధరణ చేస్తానని జగన్ ఇచ్చిన హామీలను ఉద్యోగులు నమ్మారు. నాలుగేళ్ల తర్వాత అది సాధ్యకాదని చెప్పినప్పటికీ ఉద్యోగసంఘాల నేతలు ముఖ్యమంత్రికి దుప్పట్లు కప్పి,చప్పట్లు కొట్టడం వింతగా వుంది. కాంట్రాక్టు ఉద్యోగులందరినీ క్రమబద్ధీకరిస్తామని పదేపదే చెప్పి జగన్ అధికారంలోకి వచ్చాక వారిని గాలికి వదిలేశారు. ఇప్పుడు రాష్ట్ర విభజన నాటికి 2014 జూన్ 2 నాటికి ఐదేళ్ల సర్వీసు పూర్తిచేసుకున్న వారిని మాత్రమే రెగ్యులర్ చేస్తామని ప్రకటించారు. దీనివల్ల 7వేల మందికి మాత్రమే ప్రయోజనం చేకూరనుండగా మరో 13వేల మంది కాంట్రాక్టు ఉద్యోగులుగానే మిగిలి పోతున్నారు. అందరిని రెగ్యులర్ చేస్తామని చెప్పి ఇప్పుడు ఏడువేల మందిని మాత్రమే అంటూ కొర్రీ వేశారు. అయినా అయ్యా మీరు మహానుభావులు. బిడ్డలూ మిమ్మల్ని తలచుకుంటూరు అంటూ ఉద్యోగ సంఘాల నేతలు సీఎం జగన్ రెడ్డిని కీర్తించారు. అట్లాగే అన్ని రకాల బకాయిలు కలిపి ఉద్యోగులకు సుమారు 7వేల కోట్లు రావాలి. మొత్తం చెల్లింపుపై జగన్ ప్రభుత్వం విన్యాసాలు చేసింది. 2023 జనవరి నుంచి నాలుగేళ్లలో 10 శాతం, 20 శాతం, 30 శాతం, 40 శాతం చొప్పున విడతల వారీగా ఈ బకాయిలు చెల్లిస్తామన్నారు.అది కూడా ఒకేసారి కాకుండా ఏడాది లో ఇవ్వాల్సిన మొత్తాన్ని నాలుగు క్వార్టర్లలో ఇస్తామని,మొదట ఇచ్చే పది శాతాన్నికూడా 2023లో నాలుగు విడతల్లో చెల్లిస్తామన్నారు.ఈ చెల్లింపుల పద్ధతిపై ఒక్క ఉద్యోగ సంఘ నాయకుడూ కూడా అభ్యంతరం వ్యక్తంచేయక పోగా మీరు దేవుడివయ్యా అంటూ భజన చేసారు.2022 జనవరిలో 11వ పీఆర్సీలో కలిపేసి, మీ జీతం పెరిగిందా లేదా చూసుకోండి అని బుకాయించారు. 5 డీఏల బకాయిలను చెల్లించలేదు. 2022 జూలై 2023 జనవరికి సంబంధించిన డీఏలనూ ప్రకటించలేదు. నాలుగేళ్ల జగన్ ప్రభుత్వ హయాంలో ఒక్క డీఏ కూడా ఉద్యోగులకు సక్రమంగా అందలేదు. ఉద్యోగ సంఘాల నేతలు మాత్రం అద్భుతం అంటూ భజన చేశారు.11 పీఆర్సీ సిఫారసులకు విరుద్ధంగా ఉద్యోగుల హెచ్‌ఆర్‌ఏలో భారీగా కోతపెట్టారు. గత ప్రభుత్వాలు ఇచ్చిన హెచ్ ఆర్ ఏ ను లాగేసుకున్నా ఉద్యోగ సంఘాలు మాట్లాడలేదు.ప్రతి నెలా1వ తేదీనే జీతం అందేలా చూడాలని ఉద్యోగులు, ఉద్యోగ సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. దీనినీ పట్టించుకోకపోయినా సంఘాల నేతలు హ్యాపీ గానే వున్నారు.11వ పీఆర్సీకి సంబంధించిన అనే అంశాలు పెండింగ్‌లో ఉన్నాయి. బకాయిలు విడుదల చేయలేదు. అయినా 12వ పీఆర్సీ గురించిన ప్రస్తావన రాగానే జగన్‌కు జేజేలు కొట్టారు ఉద్యోగ సంఘాల నేతలు. తాను అధికారం లోకి వస్తే ఉద్యోగుల అన్ని సమస్యలు పరిష్కరిస్తానని, ఉద్యోగులకు ఇచ్చే కరువు భత్యానికి వాయిదాల పర్వం వుండబోదని, కాలదోషం పట్టకుండా సకాలంలో వేతన సవరణ 11వ పిఆర్సీ ఆమోదం తెలిపి ఉద్యోగుల కుటుంబాలకు ఆర్థిక భరోసా గా నిలుస్తానని, పదవీ విరమణ అనంతరం ఉద్యోగుల కుటుంబ భద్రతకు గుదిబండగా తయారైన కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ సిపిఎస్ ను అధికారానికి వచ్చిన వారం రోజుల్లోనే రద్దు చేస్తానని, కాంట్రాక్టు,ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను క్రమబద్ధీ కరిస్తానని, అవుట్ సోర్సింగ్ ఉద్యోగ వ్యవస్థను రద్దు చేసి వారి జీవితాల్లో వెలుగులు నింపుతానని, ప్రతి ఏడాది జనవరి ఒకటిన జాబ్ క్యాలండర్ విడుదల చేసి ఖాళీగా వున్న పోస్టుల భర్తీకి చర్యలు తీసుకుంటానని, అప్పటి ప్రతిపక్ష నేతగా జగన్ ప్రకటించినప్పుడు ఉద్యోగులు,ఉద్యోగ సంఘాలు ఉద్ధరిస్తాడని సంబరాలు చేసుకొన్నారు. జగన్ అధికారంలోకి రావడానికి ఉద్యోగులు తమవంతు కృషి చేశారు. జగన్ అధికారంలోకి వచ్చినాలుగేళ్లు దాటినా ఉద్యోగులకు ఇచ్చిన హామీలు అమలు చెయ్యక పోగా వారిని దారుణంగా దగా చేశారు. ఉద్ధరిస్తుంది అనుకొన్న జగన్ ఉద్యోగుల ఉసురు తీసింది. కొత్త పీఆర్సీ అమలు వల్ల ఉద్యోగుల జీతాలు పెరగాల్సింది పోయి ఇంకా తగ్గిపోవడం చరిత్ర లో మొదటి సారి.అయినా ఉద్యోగ సంఘాల నేతలు పోటీ పడి భజన చెయ్యడం బాధ్యతా రాహిత్యం. ఉద్యోగ సంఘాల నేతలు ఏమి ఉద్ధరించారని ముఖ్యమంత్రి జగన్ రెడ్డిని కీర్తించారో ఎవరికీ అర్ధం కావడం లేదు.ఉద్యోగ సంఘాల నేతలు ముఖ్యమంత్రి జగన్ రెడ్డికి భజన చెయ్యడం చూసి జగన్ ప్రభుత్వం ఏం చేసిందిని, ఏ డిమాండ్‌ను నెరవేర్చిందని ఈ విధంగా భజన చేస్తున్నారని సామాన్య ఉద్యోగులు సైతం నిలదీస్తున్నారు.ఇన్ని పథకాలకు ఎలా నిధులు తెస్తున్నారో అర్ధం కావట్లేదు. ఆ రోజు మీ తండ్రిని చూశాం. ఇప్పుడు మిమ్మల్ని చూస్తున్నాం. నిధుల ప్రవాహం ఎలా పారిస్తున్నారో తెలియడం లేదు. పైగా రాష్ట్రాల విషయంలో కేంద్రం సహాయ నిరాకరణ చేస్తున్నా మన రాష్ట్రానికే కాదు, ఏ రాష్ట్రానికీ డబ్బులివ్వట్లేదు. కానీ ఇన్ని పథకాలకు మీరు బటన్ నొక్కుతూనే ఉన్నారు.పథకాలూ ఎక్కడా ఆగడం లేదు. అది భగవంతుడు మీకిచ్చిన శక్తి. ఉద్యోగులు మీకెప్పుడు, ప్రభుత్వానికి ఎప్పుడూ అండగా ఉంటారు. మాకు పాలాభిషేకాలు చేస్తామంటున్నారు,గెస్టులు గా రమ్మంటున్నారు. అన్నిచోట్లకు వెళ్లడానికి మాకు టైమ్ ఉండటం లేదు. మీరు చేసే కార్యక్రమాలకు ఏపీఎన్జీవో అసోసియేషన్, ఏపీ జేఏసీ మీకు ఎప్పుడూ, ఎల్లవేళలా అండగా ఉంటుందని ఉద్యోగ సంఘాల నేతలు కీర్తించారు. అధికారంలోకి వచ్చిన వారంలో సీపీఎస్ రద్దు చేసి ఓపీఎస్ పునరిద్ధరిస్తామని ఊరూరు ఊదరగొట్టి అధికారం లోకి వచ్చాక అవగాహన లేక హామీ ఇచ్చామని ఇప్పుడు కుదరదని మోసం చేసినందుకు జగన్ రెడ్డికి భజన చేశారా?11 వ వేతన సవరణపై జగన్ ప్రభుత్వం ఎన్ని రోజులకు తేల్చనందుకు ఉద్యోగ, ఉపాధ్యాయ,కార్మిక సంఘాలు చలో అమరావతి పిలుపు ఇచ్చినందుకు, ఉద్యోగుల పై జగన్ ప్రభుత్వం పోలీస్ లను ప్రయోగించి కేసులు,అరెస్టులు, హౌస్ అరెస్టులు, బారికేడ్లు, ముళ్లకంచెలతో తన ఉద్యోగులపై తానే యుద్ధం ప్రకటించి, చివరికి అసంబద్ధ, రివర్స్ పీఆర్‌సి ఇచ్చినందుకు ఉద్యోగ సంఘాల నేతలు జగన్మోహన్ రెడ్డికి భజన చేశారా? ఎన్నడూ లేనన్ని సమస్యలను ఉద్యోగులు నాలుగేళ్లుగా ఎదుర్కొంటున్నా,రావాల్సిన బకాయిలు రాకపోయినా,దక్కాల్సిన ప్రయోజనాలు దక్కక పోయినా సమస్యల పై నిల దీయాల్సిన ఉద్యోగ సంఘాల నేతలు మాత్రం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని కీర్తించడానికి పోటీపడిన తీరు చూస్తే ఉద్యోగులు ఇంతగా దిగజారాల్సిన అవసరం ఏమిటో అర్ధం కాదు.ఉద్యోగుల భజనకు సీఎం జగన్ సైతం ఒకింత సిగ్గుపడిపోవాల్సి వచ్చినట్లు సమాచారం వుంది. ఉద్యోగుల సంక్షేమం పట్ల ఏ ప్రభుత్వం ఉదారంగా వ్యవహరించి వారి ప్రయోజనాలకు పెద్ద పీట వేసిందో ఉద్యోగులు ఒకసారి గుర్తు తెచ్చుకోవాలి. భయంకరమైన ఆర్థిక లోటు వేధిస్తున్నా వెనకడుగు వెయ్యకుండా తెలంగాణా ఉద్యోగులతో సమానంగా గత తెలుగుదేశం ప్రభుత్వం 43 శాతం ఫిట్ మెంట్ ఇచ్చింది. 29 శాతం పిఆర్ సి ఇవ్వాలని ఉద్యోగులు అడిగితే 10 వ పిఆర్ సి అడిగిన దానికన్నా14 శాతం అధికంగా ఇచ్చింది తెలుగుదేశం ప్రభుత్వం. ఫిట్ మెంట్ 29 శాతం అడిగితె 43 శాతం పెంచి ఉద్యోగుల సంక్షేమం పట్ల తన చిత్త శుద్ధిని నిరూపించుకున్నది. పదో పి ఆర్ సి కి బకాయి పడ్డ దాదాపు రూ 4 వేలకోట్లను మూడు విడతల్లో చెల్లించించి. హైదరాబాద్ నుండి అమరావతికి వచ్చిన శాఖాధిపతుల కార్యాలయాల్లోని ఉద్యోగులకు ఉచిత వసతి, వారంలో 5 రోజుల పనిదినాలు, కార్పొరేట్ ఆసుపత్రుల్లో ఉచిత వైద్యం కోసం ఆరోగ్య కార్డులు, 30 శాతం అద్దె భత్యం,ఉద్యోగ విరమణ వయస్సు 58 ఏళ్ల నుండి 60 ఏళ్లకు పెంపు,ఒప్పంద పొరుగు సేవల ఉద్యోగులకు వేతనాలు 20 శాతం పెంపు, సమైక్యాంధ్ర ఉద్యమంలో 81 రోజుల సమ్మె కాలానికి వేతనాలు చెల్లింపు. 11 వ పిఆర్ సి నివేదిక అలస్యం మైనందుకు 20 శాతం మధ్యంతర భృతి.రైల్వే శాఖను ఒప్పించి సికింద్రాబాద్-విజయవాడ మధ్య ఉద్యోగుల కోసం ఉదయం - సాయంత్రం నాన్ స్టాఫ్ రైళ్లను నడిపే ఏర్పాటు, విశ్రాంత ఉద్యోగులకు 10 శాతం అదనపు పింఛను,సచివాలయ శాఖాధిపతుల కార్యాలయాల ఉద్యోగులకు రాజధానిలో ఇళ్ల స్థలాలు వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసి ఉద్యోగుల సంక్షేమం పట్ల తన చిత్త శుద్ధిని నిరూపించుకున్నది. ఎన్ని ఇబ్బందులు వున్నా ఉద్యోగుల ప్రయోజనాలకు పెద్ద పీఠ వేసింది తప్ప ఎక్కడా వెనకడుగు వెయ్యలేదు గత ప్రభుత్వం. ఉద్యోగులు అడిగినవన్నీ ఇచ్చింది తెలుగుదేశం ప్రభుత్వం.ఇప్పటికైనా ఉద్యోగులకు కనుసిప్పు కలిగి జగన్ తత్వం బోధపడి ఉంటుందని ఆశిద్దాము.


ఫైల్ ఫోటో

చైతన్యరథం

## సంక్షేమం ముసుగులో..

# ప్రజలపై అప్పులు మోపిన జగన్



- జగన్ పాలనలో రాష్ట్రం అస్తవ్యస్తం... ఆర్థిక పరిస్థితి ఛిన్నాభిన్నం
- ప్రతి ఒక్కరిపై రూ.2.50 లక్షల అప్పు వేశారు
- సీఎం జగన్‌రెడ్డి పెద్ద డ్రామా యాక్టర్...
- అతని నటనకు ఆస్కార్ కూడా సరిపోదు
- బీజేపీ సపోర్ట్ లేకుండానే అవినాష్‌రెడ్డి అరెస్ట్ ఆగిందా?
- జగన్ ఆస్తుల కేసులు ఎందుకు ముందుకెళ్లడం లేదు?
- టీడీపీ కేంద్రకార్యాలయంలో 'బీసీ భరోసాబాట' లోగో ఆవిష్కరణ
- 125 నియోజకవర్గాల్లో టీడీపీ మేనిఫెస్టోపై బస్సులతో ప్రచారం
- 19న బస్సుల్ని ప్రారంభించనున్న టీడీపీ అధినేత
- టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడు వెల్లడి

వైసీపీప్రభుత్వం సంక్షేమంముసుగులో పేదల్ని కడు జీదలుగా మార్చిందని. నాలుగన్నరేళ్ల పాలనలో జగన్మోహన్‌రెడ్డి రాష్ట్రంలోని ప్రతిఒక్కరిపై రూ.2.05 లక్షల అప్పు వేశాడని, నిత్యావసరాలధరల పెంపుతో పాటు. ఇతరత్రా పన్నులు వేసి ప్రజల్ని లూటీ చేస్తున్నాడని. కేంద్రంనుంచి ఇతరత్రా మార్గాల్లో తీసుకొచ్చే అప్పుల్లో 90శాతం సొమ్మని ప్రభుత్వమే దోచేస్తోందని టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో బుధవారం ఆయన టీడీపీ బీసీసెల్ రాష్ట్రఅధ్యక్షులు. మాజీమంత్రి కొల్లురవీంద్ర, ఎమ్మెల్యే అనగానిసత్యప్రసాద్, ఎమ్మెల్సీలు పరుచూరి అశోక్‌బాబు. పంచుమర్తి అనురాధలతో కలిసి 'బీసీ భరోసా లోగో' పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అచ్చెన్నాయుడు విలేకరులతో మాట్లాడుతూ "జగన్మోహన్ రెడ్డి సంక్షేమం ముసుగులో ప్రజల్ని దోచేస్తూ, రాష్ట్రాన్ని సంక్షోభంలోకి నెట్టాడు. జగన్ దోపిడీతో అటు ప్రజలు, ఇటురాష్ట్రం విచ్ఛిన్నమైన నేపథ్యంలో టీడీపీ అధినేత చంద్రబాబు మహానాడు వేదికగా విప్లవాత్మక నిర్ణయం తీసుకొని రాష్ట్రంలోని అన్నివర్గాల సంతోషమే లక్ష్యంగా భవిష్యత్ గ్యారెంటీ పేరుతో మినీమేనిఫెస్టో ప్రకటించారు. ఆయన ప్రకటించిన పథకాలు ప్రజల జీవి తాలకు కొత్త ఊపిరిలూదాయని చెప్పడం అతిశయోక్తి కాదు. సమాజంలో సగభాగమున్న మహిళల్ని ఆర్థికంగా నిలదొక్కుకునేలా చేస్తే. కుటుంబాలతోపాటు. రాష్ట్రంకూడా త్వరితగతిన అభివృద్ధి చెందుతుందని భావించిన చంద్రబాబు. మహాశక్తిపేరుతో మహిళలకు వరాలు ప్రకటించారు.

### 1 మహాశక్తి పథకంతో మహిళలకు భరోసా

18 నుంచి 59ఏళ్ల వయసున్న ప్రతిమహిళకు నెలకు రూ.1500చొప్పున ఆర్థిక సాయం చేయాలని నిర్ణయించారు. ఒకఇంటిలో ఎందరుమహిళలుంటే, అందరికీ ఆర్థికసాయం చేస్తామన్నారు. చదువుకునే పిల్లలు ఎంతమందిఉంటే, అందరికీ ఒక్కొక్కరికి సంవత్సరానికి రూ.15వేలు ఇస్తాననిచెప్పిన జగన్, ముఖ్యమంత్రి అయ్యాక అందుకువిరుద్ధంగా ప్రవర్తించి, విద్యార్థులచదువుల్ని, తల్లులఆశల్ని నీరుగార్చాడు. అమ్మఒడి పేరుతో అమ్మలకు గుండెకోతమిగిల్చాడు. జగన్ చేసిన తప్పులతో నష్టపోయిన ప్రతిఒక్క విద్యార్థికి, వారి తల్లులకు న్యాయం చేయడం కోసం చంద్రబాబునాయుడు 'తల్లికి వందనం' కార్యక్రమం ప్రకటించారు. ఒక ఇంట్లో ఎందరు విద్యార్థులుంటే, అందరికీ వారిచదువుల కోసం ఏటా రూ.15వేల చొప్పున ఆర్థికసాయం అందిస్తామని ప్రకటించారు. అలానే మహిళలజీవితాలు పొగబారిపోకుండా, దీపంపథకంద్వారా గతంలోనే చంద్రబాబు వారికి ఉచితంగా గ్యాస్ సిలిండర్లు అందించారు. జగన్ వచ్చాక దీపం పథకంపూర్తిగా అటకెక్కింది. రూ.250లు ఉన్నగ్యాస్ సిలిండర్ ధర నేడు రూ.1250లకు పెరిగింది. గ్యాస్ సిలిండర్ ధరపెరగడంతో మహిళలు మరలా పాతపద్ధతిలో కట్టెలపొయ్యిలనే ఆశ్రయించి, కళ్లుచెమర్చుకుంటున్న దుస్థితిని చూసి చలించిన చంద్రబాబునాయుడు ప్రతికుటుంబానికి సంవత్సరానికి 3గ్యాస్ సిలిండర్లు ఉ చితంగా ఇవ్వాలని నిర్ణయించారు. అలానేమహిళలకు జిల్లాపరిధిలో ఆర్టీసీబ స్సుల్లో ఉచితప్రయాణ సౌకర్యం కల్పిస్తూనిర్ణయం తీసుకున్నారు.

### 2 యువత బంగారు భవితకోసం 'యువగళం'

జగన్ దుర్మార్గపు పాలనలో రాష్ట్రయువత నిర్వీర్యమైంది. 2.30లక్షల ప్రభుత్వ ఉద్యోగాలుభర్తీచేస్తానన్న పెద్దమనిషి, ఆమాటతప్పి, యువతఆశలపై నీళు చల్లా డు. టీడీపీప్రభుత్వం గతంలో ఉద్యోగాలకోసం నిరీక్షించేయువతకు ఆర్థికసాయం చేయడంకోసం నెలకు రూ.3వేల నిరుద్యోగభృతి అందించింది. జగన్ ముఖ్యమంత్రిఅయ్యాక దాన్నినిలిపేశాడు. యువతబాధలు గ్రహించి, వారి భవిష్యత్ ను తీర్చి దిద్దాలన్న సంకల్పంతోనే చంద్రబాబుగారు మరలా టీడీపీప్రభుత్వం వచ్చిన వెంట నే రూ.3వేల నిరుద్యోగభృతి అందిస్తామని, 20లక్షల ఉద్యోగాలిస్తామని హామీ ఇచ్చారు.

### 3 అన్నదాతా సుఖీభవతో రూ.20వేలు సాయం

జగన్ ఏలుబడిలో రైతుజీవితం నరకప్రాయంగా మారింది. వ్యవసాయం దండగా మారి రైతుఆత్మహత్యల్లో రాష్ట్రం దేశంలోనే నెంబర్-1 స్థానంలో నిలిచింది. జగన్ మోసాలకు దిక్కుతోచనిస్థితిలో పడినరైతుల్ని ఆదుకోవడానికి చంద్రబాబు ముం దడుగు వేశారు. టీడీపీప్రభుత్వం వచ్చినవెంటనే ప్రతిరైతుకి సంవత్సరానికి రూ.20వేల ఆర్థికసాయం అందించి వారికి అండగాఉంటామని ప్రకటించారు.

### 4 ఇంటింటికి స్వచ్ఛమైన తాగునీరు

రాష్ట్రంలోని అనేకప్రాంతాల్లో ప్రజలు తాగునీరులేక అవస్థలు పడుతున్నారు. నాలు గన్నరేళ్లలో జగన్ ఒక్కగ్రామానికికూడా సురక్షితమైన మంచినీరు అందించలేదు. టీడీపీప్రభుత్వంలో ఏర్పాటుచేసిన ఎన్టీఆర్ సుజలస్రవంతి వాటర్ ప్లాంట్లను మూతపడేలాచేశాడు. ఇవన్నీగమనించిన చంద్రబాబు, తానుముఖ్యమంత్రి అయిన వెంటనే ప్రజలకుఉచితంగా సురక్షితమైన మంచినీరు అందిస్తానని ప్రకటించారు.

### 5 బీసీల రక్షణకోసం ప్రత్యేకచట్టం

బీసీల రక్షణకోసం చంద్రబాబు తీసుకొస్తానన్న ప్రత్యేకచట్టం అటుబీసీలకు రక్షణ నివ్వడమే కాకుండా, ఇతవర్గాల ప్రయోజనాల్ని కాపాడేలా ఉంటుంది. బడుగు బలహీనవర్గాలతో టీడీపీ బంధం అనిర్వచనీయమైంది. దాన్ని మరింత బలోపేతం చేయడానికే చంద్రబాబుగారు బీసీలరక్షణకు ప్రత్యేక చట్టం తీసుకురావాలని నిర్ణ యించారు. జగన్మోహన్‌రెడ్డి పాలనలో బీసీలపైజరిగిన దాడులు. వేధింపులు. అన్నీ ఇన్నీకావు. జగన్ మాదిరి మరేముఖ్యమంత్రి భవిష్యత్‌లో బీసీలను హిం సించకూడదన్న ఆలోచనతోనే టీడీపీ అధినేత ప్రత్యేకచట్టం ఆలోచనచేశారు.

### 6 పేదల్ని ధనవంతుల్ని చేయడకోసమే 'పూర్ టూ రిచ్'

చంద్రబాబు ఆలోచనల్ని, దూరదృష్టిని అర్థంచేసుకోలేని కొందరు మూరు?లు పేదల్ని ఎలా ధనవంతుల్ని చేస్తారంటున్నారు. గతంలో విజన్ 2020 అని చంద్ర బాబుప్రకటించినప్పుడు ఇలానే అవహేళనచేశారు. పోలవరం నిర్మిస్తాను.. అమరావతి కడతాను అన్నప్పుడు బుద్ధిలేనివాళ్లు ఇష్టమొచ్చినట్టు మాట్లాడారు. అలాంటి వారందరి నోళ్లుమూతపడేలా ఆయనచేసి చూపించారు. అలానే 2024 లో చంద్రబాబు ముఖ్యమంత్రి అయినవెంటనే రాష్ట్రంలోని పేదల్ని ధనవంతుల్ని చేసే బృహత్తరకార్యక్రమం ప్రారంభమవుతుంది.

చైతన్యరథం

# సంక్షేమం ముసుగులో ప్రజలపై అప్పులు మోపిన జగన్



## భవిష్యత్తుకు గ్యారెంటీ పథకాల్ని ప్రజల్లోకి తీసుకెళ్లేలా రాష్ట్ర వ్యాప్తంగా బస్సు యాత్ర

చంద్రబాబు ప్రకటించిన భవిష్యత్‌కు గ్యారెంటీ పథకాల్ని ప్రజల్లోకి తీసుకెళ్లడానికి బస్సుప్రచారం చేపట్టనున్నాం. రాష్ట్రవ్యాప్తంగా జోన్లవారీగా 5బస్సులు 125 నియోజకవర్గాల్లో తిరగనున్నాయి. నియోజకవర్గాల ఎమ్మెల్యేలు, ఇన్‌ఛార్జ్‌లు బస్సుల్లో వెళ్లి ప్రజలతో మమేకమవుతారు. మహిళలు, రైతులు, యువత, బీసీలు, పేదల్ని ఆదుకోవడమే లక్ష్యంగా, వారి సంతోషం, సంక్షేమమే లక్ష్యంగా టీడీపీ ముందుకు వెళ్లనుంది. వారికోసం చంద్రబాబు, టీడీపీ అమలు చేయబోయే కార్యక్రమాల్ని ప్రతిఒక్కరికీ తెలియచేయడంకోసం బస్సుప్రచారం ప్రారంభించనుంది. జోన్ స్థాయిలో అవుట్ రీచ్ ప్రోగ్రామ్ చేపట్టనుంది. అందుకోసం 5బస్సుల్ని అధునాతనహంగులతో తీర్చిదిద్ది 125నియోజకవర్గాల్లో 30రోజుల పాటు తిప్పనుంది. ఒక్కోజోన్‌లో ఒక్కోబస్సు కేటాయిస్తున్నాం. ఆ బస్సు ఎంపికచేసిన నియోజవర్గాల్లో తిరుగుతుంది. ఏనియజకవర్గానికి వెళ్లే, అక్కడి క్యాడర్ బస్సులో ఉండి, ప్రజలతో మాట్లాడి, వారి కష్టసుఖాలు, బాధలు తెలుసుకొని, చంద్రబాబు వారికోసం తీసుకొచ్చిన 'భవిషత్ కు గ్యారెంటీ' పథకాలను వివరిస్తారు. అలానే జగన్ పాలనలో వారికి జరిగిన అన్యాయం తెలుసుకొని, రాష్ట్రవ్యాప్తంగా జరిగిన, జరుగుతున్న దోపిడీని, దారుణాల ను వారికి తెలియచేస్తా రు. అలానే ప్రజలతో కలిసిపల్లె నిద్రచేసి, రాష్ట్రపునర్నిర్మాణంలో వారిభాగస్వా మ్యాన్ని బలోపేతంచేస్తారు. ఈ కార్యక్రమాలన్నీ సజావుగా జరిగేలా పార్టీ అధినేత చంద్రబాబుగారు ఎప్పటికప్పుడు సమీక్షచేస్తారు. 19వతేదీన చంద్రబాబు మంగళగిరిలోని పార్టీజాతీయకార్యాలయంలో కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు. జెండా ఊపి 5 బస్సుల్ని ప్రారంభిస్తారు. అనం తరం మీడియావారితో ఇష్టాగోష్ఠిగా మాట్లాడతారు. రాష్ట్రంలోని తెలుగుదేశంపార్టీ నాయకులు, కార్యకర్తలు జోనల్ అవుట్ రీచ్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి. ప్రతినియోజకవర్గంలో బస్సులపై తిరిగి, ప్రజల కష్టాలతోపాటు, వారి అభిప్రాయాలు తెలుసుకొని, భవిష్యత్ లో రాష్ట్రం కోసం మరిన్ని మంచినిర్ణయాలు తీసుకుంటామని తెలియచేస్తున్నాం.

## విలేకరుల ప్రశ్నలకు అచ్చెన్నాయుడి సమాధానాలు

టీడీపీ మేనిఫెస్టో పులిహోర అనడంద్వారా, పులిహోరపేదలకు బలాన్ని, ఆరోగ్యాన్ని అందిస్తుందని జగన్మోహన్‌రెడ్డే ఒప్పుకున్నాడు. టీడీపీమినీ మేనిఫెస్టోని జగన్ పులిహోరగా అభివర్ణించడం అతని అవివేకానికి నిదర్శనం. ఒక్కమాటలో చెప్పాలంటే పులిహోర పేదలకు పౌష్టికాహారం. అనేక దేవాలయాల్లో భక్తులునిష్ఠతో స్వీకరించేప్రసాదం పులిహోర. పులిహోర విశిష్టత, రుచిమాటల్లో చెప్పలేనిది. టీడీపీ పథకాలు ప్రజలకు పౌష్టికాహారం లాంటివని, వారికిబలాన్ని ఆరోగ్యాన్ని అందిస్తాయని తనమాటల్తో జగన్మోహన్‌రెడ్డే ఒప్పుకున్నాడు.

## ఏపీ అప్పుల కోసం దేహీ అంటుంటే, తెలంగాణ ఆదాయార్జనలో ముందునిలిచింది

రాష్ట్రభవిష్యత్ నాయకుడి సమర్థతపై ఆధారపడి ఉంటుంది. 1995లో ఉమ్మడి రాష్ట్రానికి చంద్రబాబు ముఖ్యమంత్రి అయినప్పుడు ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని పరిస్థితి. ప్రజలకు సంక్షేమం దొరకని దుస్థితి. అలాంటిపరిస్థితుల్ని తనఆలోచన లు, దూరదృష్టితో చంద్రబాబు అధిగమించారు. ఆర్థికసంస్కరణలతో ప్రజల్ని, రాష్ట్రాన్ని కొత్తదారిలో నడిపించారు. జగన్ పథకాల్ని తాముతప్పుపట్టలేదు.. వా టిలోని డొల్లతనాన్ని, ప్రజలకుజరుగుతున్న అన్యాయాన్నే ప్రశ్నించాము. 2019 లో చంద్రబాబు ముఖ్యమంత్రిగా దిగిపోయేనాటికి రాష్ట్రఆదాయం సంవత్సరానికి రూ.65వేల కోట్లు. అదేసమయంలో తెలంగాణ అదాయం రూ.63వేలకోట్లు. తెలం గాణకు ఉన్నఆర్థికవనరులు ఏపీకిలేకపోయినా, ఆరాష్ట్రంకంటే మిన్నగా ఆదా యం వచ్చేలా చంద్రబాబుఏపీని తీర్చిదిద్దారు. తెలంగాణకంటే ఏపీజనాభా ఎక్కువ. అలాంటి పరిస్థితిని కేవలం 4ఏళ్లలో జగన్ తలకిందులు చేశాడు. రాష్ట్రంలోని వ్యవస్థల్ని ఛిన్నాభిన్నంచేసిన జగన్, ఆర్థికవ్యవస్థను సర్వనాశనంచేశాడు. నిత్యంఅప్పులకోసం రాష్ట్రం దేహీఅనేలా చేశాడు. ఏపీఅప్పులకోసం అర్రులు చాస్తుంటే, తెలంగాణ ఆదాయంమాత్రం ఇప్పుడు రూ.లక్షా36వేల కోట్లకు పెరిగింది. ఏపీఆదాయం మాత్రం 4ఏళ్లలో రూ.96వేలకోట్లఆదాయానికే పరిమితమైంది. రాష్ట్రానికి ఉన్నవనరులతో ఆదాయంఎలాపెంచాలో చంద్రబాబుగతంలో నిరూపించారు. అలానే2024లో చంద్రబాబు తనఆలోచనలతో సంపదసృష్టించి, ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చడంతోపాటు, రాష్ట్రాన్నిఅభివృద్ధిచేస్తారు. రాష్ట్ర ఆదాయం పెంచి ప్రజలకు పంచే కార్యక్రమమే ఆయన తీసుకొచ్చిన 'భవిష్యత్ కు గ్యారెంటీ' పథకం.




## జగన్మోహన్‌రెడ్డిని మించిన యాక్టర్ ప్రపంచంలో మరొకరు ఉండరు

కేంద్రప్రభుత్వంతో జగన్‌కు సన్నిహిత సంబంధాలు ఉండబట్టే 4ఏళ్లుగా అవినీతికేసుల విచారణకు కోర్టులకు హాజరుకాకుండా తిరుగుతున్నాడు. బాబాయ్ హత్యకేసులో అసలుముద్దాయిల్ని సీబీఐ అరెస్ట్ చేయకుండా కాపాడగలిగాడు. జగన్మోహన్‌రెడ్డిని మించినడ్రామా యాక్టర్ ప్రపంచంలో ఎవరూ ఉండరు. ఆయన నటనని ప్రజలు గతంలో నమ్మారు. అందుకే మరలాకొత్తడ్రామాలు మొదలెట్టాడు. 2014కి ముందు టీడీపీ రెండుతెలుగురాష్ట్రాలకు న్యాయంచేయాలని ఒకే మాటకు కట్టుబడింది. కానీ ఈ డ్రామా యాక్టర్ బయటరాష్ట్రం ఒకటిగా ఉండాలంటూ, కాంగ్రెస్ తో లోపాయికారీ ఒప్పందం చేసుకొని, తనపై ఉన్నకేసుల నుంచి బయట పడటం కోసం బెయిల్ తెచ్చుకున్నాడు. రాష్ట్రం విడిపోవడానికి ప్రత్యక్షంగా, పరోక్షంగా కారకుడయ్యాడు. ఆనాడు చేసిన డ్రామాల్ని మించిపోయేలా ఇప్పుడు ఏపీ ప్రజల ముందు కొత్తనాటకాలు మొదలెట్టాడు. సానుభూతి తెచ్చుకోవడానికి నాకు ఎవరూతోడులేరు నేను ఒంటరివాడిని, ప్రజలే నాకు అన్నీ అంటున్నాడు. జగన్ 4ఏళ్లలో ఎన్నిసార్లు ఢిల్లీవెళ్లాడు. వెళ్లినప్రతిసారీ బీజేపీతో తనకు, తనపార్టీకి సత్సంబంధాలున్నాయని చెప్పుకున్నాడా లేదా? రాష్ట్ర ప్రయోజనాల కోసమే ఢిల్లీ వెళ్లినట్టు తనమీడియాలో కట్టుకథలు ప్రసారంచేసి ప్రజల్ని నమ్మించాడాలేదా? ఇదంతా పక్కనపెడితే బాబాయ్ హత్యకేసు సంగతేమిటి? బాబాయ్ నిఎవరు చంపారో, ఎందుకు చంపారో ముఖ్యమంత్రికి తెలుసు. హత్యకేసులో ముద్దాయిని అరెస్ట్ చేయడానికి సీబీఐ కడపవెళ్తే, అక్కడేం జరిగిందో, ఈ ప్రభుత్వం, పోలీసులు ఏంచేశారో ప్రజలంతా చూశారు. పోలీసుల సహకారం లేదని సీబీఐ వెనక్కువెళ్లడం బీజేపీ సపోర్ట్ లేకుండానే జరిగిందా అని జగన్‌ను ప్రశ్నిస్తున్నాం. తనపై ఉన్న అవినీతికేసుల విచారణకు హాజరుకాకుండా, 4ఏళ్ల నుంచి కోర్టుమెట్లు ఎక్కకుండా జగన్ ఎలా నిర్భయంగా ఉండగలిగాడు? బీజేపీ సహకారంతోనే కదా!

## జగన్మోహన్ రెడ్డి అవినీతి తెలిసి అడిగినప్పుడుల్లా కేంద్రం నిధులెందుకు ఇచ్చింది?

ఏపీ ప్రభుత్వానికి విపరీతంగా అప్పులు ఎందుకిస్తున్నారు? ఎఫ్.ఆర్.బీ.ఎం పరిమితిని మించిపోయి మరీ కేంద్రం విచ్చలవిడిగా ఏపీకి అప్పులిచ్చింది. ఇదంతా కేంద్ర ప్రభుత్వ సహకారం లేకుండానే జగన్ చేశాడా? విభజనచట్టం ప్రకారం రాష్ట్రానికి రావాల్సిన నిధులు ఇవ్వమని టీడీపీప్రభుత్వం నాలుగేళ్లు మొత్తుకున్నా కేంద్రం రూపాయి ఇవ్వలేదు. టీడీపీ ప్రభుత్వానికి ఇవ్వాల్సిన నిధుల్ని ఇప్పుడు మొన్న టికి మొన్న జగన్ ప్రభుత్వానికి రూ.12వేలకోట్లు ఇచ్చారు. బీజేపీకి, జగన్‌కు మధ్య ఎంతగొప్ప అండర్ స్టాండింగ్ లేకపోతే ఇదిసాధ్యమైంది? ఇదంతా జగన్, అతనిప్రభుత్వం ఆడుతున్న డ్రామానే. జగన్మోహన్‌రెడ్డిపై, అతని ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్రమైన వ్యతిరేకత ఉంది. జగన్, అతనిప్రభుత్వం మునిగిపోయే నావలని అర్థంకావాల్సిన వారికి అర్థమైంది. ప్రధానమంత్రి తరువాత ప్రధానమంత్రిగా కీర్తించబడే అమిత్ షా, జగన్మోహన్‌రెడ్డిని మించిన అవినీతిపరుడు దేశంలోనే లేడని చెప్పాడు. ఆయన వ్యాఖ్యలపై ముఖ్యమంత్రి స్పందించాలి. కానీ నోరెత్తలేదు. తనపార్టీవారితో ఇష్టమొచ్చినట్లు అమిత్ షాను, టీడీపీని తిట్టించాడు. అమిత్ షా వ్యాఖ్యలతో టీడీపీకి ఏంసంబంధం? ప్రజలు జగన్ డ్రామాలను నమ్మేస్థితిలో లేరు. తనబాబాయ్ ని చంపినవారిని శిక్షిస్తే జగన్‌ను ప్రజలు నమ్ముతారు. తన అవినీతికేసుల్లో నిజాయితీగా, చట్టప్రకారం వ్యవహరిస్తే నమ్ముతారు." అని అచ్చెన్నాయుడు తేల్చిచెప్పారు.

చైతన్యరథం

## బీసీలను బానిసలుగా మార్చాలనుకుంటున్న

# జగన్ ఆటలు సాగనివ్వం

- 4 ఏళ్లుగా బీసీల్ని వంచించిన జగన్... కొత్తనాటకాలతో మోసగించడానికి సిద్ధమయ్యాడు
- బీసీల కష్టాలు తీర్చడానికే టీడీపీ బీసీ భరోసా బాట కార్యక్రమం
- తలకిందులుగా తపస్సుచేసినా జగన్ బీసీభరోసాబాటను అడ్డుకోలేడు
- టీడీపీ పొలిట్ బ్యూరోసభ్యులు, మాజీమంత్రి కొల్లు రవీంద్ర

బడుగు బలహీన వర్గాల కోసం తెలుగుదేశంపార్టీ ఆధ్వర్యంలో బీసీ భరోసా బాట కార్యక్రమాన్ని 12వ తేదీన ప్రారంభించడం జరిగిందని, వెనుకబడిన వర్గాల స్థితిగతులు, వారిబాధలు తెలుసుకోవడానికే ఈ కార్యక్రమం చేపట్టామని, ఇందుకోసం 54 బీసీసాధికార కమిటీలు ఏర్పాటుచేయడం జరిగిందని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు, మాజీమంత్రి కొల్లురవీంద్ర తెలిపారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. జగన్ తలకిందులుగా తపస్సు చేసినా టీడీపీ బీసీ భరోసా బాటను అడ్డుకోలేడు.

రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న బీసీల వద్దకు వెళ్లి, వారి సమస్యలు, వారి అభిప్రాయాలు తెలుసుకునే కార్యక్రమమే బీసీభరోసా బాట. టీడీపీ కార్యక్రమాన్ని అడ్డుకోవడానికి ప్రభుత్వం చేయాల్సిన దారుణాలన్నీ చేస్తోంది. పోలీసుల సాయంతో వైసీపీ గూండాల్ని అడ్డంపెట్టి, భరోసా బాటను ఆపడానికి జగన్ ప్రయత్నిస్తున్నాడు. జగన్ తలకిందులుగా తపస్సు చేసినా టీడీపీ చేపట్టిన 'బీసీ భరోసాబాట'ను అడ్డుకోలేడు. 2019 ఎన్నికలకు ముందు అధికారం కోసం అబద్ధాలు, మోసాలతో ప్రజల్ని వంచించిన జగన్మోహన్‌రెడ్డి, నేడు మరలా కొత్త నాటకాలకు తెరలేపుతున్నాడు. అప్పుడు బీసీల ఓట్లు కొల్లగొట్టడానికి తెలంగాణ నుంచి బీసీ నేతల్ని పిలిపించి ప్రచారం చేయించాడు. జస్టిస్ ఈశ్వరయ్య, ఆర్.కృష్ణయ్య లాంటివారు తెలంగాణ నుంచి వచ్చి,



రాష్ట్రంలోని బలహీనవర్గాల మనసుల్లో విషబీజాలు నాటారు. జగన్‌ను గొప్పవాడిగా చిత్రీకరించి, బీసీల ఓట్లు అతనికిపడేలా చేయడంలో కృతకృత్యులైన తెలంగాణ బీసీనేతలు, నాలుగేళ్లుగా జగన్ ఏపీలోని బీసీలపై చేస్తున్న దుర్మార్గాలు, దాడుల్ని మాత్రం ఒక్కరోజు కూడా ప్రశ్నించలేకపోయారు. గతఎన్నికల్లో పొరుగురాష్ట్ర బీసీ నేతల ప్రచారంతో, బీసీల ఓట్లుకొల్లగొట్టిన జగన్, రాబోయే ఎన్ని కల్లో మరలా బడుగు, బలహీనవర్గాల్ని వంచించడానికి కొత్తడ్రామాలు ఆడుతున్నాడు. 56 ఫెడరేషన్లు పెట్టి, బీసీలను ఉద్ధరించానంటున్న జగన్, కనీసం వాటిలో కూర్చోవడానికి కుర్చీలు లేకుండా చేశాడు. ఫెడరేషన్లకు రూపాయినిధులు ఇవ్వకుండా ఉత్సవ విగ్రహాలుగా మార్చాడు. జగన్మోహన్‌రెడ్డి పంచన చేరి, బీసీలకు తీరని ద్రోహం చేసిన ఈశ్వరయ్య లాంటి వాళ్లను రాష్ట్రంలో తిరగనివ్వం. 4 ఏళ్లుగా జగన్ బీసీల్ని తప్పుడు కేసులతో హింసిస్తూ, వారిఆస్తులు ధ్వంసం చేస్తుంటే ఈశ్వరయ్యలాంటి వారు ఎందుకు నోరెత్తలేదు?"

### 26 మంది బీసీ నేతల్ని పొట్టనబెట్టుకున్న వ్యక్తి జగన్

4 ఏళ్లల్లో బీసీల్ని తప్పుడుకేసులతో హింసిస్తూ, వారిపై తనపార్టీ వారితో, పోలీసులతో అకారణంగా దాడులు చేయించాడు. టీడీపీ రాష్ట్రఅధ్యక్షులు అచ్చెన్నాయుడు సహా, యనమల రామకృష్ణుడు, నాపై తప్పుడు కేసులు పెట్టాడు. నన్ను 54 రోజులు జైల్లో ఉండేలా చేశాడు. 26 మంది బీసీనేతల్ని అతికిరాతకంగా చంపించిన జగన్, దాదాపు 650 మందిపై తప్పుడు కేసులు పెట్టించి, భయభ్రాంతులకు గురిచేశాడు. ఆఖరికి బీసీమహిళల్ని కూడా తీవ్ర ఇబ్బందులకు గురిచేశాడు. ఎన్టీఆర్ బీసీలకు కల్పించిన రిజర్వేషన్లకు కోతపెట్టిన జగన్, దాదాపు, 16,800ల మందికి రాజకీయ పదవుల్ని దూరం చేశాడు. 2,600 మంది బీసీల ఆస్తుల్ని దోచుకోవడం, ధ్వంసం చేయడం చేసిన జగన్, తాను బీసీలను ఉద్ధరించినట్టు చెప్పడం ముమ్మాటికీ మోసమే. 4ఏళ్లలో బీసీలపై చేసిన దారుణాల్ని కప్పిపుచ్చడానికే జగన్ కొత్తనాటకాలు మొదలెట్టాడు. ఏపీలో బీసీనేతలు లేరన్నట్టు తనకు ఊడిగం చేశారనే తెలంగాణ బీసీనేతలకు జగన్ రాజ్యసభపదవి ఇచ్చాడు. జస్టిస్ ఈశ్వరయ్య బీసీలకు ఏంచేశాడో జగన్ చెప్పగలడా? పోనీ తాను బీసీలకు ఇదిచేశానని ఈశ్వరయ్య చెప్పగలడా? హయ్యర్ ఎడ్యుకేషన్ విభాగానికి జ్యుడిషియలీ కమిషనర్‌గా ఈశ్వరయ్య కొనసాగడం ముమ్మాటికీ దోపిడీకోసమే. తన పదవీకాలం ముగిసిందనే ఈశ్వరయ్య ఇప్పుడు జగన్‌ను వ్యతిరేకిస్తున్నట్టు నాటకాలు ఆడుతున్నాడు. జగన్మోహన్ రెడ్డిని కోర్టులుతప్పుపడుతున్నా, ఈశ్వరయ్య ఇంతకాలం ఆయన్నిఎందుకు సమర్థించాడు? సిగ్గులేకుండా పదవుల కోసం కక్కుర్తిపడిన ఈశ్వరయ్యలాంటి వ్యక్తులు రాష్ట్రంలోని బీసీలకుతీరని ద్రోహం చేశారు. జగన్ మోసాలకు బీసీలు బలికారు. బీసీలహక్కుల్ని కాపాడటం కోసం తాము ఎంతదూరమైనావెళ్తాం. జగన్మోహన్ రెడ్డి పంచనచేరి, బలహీన వర్గాలకు తీరనిద్రోహం చేస్తున్న ఈశ్వరయ్యలాంటివాళ్లను రాష్ట్రంలో తిరగనివ్వం. బీసీల హక్కుల్ని, వారిస్వేచ్ఛను కాపాడేందుకు ప్రతిఇంటికివెళ్లి, ప్రతిబీసీకి వాస్తవాలు తెలియచేస్తాం. బీసీల్నిభయపెట్టి, తనబానిసలుగా మార్చాలనుకుంటున్న జగన్మోహన్ రెడ్డి ఆటలు సాగనివ్వం." అని రవీంద్ర తేల్చిచెప్పారు.

# మాలల ద్రోహి జగన్‌రెడ్డి.. మాలల భాంధవుడు చంద్రన్న

- మాదిగల ఆత్మీయ సమావేశం తరహాలో త్వరలో మాలల ఆత్మీయ కలయిక
- జగన్‌రెడ్డి పాలనలో మాలలపై జరిగినన్ని దాడులు, హత్యలు మరే పాలకుడి హయాంలో జరగలేదు.
- టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు మాజీ మంత్రి నక్కా ఆనంద్‌బాబు

వివిధ కులాలు, సామాజిక వర్గాల సాధికారతే ప్రజాసాధికారత అనినమ్మి, అందుకు అనుగుణంగా పథకాలు ప్రవేశపెట్టి అమలు చేసిన పార్టీ తెలుగు దేశం పార్టీ. నాటి నందమూరి తారకరామా రావు నుంచి నేటి నారా చంద్రబాబునాయుడు వరకు అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా భావించి పథకాలను అమలు చేశారు. త్వరలో రానున్న టీడిపి ప్రభుత్వంలో సైతం ఇదే పంథాను మరింత ఉధృతం చేసేలా సాధికార కమీటీల ఆధ్వర్యంలో సామాజిక వర్గాల వారీగా సమావేశాలు నిర్వహిస్తున్నాం. ఇటీవల ఎన్టీఆర్ భవన్‌లో జరిగిన మాదిగల ఆత్మీయ సమావేశం కూడా ఇందులో భాగమే. మాదిగ సోదరుల సమావేశం తరహాలోనే మాలల ఆత్మీయ సమావేశం నిర్వహిస్తాం అని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు, మాజీ మంత్రి నక్కా ఆనంద్ బాబు వ్యాఖ్యానించారు. ఈ మేరకు బుధవారం పత్రికా ప్రకటన



విడుదల చేశారు. మాలల అభివృద్ధి తెలుగుదేశం పార్టీతోనే సాధ్యం. జగన్‌రెడ్డి నాలుగేళ్ల పాలనలో మాలలకు ఒరిగింది ఏమీ లేదు. ఎన్నికలకు ముందు మాలలను నమ్మించి ఓట్లేయించుకున్న జగన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక మోసం చేశాడు. జగన్‌రెడ్డి పాలనలో మాలలపై వేలాది దాడులు జరిగాయి. కాకినాడ సుబ్రమణ్యం, పెందుర్తి పర్రి శ్రీకాంత్, దోమతోటి విక్రం, కావలి కరుణాకర్, చీరాల కిరణ్, చిత్తూరు ఓం ప్రతాప్, గుంటూరు రమ్య లాంటి అనేకమంది మాలలను జగన్ రెడ్డి ప్రభుత్వం పొట్టనపెట్టుకుంది. జగన్ రెడ్డి పాలనలో మాలలపై జరిగినన్ని దాడులు, హత్యలు, అఘాయిత్యాలు మరే పాలకుడి హయాంలో జరగలేదు. సుబ్రమణ్యంను చంపిన హంతకుడు అనంతబాబుకు బెయిల్ ఇప్పించి పాలాభిషేకాలు, పూలాభిషేకాలు చేయించిన వ్యక్తి జగన్ రెడ్డి. అమరావతిలో 25 ఎకరాల్లో అంబేడ్కర్ స్మృతివనం, అందులో 125 అడుగుల అంబేడ్కర్ విగ్రహం ఏర్పాటును ధ్వసం చేసిన వ్యక్తి జగన్ రెడ్డి. ఇకపై జగన్ రెడ్డిని మాల జాతి ఎన్నటికీ నమ్మదు.

### మాలల బాంధవుడు చంద్రన్న

2001 లోనే జస్టిస్ పున్నయ్య కమిటీని ఏర్పాటు చేసి 42 సిఫారసులను యధాతదంగా ఆమోదించి వాటి అమలుకు 18 జీవోలను తెచ్చిన పెద్దమాల చంద్రబాబు నాయుడు. డా.అంబేడ్కర్‌కి భారతరత్న ఇవ్వడంలో, బాలయోగిని లోక్ సభ స్పీకర్‌గా, ప్రతిభా భారతిని శాసనసభ స్పీకర్‌గా చేయడంలో తెలుగుదేశం పార్టీ కీలకపాత్ర పోషించింది. రాబోయే టిడిపి ప్రభుత్వంలో సైతం మాలలకు పెద్దపీట వేసి సాధికారత అందిస్తామని చంద్రబాబునాయుడు హామీ ఇచ్చారు. అందుకు కృతజ్ఞత గా టీడీపీ కేంద్ర కార్యాలయంలో త్వరలో మాలల ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేస్తాం. అని ఆనందబాబు వెల్లడించారు.

చైతన్యరథం

# ప్రభుత్వ తప్పుడు కేసులు, వైసీపీ దాడులను ఎదిరించి నిలబడ్డ క్యాడర్‌కి వందనం

## ప్రజల ఆమోదం, కార్యకర్తల మద్దతు ఉన్నవారికే పదవులు: టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు




కుప్పం: కుప్పం నియోజకవర్గ పార్టీ కార్యకర్తల సమావేశంలో టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వ వైఫల్యాలు,ప్రతిపక్ష పార్టీగా రానున్న రోజుల్లో చేయాల్సిన పోరాటాలపై కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ముందుగా 4 మండలాలకు చెందిన కార్యకర్తలతో భేటీ అయిన చంద్రబాబు నాయుడు...అనంతరం కుప్పం మునిసిపాలిటీ నేతలతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా పార్టీ అంతర్గత అంశాలపై చర్చించారు. పలువురు నేతలు తమ అభిప్రాయాలు, అనుభవాలను సమావేశంలో పంచుకున్నారు. కుప్పంలో 4 ఏళ్లుగా అభివృద్ధి పనులు నిలిచిపోయిన విషయాలను వివరించారు. 2019 ఎన్నికల్లో ఓడిన తరువాత నియోజకవర్గంలో వైసీపీ శ్రేణులు చేసిన అరాచకాలు, దౌర్జన్యాలను ప్రస్తావించారు. ప్రభుత్వ తప్పుడు కేసులు, వైసీపీ గూండాల దాడులను ఎదిరించి నిలబడ్డ క్యాడర్ కు వందనాలు తెలుపుతున్నాను అని చంద్రబాబు నాయుడు అన్నారు. తెలుగుదేశం అధికారంలోకి వచ్చి ఉంటే 4 నెలల్లో హంద్రీ నీవా కాలువల పనులు పూర్తి చేసే వాళ్లమని...కానీ 4 ఏళ్లు అయినా జగన్ ప్రభుత్వం కాలువల పనులు పూర్తి చెయ్యలేదని చంద్రబాబు అన్నారు. కార్యకర్తల సంక్షేమం కోసం ఇన్ స్యూరెన్స్ ఇవ్వడంతో పాటు కార్యకర్తలకు ఇంకా ఎలాంటి మేలు చెయ్యవచ్చు, ఆర్థికంగా వారిని ఎలా అభివృద్ధి చేయాలన్న అంశాలపై కూడా ఆలోచన చేస్తున్నట్లు చంద్రబాబు నాయుడు తెలిపారు. నియోజకవర్గంలో కార్యకర్తల, ప్రజల ఆమోదం ఉన్న వారికే పదవులు ఇస్తామని ఆయన తేల్చి చెప్పారు. మన ప్రభుత్వ హయాంలో ఉపాధి హామీ పనులు చేసి బిల్లులు పొందలేని వారికి వడ్డీతో సహా ప్రభుత్వం వచ్చిన తరువాత చెల్లిస్తామని తెలిపారు. ముందు మీ బిల్లులు చెల్లించిన తరువాతనే ఇతర కార్యక్రమాలు చేపడతామని చంద్రబాబు నాయుడు చెప్పారు.



# దోపిడీదారులు, అవినీతిపరులతోనే నా పోరాటం

- పరిపాలించేవాడు నిజాయితీ పరుడై ఉండాలి
- నాయకులు బాధ్యతగా లేనప్పుడు కచ్చితంగా ప్రశ్నిస్తా
- అసెంబ్లీలో అడుగుపెట్టకుండా ఎవడు అడ్డుకుంటాడో చూస్తా
- కత్తిపూడి సభలో వైసీపీపై నిప్పులు చెరిగిన జనసేనాని



దోపిడీదారులు, అవినీతిపరులతోనే నా పోరాటం ఉంటుందని, ఏపీలో అవినీతి, అరాచక పాలనకు చరమగీతం పాడాల్సిన అవసరం ఎంతైనా ఉందని జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ వ్యాఖ్యానించారు. బుధవారం కాకినాడ జిల్లా, కత్తిపూడి బహిరంగ సభలో మాట్లాడిన ఆయన... ప్రాణాలు సైతం లెక్క చేయకుండా రాజకీయాల్లోకి వచ్చానని, రాష్ట్రాన్ని పరిపాలించేవాడు నిజాయితీపరుడై ఉండాలన్నారు. నాయకులు బాధ్యతగా లేనప్పుడు కచ్చితంగా ప్రశ్నిస్తామని, తుది వరకు పోరాటం చేస్తామన్నారు. ఏపీలో జరుగుతున్న అవినీతిని ప్రశ్నించేందుకు ఎవరూ ముందుకు రావడం లేదన్నారు. ప్రజలే సీఎంను నిలదీయాలని, తలవంచుకుని బతకడం తనకు ఇష్టం లేదని, మీ కోసం, మీ బిడ్డల భవిష్యత్తు కోసం రాజకీయాల్లోకి వచ్చానని పవన్ స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఒక విచిత్రమైన పరిస్థితులు ఉన్నాయన్న ఆయన.. తన సినిమాలు ఆడనివ్వకుండా అడ్డుపడుతున్నారని అన్నారు. కొత్త పరిశ్రమలు తీసుకురాకపోగా ఉన్న పరిశ్రమల్ని పొగొడుతున్నారని అన్నారు. ప్రశ్నించిన వారిని బెదిరించడం, తిరిగబడిన వాడిపై అక్రమ కేసులు పెట్టడం చిన్నా, పెద్దా తేడా లేకుండా ప్రతి ఒక్కరిని ఇబ్బందులకు గురి చేయడం వైసీపీ ప్రభుత్వానికి అలవాటుగా మారిందన్నారు. సంక్షేమం పేరుతో అప్పులు చేసి గొప్పలు చెప్పుకుంటే ఎలా? అని ప్రశ్నించారు. అప్పులు చేసి అభివృద్ధి చేస్తామంటే చూస్తూ ఊరుకోవాలా? అని నిలదీశారు. కళ్లముందు తప్పులు జరుగుతుంటే.. అడగకుండా ఎలా ఉంటామన్నారు. సొంత చిన్నాన్నను హత్య చేసిన వారిని వెనుకేసుకొచ్చి చిన్న పిల్లాడిలా మాట్లాడుతున్నారు. అన్ని వేళ్లు సీఎం ఇంటి వైపు చూపుతున్నాయి. కోర్టులో సునీతారెడ్డి సొంతంగా వాదించుకుంటున్నారు. తల్లికి, చెల్లికి న్యాయం చేయలేని వాడు రాష్ట్రానికి ఏం న్యాయం చేస్తాడు? సీఎం జగన్ దగ్గర ఎవరైనా చేతులు కట్టుకుని కూర్చోవాలి. ఇది ఫ్యూడలిజం... ఫ్యూడలిజానికి తాను వ్యతిరేకమని, సీఎం తనపని తాను చేసుకోవాలని, మా జోలికి రావొద్దు అని పవన్ కళ్యాణ్ హితవు పలికారు.

### అసెంబ్లీలో అడుగుపెట్టకుండా ఎవడు అడ్డుకుంటాడో చూస్తా...

నేను పేదల కోసం పనిచేస్తా... నేను బడుగు బలహీన వర్గాల వైపు ఉంటా. ప్రజలను దోపిడీ చేస్తూ నన్ను టార్గెట్ చేస్తున్నారు. ఒక్కసీటు కూడాలేని జనసేనను వైసీపీ టార్గెట్ చేస్తోంది. జనసేన అంటే వైసీపీకి భయం. 151 అసెంబ్లీ సీట్లున్న వైసీపీ.. మనల్ని టార్గెట్ చేస్తోందంటే.. జనసేన ఎంత బలంగా ఉందో అర్థమౌతోంది. సీఎం జగన్ సినిమా టికెట్ల విషయంలోనూ దిగజారారు. ఈసారి నేను అసెంబ్లీలోకి అడుగుపెట్టకుండా ఎవడు అడ్డుకుంటాడో చూస్తా. నన్ను ఎవరు ఆపుతారో చూస్తా. ఛాలెంజ్ చేస్తున్నాను. నేను విడిగా వస్తానో.. ఉమ్మడిగా వస్తానో నిర్ణయించుకోలేదు. వచ్చే ఎన్నికల్లో వ్యూహంతోనే వెళ్తాం. ముఖ్యమంత్రి పదవి ఇస్తే సంతోషంగా స్వీకరిస్తా. నాకు అందరి వ్యక్తిగత విషయాలు తెలుసు. ప్రభుత్వానికి నా గురించి తెలుసుకోవాలంటే ఇంటెలిజెన్స్ కావాలి. నాకు ఇంటెలిజెన్స్ అవసరం లేదు. నా అభిమానులు చాలు. నా బిడ్డల కోసం పెట్టిన నిధితో పార్టీ ఆఫీస్ కట్టా. నా బిడ్డల బదులు మీరందరూ నా బిడ్డలనుకున్నా. భవిష్యత్‌లో వైసీపీని ఎదుర్కొనేది జనసేన మాత్రమే. సీఎంకు సవాలు విసురుతున్నా నన్ను అడ్డుకోండి. పార్టీ నడిపేందుకే నేను సినిమాలు చేస్తున్నాను. నన్ను అడ్డుకునేందుకు నా సినిమాలను అడ్డుకున్నారు. భవన నిర్మాణ కార్మికుల సమస్యలను బయటకు తెచ్చాం. రోడ్లు వేయడం లేదనే విషయాన్ని వెలుగులోకి తెచ్చాం. పవన్ పారిపోతారని అనుకున్నారు.. పదేళ్లు పూర్తి చేసుకున్నాం. జనసేన అధికారంలోకి వచ్చిన తర్వాత కొత్త రేషన్ కార్డులు ఇస్తాం. రైతు కన్నీరు పెట్టకుండా ఉండాలని నా సొంత డబ్బులు ఇచ్చా. పార్టీ స్థాపించి పదేళ్లు నడిపించడం అంత ఈజీ కాదు. ప్రజల అభిమానం ఉంటేనే పార్టీని నడిపించగలమన్నారు. ప్రజాభిమానమే తనను నడిపిస్తోందన్నారు. పొట్టి శ్రీరాములు స్ఫూర్తితోనే జనసేన స్థాపించాం" అని పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు.

చైతన్యరథం

https://www.telugudesam.org/



టీడీపీ హయాంలో విద్యార్థులకు ఇచ్చిన డైట్ ఛార్జెస్, కాస్మోటిక్ ఛార్జెస్‌లను తీసేసి వసతి దీవెన పేరుతో కొత్తగా ఇస్తున్నట్లు విద్యార్థులను నయవంచన చేస్తున్న జగన్

- కోండ్రు మురళీమోహన్, మాజీ మంత్రి

# ఫీజు ఎక్కడ కంసమామ ?

- హిందూపురం పార్లమెంట్ అధ్యక్షుడు బి.కె . పార్థసారథి ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరణ -






పెనుకొండ తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో హిందూపురం పార్లమెంట్ అధ్యక్షుడు బి.కె . పార్థసారథి ఆధ్వర్యంలో "ఫీజు ఎక్కడ కంసమామ" అనే నినాదంతో టీఎన్ఎస్ఎఫ్ ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ విద్యా దీవెన,వసతి దీవెన, అమ్మ ఒడి పథకాల పేరుతో విద్యార్థులను నయా వంచన చేస్తున్న ముఖ్యమంత్రి జగన్ విద్యార్థుల తరపున పోరాడటానికి, జగన్‌ను ఇంటికి పంపడానికి టీడీపీ సిద్ధంగా ఉందని, బటన్‌ల ముఖ్యమంత్రి మళ్లీ బటన్ నొక్కడానికి సిద్ధమయ్యాడు. వసతి దీవెన పేరుతో మళ్లీ బటన్ నొక్కుడు కార్యక్రమం చేపట్టి ప్రజల్ని మోసం చేశారు. జగన్ మోహన్ రెడ్డి విద్యా వ్యవస్థను, విద్యార్థుల భవిష్యత్తును సర్వ నాశనం చేశారు. టీడీపీ హయాంలో విద్యార్థులకు ఇచ్చిన డైట్ ఛార్జెస్, కాస్మోటిక్ ఛార్జెస్ లను తీసేసి వసతి దీవెన పేరుతో కొత్తగా ఇస్తున్నట్లు పేరు మార్చి ప్రచారం చేసుకుటున్నారు. మభ్యపెడితే నమ్మడానికి ప్రజలు అమాయకులు కారు. హాస్టళ్లలో ఉండి చదువుకుంటున్న విద్యార్థులకు పెరిగిన ధరలకు అనుగుణంగా చార్జెస్ పెంచలేదు. తెలుగుదేశం హయాంలో హాస్టల్ విద్యార్థులకు 19,500 రూపాయలు ఇస్తే.. నేడు జగన్ రూ.15 వేలు ఇస్తున్నారు. ఐటీ అయితే పది వేలు. ఇంజనీరింగ్ అయితే 15 వేలు. డిగ్రీ, మెడిసన్ చదివే వారికి రూ.20 వేలు ఇవ్వడం అన్యాయం. టీడీపీ హయాంలో నిత్యవసర ధరలెంత ఉన్నాయి? నేడు ఎంతున్నాయని, విద్యార్థులకు న్యాయబద్ధంగా ఇంతిస్తే సరిపోతుందో జగన్ చెప్పగలరా అని ప్రశ్నించారు. టీడీపీ హయాంలో పేద విద్యార్థులకు పీజీ, డిగ్రీలు చదివించాం. పీజీ చదివే విద్యార్థులకు ఫీజు రీయంబర్స్ మెంట్

**- టీడీపీ హయాంలో హాస్టల్ విద్యార్థులకు 19,500 - రూపాయలు ఇస్తే.. నేడు జగన్ ఇస్తుంది రూ.15 వేలు**

**- టీడీపీ హయాంలో నిత్యవసర ధరలెంత ఉన్నాయి? నేడు ఎంతున్నాయి..**

**- టీడీపీ 16 లక్షల మంది విద్యార్థులకు ఫీజు రీయంబర్స్ మెంట్ ఇస్తే.. నేడు వైసీపీ కేవలం 9.5లక్షల మందికి మాత్రమే ఇస్తుంది.**

లేకుండా చేసింది ఈ జగన్ మోహన్ రెడ్డి కాదా? పేద విద్యార్థులు కేవలం డిగ్రీకే పరిమితమవ్వాలా? మీ బతుకులింతే, మీరు డిగ్రీ వరకు మాత్రమే చదవండని జగన్ పేద విద్యార్థులకు ఆంక్షలు విధించినట్లుంది. ఎన్నికలకు ముందు పేద విద్యార్థులకు ఎంతవరకైనా చదివిస్తామని చెప్పిన ఈ ముఖ్యమంత్రి నేడు పీజీ చదివే విద్యార్థులకు ఫీజు రీయంబర్స్ మెంట్ ఎందుకు తీసేశాడో సమాధానం చెప్పాలి. టీడీపీ హయాంలో 16 లక్షల మంది విద్యార్థులకు ఫీజు రీయంబర్స్ మెంట్ ఇచ్చాం. నేడు కేవలం తొమ్మిదిన్నర లక్షల మందికి మాత్రమే ఫీజురీయంబర్స్ మెంట్ ఇస్తున్నారు. ఇది చాలా అన్యాయం అని అన్నారు. దాదాపు ఆరున్నర లక్షల మంది విద్యార్థులు జగన్ దృష్టిలో కోటీశ్వరులైపోయారా? లేక రాష్ట్రం వదలి వెళ్లిపోయారా? ఈ ఆరున్నర లక్షల మంది విద్యార్థులు ఎక్కడికి వెళ్లారో జగన్ సమాధానం చెప్పాలి. చంద్రబాబు హయాంలో 7 మెగా డీఎస్సీలు నిర్వహించాం. ఒక లక్షా 50 వేల మంది టీచర్లకు పోస్టింగ్ లు ఇచ్చాం. ఈ నాలుగు సంవత్సరాల్లో ఒక్క డీఎస్సీనైనా పెట్టారా? రాష్ట్రంలోని విద్యార్థుల సంఖ్య ఎంత? రాష్ట్రంలోని ఉపాధ్యాయుల సంఖ్య ఎంత? అనేదానిపై శ్వేతపత్రం విడుదల చేయగలరా అని బి.కె . పార్థసారథి సూటిగా ప్రశ్నించారు. రాష్ట్రంలోని భవిష్యత్ తరాల పరిస్థితి అగమ్య గోచరంలోకి నెట్టేశారు. సొంత బాబాయినే పొట్టన పెట్టుకున్నారు. కుటుంబం పట్ల జాలి, దయ, కరుణ లేవు. సత్యనాదెండ్లను తయారు చేస్తానంటే ప్రజలు నమ్మరు. క్రిమినల్స్‌ని, జేబు దొంగల్ని తయారు చేస్తావు. రాష్ట్రంలోని వైసీపీ నాయకుల్ని బందిపోటు దొంగల్లా మార్చారు. జగన్ లాంటి దుర్మార్గులు పోయి రాష్ట్రానికి మంచి రోజులు రావాలి. విద్యకు పెద్దపీట వేసింది టీడీపీనే. ప్రపంచ వ్యాప్తంగా అన్ని దేశాల్లో తెలుగువారు ఉన్నారంటే దానికి కారణం చంద్రబాబునాయుడే అని అన్నారు. సత్యానాదెండ్ల టాప్ సీఈవోగా ఉండటానికి కారణం చంద్రబాబే. రాష్ట్రానికి మళ్లీ మంచిరోజులు రావాలి. బటన్‌లు నొక్కి రాష్ట్రాభివృద్ధిని దిగజార్చిన ముఖ్యమంత్రిని ఇంటికి పంపడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. విద్యార్థుల తరపున పోరాడటానికి టీడీపీ సిద్ధంగా వుందని టీఎన్ఎస్ఎఫ్ నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి జిల్లా టీఎన్ఎస్ఎఫ్ అధ్యక్షుడు కురుబ జగదీష్, రాష్ట్ర కార్యదర్శి వినయ్ బాబు, ఉపాధ్యక్షుడు మురళి బాబు . ప్రోగ్రామింగ్ కమిటీ కోఆర్డినేటర్ వెంకటాపురం అభి, కార్యనిర్వహక కార్యదర్శి ఇర్షాద్ , అధికార ప్రతినిధి హరీష్ , సోషల్ మీడియా కోఆర్డినేటర్ బాబు తారక్, పెనుకొండ నియోజక వర్గ అధ్యక్షుడు పార్థు యాదవ్ , కార్యనిర్వహక కార్యదర్శి రాణా ప్రతాప్ ధర్మవరం నియోజకవర్గం ఉపాధ్యక్షుడు వినోద్ , లేపాక్షి మండల అధ్యక్షుడు దావూద్ భాషా తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులను క్షోభకు గురిచేస్తూ పాలాభిషేకాలా?

- దీవెన సొమ్ములు ఇంకెప్పుడు ఇస్తారు : ప్రశ్నించిన టీడీపీ నేతలు

రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ఓవైపు విద్యార్థులను, వారి తల్లిదండ్రులను క్షోభకు గురిచేస్తూ.. మరో వైపు సిగ్గు లేకుండా పాలాభిషేకాలు చేయించుకుంటున్నారుని విజయనగరం జిల్లా టిడిపి అధ్యక్షులు కిమిడి నాగార్జున అన్నారు. బుధవారం అశోక గారు బంగ్లాలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాగార్జున మాట్లాడుతూ విద్యా సంవత్సరం ముగిసినా విద్య, వసతి దీవెన నిధులను విడుదల చేయకుండా వాయిదాలు వేసుకుంటూ వస్తున్నారు. అటు విద్యార్థులనే కాక.. ఇటు కళాశాలలనూ ఆర్థిక సంక్షోభంలోకి నెడుతూ, అనుకున్న సమయానికి నిధులు విడుదల చేయక విద్యార్థులు, తల్లిదండ్రులుపై ప్రభుత్వం ఆర్థిక భారం మోపుతోంది. దీనివల్ల కొన్ని యాజమాన్యాలు విద్యార్థుల వెంట పడుతున్నారుని, సర్టిఫికెట్లు కూడా ఇవ్వడం లేదు అని నాగార్జున అన్నారు. జగనన్న విద్యాదీవెన పథకం కింద ఐటీఐ, డిప్లమో, డిగ్రీ, పీజీ, ఇతర తత్సమాన కోర్సులు చదువుతున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈబీసీ, మైనార్టీ తదితర కులాల వారికి ప్రతి సంవత్సరం నాలుగు విడతల్లో విద్యాదీవెన పథకం(బోధన రుసుము) కింద రుసుములు చెల్లించేందుకు నిధులు విడుదల చేస్తున్నామని చెబుతున్నప్పటికీ, 2022-23 విద్యా సంవత్సరానికి సంబంధించి బోధన రుసుములు ఇప్పటికీ పూర్తిస్థాయిలో చెల్లించలేదు. ఇంకా రెండు విడతలు ఇవ్వవలిసి ఉంది. విద్యా సంవత్సరం పూర్తి అయినప్పటికీ బోధన రుసుములు ఇంకెప్పుడు ఇస్తారు మంత్రి బొత్స అని ప్రశ్నించారు. 2021-22లో రెండో విడత, 2022-23లో రెండో విడతకు సంబంధించి విద్యా సంవత్సరం పూర్తి అయ్యానప్పటికి రుసుములు విడుదల చేయలేదు. విద్యార్థుల ఆందోళనల గురి అవుతున్నారు. వాయిదా వేసుకుంటూ వస్తున్నారు.



దీంతో పుస్తకాలు, ఇతర సామగ్రి కొనుగోలుకు అప్పులు చేయాల్సిన పరిస్థితి నెలకొందని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మిగిలిన బకాయిలు ఇంకెప్పుడు చెల్లిస్తారని నాగార్జున ప్రశ్నించారు. విద్యాదీవెన కింద రెండు విడతలుకు గాను రెండు జిల్లాల్లో రూ.72 కోట్లు, వసతి దీవెన కింద రెండు విడతలకు కలిపి రూ.120 కోట్ల వరకు బకాయిలు ఉన్నాయని అధికారిక లెక్కలు చెబుతున్నాయి అని నాగార్జున దుయ్యబట్టారు.

చైతన్యరథం

https://www.telugudesam.org/



రాష్ట్ర వ్యాప్తంగా ఖాళీగా ఉన్న 50867 టీచర్ పోస్టుల భర్తీను నిలిపివేసి ప్రభుత్వ పాఠశాలలను, విద్యా వ్యవస్థను వైసీపీ ప్రభుత్వం నీరు గార్చింది

- ప్రత్తిపాటి పుల్లరావు, మాజీ మంత్రి

# అనకాపల్లిలో వైసీపీ చేసిన అభివృద్ధిపై శ్వేతపత్రం విడుదల చేయండి

- మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ..



ఎంపీ సత్యవతి, మంత్రి గుడివాడ అమర్నాథ్ తమ ప్యాకేజీల కోసమే అనకాపల్లి కి మంజూరు అయిన మెడికల్ కాలేజీని నర్సీపట్నంకి తరలించారని మాజీ శాసనసభ్యులు, నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జి పీలా గోవింద సత్యనారాయణ ఆరోపించారు. అనకాపల్లి పట్టణం స్థానిక పార్టీ కార్యాలయంలో బుధవారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ తమని విమర్శించే ఎంపీ సత్యవతి ముందు ఎన్టీఆర్ ఆసుపత్రిలో సిటీ స్కాన్ పై సమాధానం చెప్పాలనీ ప్రశ్నించారు. కేంద్రీయ విద్యాలయంపై ఎంపీ సత్యవతి, మంత్రి గుడివాడ అమర్నాథ్ లకు చిత్తశుద్ధి లేదు అని అన్నారు. ఎంపీ సత్యవతికి చిత్తశుద్ధి ఉంటే ఎంపీ ల్యాండ్స్ లేదా సిఎస్ఆర్ నిధుల నుండి సిటీ స్కాన్ నీ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

# పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యనందిచడమే టీడీపీ లక్ష్యం

- పార్టీ కార్యకర్త కుమారుడికి ఎన్టీఆర్ స్కూల్లో అడ్మిషన్ -



తెలుగుదేశం పార్టీ మాజీ పట్టణ అధ్యక్షులు, షేక్ హుస్సేన్ మనవడు షేక్ సన్నవుల్లా ఎన్టీఆర్ పాఠశాలలో అడ్మిషన్ పొందడాన్ని సత్తెనపల్లి తెలుగుదేశం పార్టీని నియోజకవర్గ నాయకులు యువనేత డాక్టర్ కోడెల శివ రామ్ ప్రత్యేకంగా అభినందించారు. పార్టీ క్రియాశీలక కార్యకర్తల పిల్లలకు ఉచితంగా మెరుగైన విద్యను అందించడమే ధ్యేయంగా పార్టీ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు నెలకొల్పిన ఎన్టీఆర్ ఉన్నత పాఠశాల ఎంతోమంది విద్యార్థులకు బంగారు బాటలు వేస్తుందని యువనేత డాక్టర్ కోడెల శివరాం అన్నారు. తమ కుమారునికి పాఠశాలలో అడ్మిషన్ పొందేందుకై సహకరించిన యువనేత డాక్టర్ కోడెల శివరాంకు విద్యార్థి తల్లిదండ్రులు షేక్ షరీఫ్ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కోడెల వెంట తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కావలి మున్సిపల్ కమిషనర్‌ను కలిసి సమస్యలను వివరించిన మాలేపాటి



కావలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు, కావలి మున్సిపల్ కమిషనర్‌ని వారి కార్యాలయంలో టిడిపి శ్రేణులతో కలిసారు. ముందుగా కమిషనర్ కిరణ్‌ని టిడిపి ఇన్చార్జ్ సుబ్బానాయుడు ఆధ్వర్యంలో టిడిపి శ్రేణులు అందరూ శాలువాలతో సత్కరించారు. అనంతరం కావలి పట్టణంలోని పలు ప్రాంతాల్లో నీటి సమస్యపై కమిషనర్‌తో చర్చించారు. ముఖ్యంగా 35వ వార్డులోని మహిళలు తమకు నీటి సమస్య తీవ్రస్థాయిలో ఉందని వాపోయారు. వారి సమస్యలను సానుకూలంగా విన్న కమిషనర్ త్వరితగతిన పరిష్కరిస్తామని వారికి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మాలేపాటి మాట్లాడుతూ.. మున్సిపాలిటీ వారు ఏ టైంలో ఏయే వార్డులకు నీళ్లు వదులుతారో చెప్పాలని, రోజుకు ఎన్ని ట్యాంకర్లు పెట్టి నీళ్లు సరఫరా చేస్తున్నారో తెలపాలని, సమ్మర్ ట్యాంక్‌లో నీరు ఎంత నిల్వ ఉంది. ఎంత తెప్పించుకుంటున్నారు, కావలిలోని బోరు బావుల వాటర్ లెవెల్ పడిపోకుండా అనపగుంట, పాపిరెడ్డి చెరువులలో నీటి నిల్వలు ఉన్నాయా లేదా అంటూ ప్రశ్నించారు. త్వరలో ఈ సమస్యలకు పరిష్కారం చేయాలని లేకుంటే తాను పెద్ద ఎత్తున జన సందోహంతో తమ కార్యాలయానికి చేరుకుంటానని ఆరోపించారు.

**ముఖ్యగమనిక**

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తల పంపవలసిన ఈ మెయిల్ ఐడి crnews.tdp@gmail.com

# ప్రజలకు మినీ మేనిఫెస్టోపై అవగాహన

- రాష్ట్ర టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి కోళ్ల రాంప్రసాద్ -



శృంగవరపుకోట నియోజకవర్గం వేపాడ మండలం, డబ్బిరాజుపేట గ్రామంలో వేపాడ మండలం టీడీపీ పార్టీ ఉపాధ్యక్షులు పోతల వెంకటరమణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశానికి రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి కోళ్ల బాలాజీ అప్పల రాంప్రసాద్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహానాడు వేదికగా చంద్రబాబు నాయుడు ప్రకటించిన మినీ మేనిఫెస్టోకే వైసీపీ నాయకులు అల్లాడిపోతుంటే, రేపు దసరా నాడు తెదేపా విడుదల చేసే పూర్తి మేనిపెస్టోను చూస్తే జగన్మోహన్ రెడ్డి, వైసీపీ నాయకులు ఏమైపోతారో అని ఎద్దేవా చేశారు. అదేవిధంగా తెలుగుదేశం పార్టీ హయాంలో కోళ్ల లలిత కుమారి సారథ్యంలో "భవిష్యత్తుకు గ్యారెంటీ ఇస్తూ, సైకిల్ పార్టీ హామీలుగా ఇస్తున్న పథకాలు గురించి నియోజకవర్గ ప్రజలకు చేరేలా, విపులంగా వివరించాలని టీడీపీ నాయకులకు, కార్యకర్తలకు సూచించారు.

# హసనాపురంలో "భవిష్యత్తుకు గ్యారెంటీ"

- గిద్దలూరు టీడీపీ ఇంచార్జ్ ముత్తుముల -



ప్రకాశం జిల్లా, కొమరోలు మండలం, తాటిచర్ల పంచాయతీ, హసనాపురం గ్రామంలో గిద్దలూరు టీడీపీ ఇంచార్జ్ ముత్తుముల అశోక్ రెడ్డి "భవిష్యత్తుకు గ్యారెంటీ" కార్యక్రమాన్ని ప్రారంభించారు. గ్రామంలో అశోక్ రెడ్డికి మహిళలు, ప్రజలు, మంగళ హారతులు, పూలమాల శాలువాలు వేసి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గ్రామంలో ఇంటింటికి తిరిగి ప్రజా సంక్షేమం కోసం తెలుగుదేశం పార్టీ ప్రకటించిన వాగ్దానాలను మహిళలకు, ప్రజలకు వివరించారు. తెలుగింటి ఆడపడుచులకు భరోసానిస్తూ మహాశక్తి పేరుతో ఆడబిడ్డ నిధి పథకం ద్వారా 18 సం "లు నిండిన మహిళలకు ప్రతీ నెల 1500 రూపాయలు, తల్లికి వందనం ద్వారా ప్రతీ ఇంట్లో పిల్లలు ఎంత మంది చదువుతున్నా వారందరికీ ప్రతీ యేటా రూ.15 వేల రూపాయలు, దీపం పథకం ద్వారా యేటా ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు, మరియు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించటం జరుతుందని, మహిళకు వివరించారు. అదే విధంగా అన్నదాత పథకం ద్వారా రైతులకు ప్రతియేటా రూ. 20 వేలు ఆర్థిక సహాయం, యువగళం నిధి ద్వారా నిరుద్యోగ యువతకు ప్రతీ నెల రూ. 3వేల రూపాయలు, రాష్ట్ర యువతకు 20లక్షల ఉద్యోగాలు, ఇంటింటికి మంచి నీరు పథకం ద్వారా ప్రతీ ఇంటికి ఉచిత రక్షిత మంచినీటి కనెక్షన్, బీసిలకు రక్షణ చట్టం, పేదలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు పూర్ టూ రిచ్ వంటి పథకాల గురించి వివరించారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి ప్రజలపై భారం మోపుతూ పాలన చేస్తుంది తప్ప ప్రజా సంక్షేమం, అభివృద్ధి ఎక్కడ లేదన్నారు. రాష్ట్రంలో ఆర్థిక వనరులను సృష్టించటం, ఉపాధి కల్పించటం తద్వారా సంక్షేమం అందించటం ఒక్క చంద్రబాబుతోనే సాధ్యం అని, రాష్ట్రంలో, నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీకి పట్టం కట్టెందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షులు బోనేని వెంకటేశ్వర్లు, గ్రామ నాయకులు అన్నపురెడ్డి మల్కీ, ఎస్ ఖాసిరావు, బొమ్మని శ్రీనివాసులు, ఎం. నరేష్, నరసింహ, భూపాల్, బాలరాజు, రామ్మోహన్, పుల్లయ్య, పిచ్చయ్య నాగేశ్వర రావు, మరియు టీడీపీ సీనియర్ నాయకులు గోడి ఓబుల్ రెడ్డి, నియోజకవర్గం రైతు అధ్యక్షులు బిజ్జం రవీంద్రా రెడ్డి, మండల అధ్యక్షులు బద్రి లక్ష్మి, రంగారెడ్డి, మాజీ సర్పంచ్ బోయిల్ల బాలిరెడ్డి, దూదేకుల రంతూ, టీడీపీ శ్రేణులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

చైతన్యరథం

https://www.telugudesam.org/



> అధికార పార్టీ ఒత్తిడికితొ లోగ్గి చట్ట విరుద్ధంగా వ్యవహరించి ఓట్లను తొలగిస్తే న్యాయపరంగా ఇబ్బందులు తప్పవు
>
> - ఏలూరి సాంబశివరావు, పర్చూరు ఎమ్మెల్యే

# వైసీపీ కుట్రలను ఎండగట్టేందుకు టీడీపీ 'ఓటరు పేజీ నేస్తం'

**- 60 మంది ఓటర్లకు ఒక 'ఓటర్ పేజ్ నేస్తం' నియామకం -**

**- మార్టూరులో మోడల్ బూత్ ఏర్పాటు -**

**- 21 వ బూత్ లో ఆపరేషన్ టీం సిద్ధం -**

**- నియోజకవర్గ వ్యాప్తంగా 295 బూతులలో ప్రత్యేక బృందాలు సన్నద్ధం -**

**- నియామక పత్రాలు అందజేసిన ఎమ్మెల్యే ఏలూరి -**



అధికార వైసిపి కుట్రలు, దుర్మార్గాలకు అడ్డుకట్ట వేసేందుకు తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు, ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. టీడీపీ 'ఓటరు పేజీ నేస్తం' పేరుతో 60 మంది ఓటర్లకు ఒకరిని ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టారు. రాష్ట్ర వ్యాప్తంగా ఓటర్ల జాబితాల ప్రక్షాళన పేరిట అధికార వైసీపీ ప్రతి పక్షం ఓటర్ల తొలగింపునకు కుట్రలకు తెరలేపింది. కనీసం ఓటర్లకు నోటీసైనా ఇవ్వకుండా ఓటర్ల పేర్లను తొలగించేలా అనధికారికంగా నిబంధనలకు విరుద్ధంగా వాలంటీర్లతో వికృత చేష్టలకు చర్యలకు ఉపక్రమించింది. ఈ నేపథ్యంలో అధికార పార్టీ కుట్రలను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు పర్చూరు నియోజకవర్గం వ్యాప్తంగా గ్రాస్ రూట్ లెవెల్లో ఎమ్మెల్యే ఏలూరి ఆపరేషన్ టీమ్‌లను సన్నద్ధం చేస్తున్నారు. దీనిలో భాగంగా బూతులోని పెద్దలందరి సమన్వయంతో పర్యవేక్షణలో ప్రతినిత్యం కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ యాక్టివ్‌గా పనిచేసే నాయకులు, కార్యకర్తలను ఓటరు పేజీ నేస్తంగా నియమించారు. ఇలా ఒక్కో బూతుకు 15 మంది చొప్పున నియోజకవర్గ వ్యాప్తంగా 295 బూతులకు ఓటరు పేజీ "నేస్తం" లను నియమించేలా కార్యాచరణ చేపట్టారు. ఈ బృందం అర్హులైన ఓటర్లను అనధికారికంగా తొలగించకుండా, అడ్డుకట్ట వేసేందుకు అలర్ట్‌గా పని చేయనుందని, ఇందుకోసం మార్టూరులో 21వ బూత్ ను మోడల్ బూతుగా ఏర్పాటు చేశారన్నారు. ఓటర్ లిస్టులోని 60 మందికి ఒకరి చొప్పున ఆపరేషన్ టీం ఓటరు పేజీ "నేస్తం"ను ఏర్పాటు చేశారు. వారికి ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు నియామక పత్రాలు అందజేశారు. అధికార పార్టీ ఒత్తిడికితో లోగ్గి చట్ట విరుద్ధంగా వ్యవహరించి ఓట్లను తొలగిస్తే న్యాయపరంగా ఇబ్బందులు తప్పవని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. అధికార పార్టీ రాజకీయ క్రీడలో భాగంగా కొందరు అధికారులు అత్యుత్సాహం ప్రదర్శించి ప్రతిపక్ష ఓటర్లను తొలగిస్తే భవిష్యత్తులో ఇబ్బందులు పడాల్సి వస్తుందన్నారు. నిబంధనల ప్రకారం ఓటరు ఎక్కడైనా ఓటు వేసే అవకాశం ఉందని రెండు చోట్ల ఓట్లు ఉంటే నోటీసులు అందించి వారి ఇష్ట ప్రకారం ఒకచోట ఓటును రద్దు చేసుకోవచ్చన్నారు. అలా కాకుండా ఇష్టానుసారంగా ఓటర్లను తొలగిస్తే భవిష్యత్తులో జరిగే పరిణామాలకు వారే బాధ్యులు కావాల్సి ఉంటుందన్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఓట్ల తొలగింపు విషయంలో నాయకులు కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలన్నారు. అధికార పార్టీ రాక్షసక్రీడను ఎదుర్కొనేందుకే ఓటర్ పేజీ"నేస్తం" కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. రానున్న ఎన్నికల వరకు ప్రతి కార్యకర్త, నాయకుడు తమ వంతు కర్తవ్యంగా రాష్ట్ర , భావితరాల భవిష్యత్తు కోసం కష్టపడాల్సిన సమయం ఆసన్నమైందన్నారు.అరాచక ప్రభుత్వానికి బుద్ధి చెప్పే వరకు విశ్రమించవద్దని ఏలూరి పిలుపునిచ్చారు.

## నారా లోకేష్ సహకారంతో 40 మంది మహిళలకు ఉచితంగా కుట్టుమిషన్లు పంపిణీ

**- స్త్రీ శక్తి సంక్షేమం పేరుతో మహిళలకు ఉచితంగా శిక్షణ, కుట్టు మిషన్లు అందిస్తున్న నారా లోకేష్**

**- శిక్షణ పూర్తి చేసుకున్న "14"వ బ్యాచ్ మహిళలకు ఉచితంగా కుట్టుమిషన్లు, సర్టిఫికేట్స్ పంపిణీ**

**- కుట్టుమిషన్లు, సర్టిఫికేట్స్ పంపిణీ చేసిన నియోజకవర్గ తెలుగు మహిళ విభాగం నాయకులు**



టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ సహకారంతో నిర్వహిస్తున్న స్త్రీశక్తి కార్యక్రమం ద్వారా మహిళలకు కుట్టు శిక్షణ ఇవ్వడంతో పాటు స్వయం ఉపాధికి మార్గం చూపేందుకు ఉచితంగా కుట్టు మిషన్లు అందజేస్తున్నారని నియోజకవర్గ తెలుగు మహిళ అధ్యక్షురాలు ఆరుద్ర భూలక్ష్మి చెప్పారు. గుంటూరు జిల్లా దుగ్గిరాల మండలానికి చెందిన మహిళలు నిపుణుల పర్యవేక్షణలో శిక్షణ పొందారు. కుట్టు మిషన్ శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు మంగళగిరి ఎమ్మెస్సెస్ భవన్ లో నియోజకవర్గ తెలుగు మహిళలు బుధవారం సర్టిఫికెట్లు, కుట్టుమిషన్లు పంపిణీ చేశారు. ఇప్పటి వరకు మంగళగిరి టౌన్, మంగళగిరి మండలంలో 10 బ్యాచ్ లు, తాడేపల్లి టౌన్, తాడేపల్లి మండలంలో 3 బ్యాచ్ లు శిక్షణ పూర్తి చేసుకోగా, దుగ్గిరాల మండలంలో శిక్షణ పూర్తి చేసుకున్న మొదటి బ్యాచ్ కు కుట్టుమిషన్లు పంపిణీ చేశారు. 14వ బ్యాచ్‌లో 60 రోజుల పాటు శిక్షణ పొందిన 40 మంది మహిళలకు కుట్టుమిషన్లు పంపిణీ చేశారు. మహిళల అభ్యున్నతి కోసం, వారి జీవనోపాధి కోసం కృషి చేస్తున్న నారా లోకేష్ కు కుట్టుమిషన్లు అందుకున్న లబ్ధిదారులు ధన్యవాదములు తెలియజేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ టీడీపీ మహిళ అధ్యక్షురాలు ఆరుద్ర భూలక్ష్మి మాట్లాడుతూ నారా లోకేశ్ మంగళగిరి నియోజకవర్గంలో ఇప్పటికే పేద, బడుగు, బలహీన వర్గాలకు ప్రజలకు అండగా ఉంటూ వస్తున్నారు. ఎందరో చిరు వ్యాపారులకు తోపుడు బండ్లు, ఇస్త్రీ, ఐస్ క్రీం, టిఫిన్ బండ్లు ఉచితంగా అందజేసి, వారి కుటుంబాల్లో వెలుగులు నింపారు. ఇప్పుడు మహిళలనూ చిన్న తరహా పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దుతున్నారు. ఇందుకు గానూ స్త్రీ శక్తి సంక్షేమం పేరుతో మంగళగిరి నియోజకవర్గంలోని మహిళలకు కుట్టు మిషన్లు అందజేయడమే కాకుండా వారికి దుస్తుల రూపకల్పనలో నైపుణ్యం పెంచేలా శిక్షణ ఇస్తున్నట్లు ఆరుద్ర భూలక్ష్మి చెప్పారు. మహిళల అభ్యున్నతికి టీడీపీ ప్రకటించిన మేనిఫెస్టో గురించి మహిళలకు వివరించారు. మహిళలు ఆర్థికంగా స్థిరపడితే, ఆ కుటుంబం అన్నివిధాలా ప్రగతి సాధిస్తుందన్న ఆలోచనతోనే ఆది నుంచి చంద్రబాబు మహిళలకు అన్నిరంగాల్లో ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. 18ఏళ్లు దాటిన ప్రతి మహిళకు నెలకు రూ.1500, ఏటా మూడు వంట గ్యాస్ సిలిండర్లు, తల్లికి వందనం పథకం కింద కుటుంబంలో ఎంతమంది బిడ్డలు చదువుకున్నా రూ.15 వేలు చొప్పున, ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, ఇంటింటికీ కుళాయి వంటి పథకాలు నిజంగా మహిళలకు వరాలే అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి తమ్మిశెట్టి జానకీదేవి, రాష్ట్ర తెలుగు మహిళ ప్రధాన కార్యదర్శి ఆకుల జయసత్య రాష్ట్ర తెలుగు మహిళ కార్యదర్శి వింజమూరి ఆశాబాల, దుగ్గిరాల మండల పార్టీ అధ్యక్షురాలు కేశంనేని అనిత, దుగ్గిరాల మండల తెలుగు మహిళ ఉపాధ్యక్షురాలు ఆలపాటి జానకీదేవి, దుగ్గిరాల మండల కార్యనిర్వాహక కార్యదర్శి కర్రి జయకుమారి, దుగ్గిరాల మండల తెలుగు మహిళ నాయకురాలు పి సుధారాణి, మండల తెలుగు మహిళ కార్యదర్శి కంచెర్ల సరోజిని, చిలువూరి ఎంపీటీసీ-2 రోజమ్మ తదితరులు పాల్గొన్నారు.

## సెంట్రల్ నియోజకవర్గంలో భవిష్యత్ గ్యారంటీ



విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం కండ్రిక కాలనీ కేర్ అండ్ షేర్ స్కూల్ 3వ లైన్ నుండి భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమం ద్వారా రాజమండ్రి మహానాడు వేదికగా తెలుగుదేశం పార్టీజాతీయ అధ్యక్షులు చంద్రబాబు ప్రకటించిన మినీ మేనిఫెస్టో ప్రజలకు వివరించే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలు పెరిగిన కరెంటు చార్జీలు, నిత్యావసర వస్తువుల ధరలపై మండిపడ్డారు మాకు పథకాలు ఇచ్చేది లేదు గాని మాపై భారాలు వేశారని వారు వాపోయారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిఎన్టియుసి ఉపాధ్యక్షులు పరుచూరి ప్రసాద్, ఎన్టీఆర్ జిల్లా నాయి బ్రాహ్మణ సంఘం కన్వీనర్ సురవరపు నాగరాజు, డివిజన్ ఇంచార్జ్ పలగాని. శివ, టిడిపి సీనియర్ నాయకులు కంకణాల.బాబు, గొర్ల.కోటేశ్వరరావు, డివిజన్ మహిళా అధ్యక్షురాలు తేళ్ళ భవాని, డివిజన్ మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ బాబు, రహీం డివిజన్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

చైతన్యరథం

https://www.telugudesam.org/



నాణ్యమైన విద్య అంశంపై నీతి ఆయోగ్ చేపట్టిన సర్వేలో గతంలో 3వ స్థానంలో ఉన్న ఆంధ్రప్రదేశ్ నేడు వైసీపీ 4 ఏళ్ల పాలనలో 19వ స్థానానికి దిగజారి పోయింది

- జీ.వీ ఆంజనేయులు, పల్నాడు టీడీపీ అధ్యక్షులు

# ఇంటింటికీ భవిష్యత్తుకు గ్యారెంటీ



నూజెండ్ల మండలంలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో జరుగుతున్న భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వినుకొండ నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి, పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు జీ.వీ ఆంజనేయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జి.వి.ఆంజనేయులు టీడీపీ నాయకులతో కలిసి ఇంటింటికి భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు మీసాల మురళీ కృష్ణ యాదవ్ అధ్యక్షతన సైకో పోవాలి సంక్షేమ సారథి చంద్రన్న రావాలంటూ కార్యకర్తల నినాదాలు చేశారు. ఇంటింటికి తెలుగుదేశం, ప్రతి ఇంటికి సంక్షేమం ఇదే తెలుగుదేశం విధానం అని వ్యాఖ్యానించారు.



తంబళ్లపల్లె నియోజకవర్గ ఇంఛార్జి, మాజీ శాసనసభ్యులు శంకర్ యాదవ్ కుమార్తె సింధూర, అల్లుడు మోహిత్‌లను ఆశీర్వదించిన తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు.

# టీడీపీ హాయంలోనే బీసీలకు చైతన్యం

బిసి విశ్వ బ్రాహ్మణ అధ్యక్షులు జంపని

గుంటూరు పార్లమెంట్ బిసి విశ్వ బ్రాహ్మణ అధ్యక్షులు జంపని నాగేశ్వరావు ఆధ్వర్యంలో బిసి విశ్వ బ్రాహ్మణ నాయకులు నగరాలులోని హిమని నగర్‌లో ఇంటింటికి బిసి పోరుబాట కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా గుంటూరు జిల్లా బిసి విభాగం అధ్యక్షులు వేములకొండ శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వేములకొండ శ్రీనివాస్ మాట్లాడుతూ ఎన్టీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు విశ్వబ్రాహ్మణులకు రెండు ఎమ్మెల్యే టికెట్లు ఇచ్చి రాజకీయంగా ఎంతో ప్రోత్సాహించ్చారు. అలాగే చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు విశ్వబ్రాహ్మణ కులానికి కార్పోరేషన్ ఏర్పాటు చేసి 75 కోట్ల కేటాయింపు, 2 లక్షల లోన్లు లక్ష రూపాయలు సబ్సిడీ మీద అందజేశారు. 90 శాతం సబ్సిడీతో ఆదరణ పనిముట్లు అందజేశారు. ఎన్టీఆర్ విదేశీ విద్యా ధీవెన పథకం కింద విశ్వ బ్రాహ్మణ విద్యార్థుల చదువు, ఆడపిల్ల పెళ్లిలకు 35000 సహాయం అందించారని, చిన్న తరహా పరిశ్రమలకు 100 యూనిట్ల వరకు సబ్సిడీపై కరెంటు అందించారన్నారు. జగన్ వచ్చిన ఈ నాలుగేళ్ల కాలంలో విశ్వ బ్రాహ్మణులకు ఎమ్మెల్సీ ఇస్తానని మోసం చేశారు. విశ్వబ్రాహ్మణులకు ఎంతో ఉపయోగకరమైన 272 జీవో రద్దు చేసి మోసం చేశాడు. మంగళ సూత్రాలు చేసే హక్కు విశ్వబ్రాహ్మణులకు ఇస్తానని ఇవ్వకుండా మోసం చేశాడు. విదేశీ విద్య, పెళ్లి కానుక, ఆదరణ పథకం వంటి పథకాలను అటకెక్కించి బీసీలను మోసం చేశాడన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే



గతంలో ఇచ్చినవి తిరిగి సాధించుకోవచ్చు, వాటితో పాటు 50 సంవత్సరాల పెన్షన్, ఎమ్మెల్సీలు ఇస్తానని చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చారన్నారు. 272 జీవోను సాధించుకోవచ్చని తెలిపి స్థానిక ప్రజలలో చైతన్యం కల్పించవచ్చు అని అన్నారు.

# విద్యార్థులను హింసించే కంస మామ జగన్మోహన్ రెడ్డి

## - టీడీపీ నెల్లూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర రెడ్డి -





టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు "ఫీజు ఎక్కడ కంసమామ" పోస్టర్లను జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టిడిపి నెల్లూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర రెడ్డి పాల్గొన్నారు. వైసీపీ ప్రభుత్వ అసంపూర్ణ విద్యార్థి సంక్షేమ పథకాలను నిరసిస్తూ 040 - 49638534 నంబర్‌కు మిస్డ్ కాల్ ఇవ్వాలని పిలుపు ఇచ్చారు. ఈ సందర్భంగా నెల్లూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ తల్లికి వందనం పథకం ద్వారా ఒక ఇంట్లో ఎంతమంది విద్యార్థులు చదువుతుంటే అంతమందికి ఒక్కొక్కరికి రూ.15 వేల సాయం అందిస్తామని మహానాడు సాక్షిగా చంద్రబాబు నాయుడు ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నానని, నాణ్యమైన విద్య అంశంపై నీతి ఆయోగ్ చేపట్టిన సర్వేలో 3వ స్థానంలో ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం వైసీపీ 4 ఏళ్ల పాలన లో 19వ స్థానానికి దిగజారి పోయిందని ఆరోపించారు. రాష్ట్ర వ్యాప్తంగా 84లక్షల మందికి అమ్మఒడికి అర్హత ఉండగా, కేవలం 44 లక్షల మందికి 2వేల కోతతో 13వేల సాయం మాత్రమే అందుతోందని, 2021-22 ఆర్థిక సంవత్సరం అమ్మ ఒడిని ఇవ్వకుండా విద్యార్థులను వైసీపీ ప్రభుత్వం దగా చేసిందన్నారు. టిడిపి హయాంలో 16 లక్షల మంది విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్ అందించగా వైసీపీ పాలనలో విద్యా దీవెన ద్వారా కేవలం 10 లక్షల మందిని అర్హులుగా గుర్తించింది, 3 విడతలు అనగా దాదాపు 2 వేల కోట్ల రూపాయలు బకాయి లు ఉన్నాయి అని అన్నారు. వసతి దీవెన పథకం అర్హులకు 4 విడతల సాయం నిలిచి ఉంది. దాదాపు 2 వేల కోట్ల పెండింగ్ బకాయిలు విద్యార్థులకు ప్రభుత్వం చెల్లించాల్సి ఉంది. అనంతరం టిఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు షేక్ అఫ్రుల్లా, రాష్ట్ర కార్యదర్శి చెరుకూరి నవీన్ మాట్లాడుతూ పీజీ విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్ పథకంను వైసీపీ ప్రభుత్వం ఎత్తి వేసి విద్యార్థులను రోడ్డు పాలు చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా 2 లక్షల మంది విద్యార్థుల సర్టిఫికెట్స్ కళాశాల యాజమాన్యాల వద్ద ఉండి పోయాయని, రాష్ట్ర వ్యాప్తంగా ఖాళీ గా ఉన్న 50867 టీచర్ పోస్టుల భర్తీను నిలిపివేసి ప్రభుత్వ పాఠశాలలను, విద్యా వ్యవస్థ ను వైసీపీ ప్రభుత్వం నీరు గార్చింది. 3.9 లక్షల విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల కు దూరం అయ్యారని మండిపడ్డారు. 5 వేలకు పైగా పేద విద్యార్థులకు తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ హయాంలో ఉచిత విదేశీ ఉన్నత విద్య అవకాశం కల్పించగా నేటి వైసీపీ ప్రభుత్వం 213 మందికి కుదించిందని వ్యాఖ్యానించారు. ఇప్పటికైనా వైసీపీ ప్రభుత్వం కళ్ళు తెరిచి విద్యార్థులకు పెండింగ్ అమ్మ ఒడి, వసతి, విద్యా దీవెన నిధులు విడుదల చేయాలని, లేని పక్షంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలకు సిద్ధం కానున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి చెరుకూరి నవీన్, జిల్లా కార్యదర్శి కార్తీక్ రెడ్డి, జిల్లా నాయకులు షేక్ వసీం, మారుతి, అరవ, నరసింహులు, వెంకటాద్రి, హరి, నౌషాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసులకు జగన్‌రెడ్డి నమ్మకద్రోహం

- వై.ఎస్ కుటుంబం గిరిజనులకు చేసిన ద్రోహం రాజశేఖర్ రెడ్డితోనే ప్రారంభమయింది.
- మన్యంలో 11 మంది ఆదివాసీ మహిళల్ని అత్యాచారాలు చేసిన కామాంధుల్ని వై.ఎస్ ప్రభుత్వం కాపాడింది.
- విశాఖ ఏజెన్సీలో బాక్సైట్ గనుల్ని జగన్ రెడ్డి బినామీ పెన్నా ప్రతాప్ రెడ్డికి కట్టబెట్టారు.
- తండ్రి.. సెజ్ ల పేరుతో గిరిజనుల అసైన్డ్ భూముల్ని రద్దు చేసి ప్రైవేట్ కంపెనీలకు అమ్ముకుంటే.. కొడుకు విద్యుత్ ప్రాజెక్టు ల పేరుతో గిరిజనులకు చెందిన మూడున్నర లక్షల ఎకరాల్ని బలవంతంగా లాక్కుంటున్నాడు.
- జగన్ రెడ్డి ప్రభుత్వం గిరిజనుల అస్తిత్వాన్నే దెబ్బతీస్తోంది. ఏజెన్సీ ప్రాంతాలలో అక్రమ మైనింగ్ కు పాల్పడుతూ వారి హక్కులను కాలరాస్తుంది.
- షెడ్యూల్డ్ తెగల అటవీ చట్టాలను యథేచ్ఛగా ఉల్లంఘిస్తూ వారి భూమి, ప్రకృతి వనరులు, భాష, సంస్కృతి, సాంప్రదాయలపై ముప్పేట దాడి చేస్తుంది.
- తెలుగుదేశం ప్రభుత్వం గిరిజనుల సంక్షేమం కోసం ఐదేళ్లలో రూ.14,210 కోట్లను కేటాయించి రూ.12,529 కోట్లు (89 శాతం) ఖర్చు చేసి ఆస్తులతో కూడిన సంక్షేమాన్ని అమలు చేసి, గిరిజనులకు మునుపెన్నడూ లేని విధంగా సంక్షేమ పథకాలను అందించడం జరిగింది.
- జగన్ రెడ్డి రూ.29,369 కోట్లు కేటాయించి రూ.14 వేల కోట్లు (49 శాతం) కూడా ఖర్చు చేయలేదు. టిడిపి ఖర్చుచేసిన దామాషా ప్రకారం వైకాపా ప్రభుత్వం గిరిజనులకు రూజ.30 వేల కోట్లకు పైగా ఖర్చు చేయాలి. ఈ విధంగా గిరిజనుల రావాల్సిన రూ.16 వేల కోట్లు కోతకోశారు.
- వై ఎస్.రాజశేఖర్ రెడ్డి సైతం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో గిరిజనులకు రూ.6,981 కోట్లు కేటాయించి రూ.2000 కోట్లు ఇతర కార్యక్రమాలకు మళ్లించారు.
- విశాఖ ఏజెన్సీలో బాక్సైట్ తవ్వకాలను తెలుగుదేశం ప్రభుత్వం నిలిపివేస్తే.. జగన్ రెడ్డి లాటరైట్ పేరుతో రూ.15,000 కోట్ల విలువైన బాక్సైట్ తన బంధువు వై.వి.సుబ్బారెడ్డికి కట్టబెట్టారు.
- గిరిజనులకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ లేదా రూ.6000 అందిస్తామని హామీ ఇచ్చి.. గిరిజన తాండాల్లో ఉండేవారికే తప్ప మిగిలిన వారికి ఇచ్చేది లేదని మాట తప్పారు.
- గిరిజన తండాలు, గూడెంలను పంచాయతీలుగా మారుస్తామన్న హామీపై నోరు తెరవడం మానేశారు.
- ప్రమాదవశాత్తు గిరిజనులు మరణిస్తే వారికి అందించే రూ.5లక్షల బీమాను రద్దు చేశారు. ఇప్పటి వరకు ఒక్కరికీ అందించలేదు.
- తెలుగుదేశం హయాంలో మహిళల స్వయం ఉపాధి కోసం రూ.20వేలను పసుపు కుంకుమ ద్వారా పంపిణీ చేస్తే.. దాన్ని తప్పుబట్టి, అవహేళన చేసిన జగన్మోహన్ రెడ్డి.. 45 ఏళ్లకే పెన్షన్ హామీ ఇచ్చి మాట తప్పారు.
- నామినేటెడ్ పనులు, పదవుల్లో రిజర్వేషన్లు కల్పిస్తామని ఆర్భాటంగా ప్రకటించిన జగన్ రెడ్డి.. నాలుగేళ్లలో ఎన్ని సలహాదారులు, ఎన్ని నామినేటెడ్ పదవులు ఎస్టీలకు ఇచ్చారు.?
- 60 మందికి పైగా సలహాదారులను నియమించుకున్న జగన్ రెడ్డి ఎంత మంది ఎస్టీలకు సలహాదారు పదవులిచ్చారు?

**టీడీపీ హయాంలో ఎస్టీ సంక్షేమం:**

- ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం 2013 కు చట్టబద్ధతతో కూడిన మార్గదర్శకాలను జారీ చేసి నోడల్ ఏజెన్సీలను ఏర్పాటు చేశాం.
- ఎస్టీ అభివృద్ధి ప్రణాళిక పర్యవేక్షణ కోసం ఆన్ లైన్ పోర్టల్ ఏర్పాటు చేసి వర్క్ మానిటరింగ్ సిస్టం ద్వారా నూటికి నూరు శాతం పనులను సకాలంలో పూర్తి చేశాం.
- 205 గ్రావిటీ నీటి పథకాలను పూర్తి చేసి గిరిజనులకు శుద్ధమైన త్రాగునీరు అందించాం.
- జగ్జీవన్ జ్యోతి పథకం కింద గిరిజనులకు 100 యూనిట్ల ఉచిత విద్యుత్ అందించాం.
- గిరి పుత్రికా కల్యాణ పథకం ద్వారా ప్రతి గిరిజన యువతికి పెళ్లి పీటలపైనే రూ.50వేలు అందించాం.
- ఆహార శుద్ధి రంగంలో పెట్టుబడులు పెట్టే ఎస్టీలకు 35%, మహిళా పారిశ్రామిక వేత్తలకు 45% రాయితీ కల్పించాం.
- ఇళ్ల నిర్మాణంలో రూ.50వేల నుండి రూ.లక్ష వరకు అదనపు సహాయం అందించాం.
- గిరిజన గ్రామ పంచాయతీల్లో సమాచార సదుపాయాలను మెరుగుపర్చడానికి రూ.90 కోట్లతో గిరిజన ప్రాంతాల్లో గిరినెట్ పథకం ద్వారా 184 మొబైల్ టవర్లను ఏర్పాటు చేశాం.

చైతన్యరథం

# రైతు వ్యతిరేక వైసీపీకి పతనం తప్పదు

- కేంద్రం ప్రకటించిన కనీస మద్దతు ధర ఏ మాత్రం సరిపోదు
- వ్యవసాయం, సాగునీటి రంగాలపై రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం
- ఏపీ రైతు సంఘం సదస్సులో మాజీమంత్రి ప్రత్తిపాటి




రైతు వ్యతిరేక విధానాలను అవలబించిన ప్రభుత్వాలకు పతనం తప్పదని మాజీ మంత్రి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రత్తిపాటి పుల్లారావు హెచ్చరించారు. పల్నాడు జిల్లా నరసరావుపేట ఎస్ఎస్ఎన్ కళాశాలలో ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి రైతు సమ్మేళనంలో ప్రత్తిపాటి పుల్లారావు పాల్గొన్నారు. వ్యవసాయం నిలవాలి.. రైతు గెలవాలి అనే అంశంపై ప్రత్తిపాటి పుల్లారావు మాట్లాడారు. గత నాలుగేళ్లలో వ్యవసాయ రంగానికి ప్రభుత్వం మొండిచేయి చూపెట్టిందని దుయ్యబట్టారు. సంక్షేమంపైనే దృష్టి పెట్టి సాగునీటి, వ్యవసాయ రంగాలతో పాటు అభివృద్ధిని నిర్లక్ష్యం చేశారని ప్రత్తిపాటి ఆరోపించారు. తెదేపా హయాంలో పోలవరం ప్రాజెక్టుకు చంద్రబాబు అత్యంత ప్రాధాన్యం ఇచ్చి పనులు చేయించారని తెలిపారు. ప్రతి సోమవారం పోలవరంపై సమీక్ష నిర్వహించి పనులు పరిగెత్తించారని ప్రత్తిపాటి చెప్పారు. వైకాపా ప్రభుత్వం రివర్స్ టెండర్ పేరుతో పోలవరాన్ని ఆటకెక్కించిందని ప్రత్తిపాటి అన్నారు. పోలవరం ప్రాజెక్టు పూర్తి చేసి ఉంటే ప్రత్యక్షంగా, పరోక్షంగా 13 జిల్లాలకు లబ్ధి చేకూరేదని తెలిపారు. నదుల అనుసంధానికి ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉందని.. నదుల అనుసంధానికి కూడా పెద్దపీట వేసి పట్టిసీమ ద్వారా గోదావరి-కృష్ణా నదులను అనుసంధానం చేశామని ప్రత్తిపాటి తెలిపారు. భవిష్యత్‌లో తాగు, సాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా నదుల అనుసంధానంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని అన్నారు. ఆరుగాలం శ్రమించి పంట పండించిన రైతులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని.. పండించిన పంటకు కూడా సహకారం లేకుండా పోయిందని ప్రత్తిపాటి ఆవేదన వ్యక్తం చేశారు. ఉభయ గోదావరి జిల్లాల్లో జరిగిన నష్టాన్ని చూసేందుకు కూడా సీఎం జగన్ వెళ్లలేదని దుయ్యబట్టారు. పల్నాడు ప్రాంతంలో వాణిజ్య పంటలు మిరప, పత్తికి పెద్దఎత్తున నష్టం జరిగిందని... రైతులను కనీసం పలకరించిన వారు కూడా లేరని పేర్కొన్నారు. రైతుల్లో కూడా ఐక్యత రావాల్సిన అవశ్యకత ఎంతైనా ఉందన్నారు. ఢిల్లీ రైతుల పోరాటాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలని ప్రత్తిపాటి కోరారు. కేంద్రం తీసుకొచ్చిన మూడు వ్యవసాయ చట్టాలను రద్దు చేసేవరకు అవిశ్రాంతంగా పోరాడారని.. అలాంటి పోరాట స్ఫూర్తి దక్షిణ భారతదేశంలో కూడా రావాలని కోరుకుంటున్నానని తెలిపారు. పోరాటాలు జరిగినప్పుడే స్వామినాథన్ సిఫార్సులు అమలవుతాయని, నదుల అనుసంధానం జరుగుతుందని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కూడా రైతుల వెంట నడుస్తాయని అన్నారు. వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చే స్వామినాథన్ కమిటీ సిఫార్సులు కాగితాలకే పరిమితమయ్యాయని.. అన్ని రాజకీయ పార్టీలు మాటలు చెబుతున్నాయి తప్ప ఆచరణలో చూపటం లేదని అన్నారు. స్వామినాథన్ కమిటీ సిఫార్సులు అమలు చేస్తే రైతులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని ప్రత్తిపాటి పేర్కొన్నారు. పల్నాడు జిల్లాలో తెదేపా ప్రభుత్వ హయాంలోనే వరికపూడిశెల ప్రాజెక్టును ప్రారంభించామని... హరిశ్చంద్రాపురం నుంచి నకరికల్లు వరకు మరో ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశామని.. టెండర్లు పిలిచి పనులు కూడా ప్రారంభించామని.. వైకాపా ప్రభుత్వం వచ్చాక 'ఎక్కడ వేసిన గొంగళి అక్కడే' అన్న చందంగా ఉందని ప్రత్తిపాటి తెలిపారు. ప్రైవేటు వడ్డీకి రుణాలు తీసుకోకుండా బ్యాంకులు కూడా సకాలంలో రైతులకు రుణాలు ఇవ్వాలని ప్రత్తిపాటి సూచించారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం పెంచిన మద్దతు ఏమాత్రం సరిపోదని.. అకాల వర్షాలకు పంట మునిగి రైతులు పెద్దఎత్తున నష్టపోతున్నారని ప్రత్తిపాటి పేర్కొన్నారు.

# విష సంస్కృతికి బీజాలు వేస్తున్న వైసీపీ నేతలు



ప్రశాంతతకు మారుపేరు అయిన పొన్నూరు నియోజకవర్గంలో ఎన్నడూ లేని విధంగా విష సంస్కృతికి వైకాపా నేతలు బీజాలు వేస్తున్నారని నియోజకవర్గ తెలుగుదేశం నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. గుంటూరు జిల్లా పొన్నూరులోని పార్టీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. పొన్నూరు మండలం పచ్చల తాడిపర్రు గ్రామంలో వైసిపి పార్టీ వారు ఏర్పాటు చేసుకున్న ఫ్లెక్సీ ను ఆ పార్టీకి చెందినవారే చించుకొని కావాలనే తెలుగుదేశం పార్టీ వారిపై గొడవకు దిగి పట్టపగలు పచ్చలతాటిపర్రు గ్రామం సెంటర్లో గల తెలుగుదేశం పార్టీ జెండా దిమ్మెను పలుగులతో పగలగొట్టి కులం పేరుతో దుర్భాషలాడి నానా బీభత్సం సృష్టించారన్నారు. పొన్నూరు నియోజకవర్గ చరిత్రలో గతంలో ఎన్నడూ లేని విధంగా ఇటువంటి విష సంస్కృతికి వైకాపా బీజం వేసి ప్రజల మధ్య చిచ్చుపెట్టే ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. తెలుగుదేశం పార్టీ హయాంలో మచ్చుకైనా ఇటువంటి సంఘటనలు ఎక్కడ జరగలేదన్నారు. వైకాపా ప్రభుత్వం అధికార అహంకారంతో ఇటువంటి చర్యలకు పాల్పడటం ప్రజాస్వామ్యానికి విరుద్ధమన్నారు. ఈ అరాచకాన్ని ప్రశ్నించడానికి వెళ్లిన పొన్నూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బండ్లమూడి బాబురావుపై అదే గ్రామానికి చెందిన వ్యక్తి పోలీసుల ముందే ద్విచక్ర వాహనంతో హత్య ప్రయత్నం చేయడం వైకాపా ప్రభుత్వ గూండాగిరికి నిదర్శనమని ఆవేదన వ్యక్తం చేశారు. కావున పోలీసులు నియోజకవర్గంలో ఇటువంటి అరాచకాలు పునరావృతం కాకుండా దోషులపై వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకొని శిక్షించవలసిందిగా కోరుకుంటున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పచ్చలతాడి పర్రు గ్రామ పార్టీ ప్రెసిడెంట్ యలవర్తి శేషగిరిరావు, మాజీ ఎంపీటిసి సోమేపల్లి శ్రీనివాసరావు, పొన్నూరు, చేబ్రోలు మండల పార్టీ అధ్యక్షులు బండ్లమూడి బాబురావు, మైలా వెంకటరామరాజు, పొన్నూరు నియోజకవర్గం పోల్ మేనేజ్మెంట్ కోఆర్డినేటర్ మాదాల వెంకటేశ్వరరావు, గుంటూరు జిల్లా రైతు విభాగ ప్రధాన కార్యదర్శి బొర్రు రామారావు, పొన్నూరు నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షులు పఠాన్ ఫిరోజ్ ఖాన్ మరియు ఎద్దు సోంబాబు, పొన్నూరు మండల తెలుగు యువత అధ్యక్షులు మొవ్వా వెంకటకృష్ణయ్య, పొన్నూరు పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులు తోటకూర నరేష్, చేబ్రోలు మండల ప్రధాన కార్యదర్శి అనంత లక్ష్మినారాయణ, గుంటూరు జిల్లా రైతు విభాగ అధికార ప్రతినిధి కొసరాజు బసంత్ బాబు, మాజీ కౌన్సిలర్స్ ఆకుల సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

# జగన్ పాలనలో విద్యారంగం నిర్వీర్యం : గన్ని వీరాంజనేయులు

జగన్ పాలనలో విద్యారంగం నిర్వీర్యమైందని అథమ స్థాయికి విద్యా ప్రమాణాలు దిగజారాయని, స్కాలర్ షిప్స్ ఎగ్గొట్టి అమ్మ ఒడి పేరుతో 84 లక్షల మంది విద్యార్థులుంటే కేవలం 44 లక్షల మంది విద్యార్థులకు వర్తింపజేస్తూ నమ్మకద్రోహం చేశారని ఏలూరు జిల్లా తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు గన్నివీరాంజనేయులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏలూరు జిల్లా భీమడోలు క్యాంపు కార్యాలయంలో టీఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో జిల్లా టీఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు పెనుబోయినమహేష్ యాదవ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న గన్నివీరాంజనేయులు మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం విద్యావిధానాలపై ధ్వజమెత్తారు. నాణ్యమైన విద్యలో గతంలో 3వస్థానంలో ఉంటే నేడు 19వ స్థానంలోకి పడిపోయిందన్నారు. ఈ సందర్భంగా ఫీజెక్కడ కంసమామా, విద్యా దీవెన ఎగ్గొట్టారు, అమ్మవడికి అడ్డంకులు, వసతి దీవెన పేరుతోవంచన అనే పోస్టర్ ను రిలీజ్ చేశారు. ప్రభుత్వం పై పోరాడతం కొసం 040 49638534 కు మిస్స్ డ్ కాల్ ఇవ్వండి మద్దతు తెలపండి. మన హక్కులను మనం సాధించుకుందాం అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి భోగేశ్వరరావు, జిల్లా ఉపాధ్యక్షులు నరేష్ చంద్రబాబు,



జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ కమ్మ వర్ధన్, జిల్లా అధికార ప్రతినిధి పారేపల్లి పవన్, జిల్లా కార్యదర్శి సురం సుధీర్, సెక్రటరీ ములకల శేషు, జంగారెడ్డిగూడెం పట్టణ టీఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు గాలి చైతన్య, ఎనికేపల్లి బాబూరావు తదితరులు పాల్గొన్నారు.

చైతన్యరథం

# 'ఫీజు ఎక్కడ కంసమామ' పోస్టర్ ఆవిష్కరణ

- పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు,
విశాఖ పార్లమెంటు టీఎన్ఎస్ఎఫ్ నాయకులు



విశాఖ టీడీపీ పార్టీ కార్యాలయంలో, ఫీజు ఎక్కడ కంసమామ పోస్టర్ని మాజీ ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు విశాఖ పార్లమెంట్ టీ.ఎన్.ఎస్.ఎఫ్ నాయకులు ఆవిష్కరించారు. విశాఖ పార్లమెంట్ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ..జగన్ మోహన్ రెడ్డి ప్రాథమిక విద్య అధమ స్థాయికి తొక్కేశారు. ప్రాథమిక విద్య దేశంలో ఏపీ 19వ స్థానంలో ఉంది.. ఉపాధ్యాయులను నీచంగా చూసే ప్రభుత్వం. ఈ ప్రభుత్వం.. కేంద్ర ప్రభుత్వ బేసిక్ ఫౌండేషన్ సర్వేల్లో 29వ స్థానంలో ఉంది. 3.90 లక్షల మంది గవర్నమెంట్ స్కూల్స్లో చేరకుండా అడ్మిషన్ తగ్గిపోయాయి. ఉన్నత విద్యలలో తక్కువ అడ్మిషన్స్ అవుతున్నాయి. మాతృభాషని కూడా పూర్తి స్థాయిలో కనుమరుగయ్యేలా చేస్తున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి అవగాహన లేకపోవడం వల్ల దుస్థితి వచ్చింది. ఎయిడెడ్ స్కూల్స్ ఆస్తులు కొట్టడానికి ఆ స్కూల్స్ ని చాలా వరకు మూసివేసారు. 8000 గవర్నమెంట్ స్కూల్స్ ని జగన్ మోహన్ రెడ్డి మూసేశారు. నాడు, నేడు పేరుతో కోట్ల రూపాయలు కొట్టేస్తున్నారు. విదేశీ విద్య ద్వారా.. 230 మందికి మాత్రమే సహాయం చేశారు. వైసీపీ ప్రభుత్వం వచ్చాక, విద్యను పూర్తిగా నాశనం చేసింది. ఈ సమావేశంలో విశాఖ పార్లమెంట్ అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ రావు విశాఖ పార్లమెంట్ టీ.ఎన్.ఎస్.ఎఫ్ అధ్యక్షులు ఎస్.రతన్ కాంత్ , డెక్క ఈశ్వరరావు, బోండా రవికుమార్, పీలా అవినాష్ ,భరత్, మోహన్ శివకుమార్, తదితరులు పాల్గొన్నారు.

# సైకో పాలనలో మహిళలకు రక్షణ లేదు

- ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి బడేటి చంటి





రాష్ట్రంలో కొనసాగుతున్న సైకో పాలనలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ బడేటి చంటి తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఏలూరు విద్యానగర్లో దుండగుల యాసిడ్ దాడిలో తీవ్రంగా గాయపడి ఆసుపత్రి పాలైన వివాహిత యడ్ల ఫ్రాంచిక తల్లిదండ్రులను బడేటి చంటి పరామర్శించారు. వారికి ధైర్యం చెప్పి అనంతరం వారిని విజయవాడలో ఫ్రాంచిక వైద్యం పొందుతున్న ఆసుపత్రికి తన వాహనంలో మణిపాల్ హాస్పిటల్ కి తీసుకువెళ్లిన ఏలూరు నియోజకవర్గం టీడీపీ ఇంచార్జ్ బడేటి రాధాకృష్ణయ్య (చంటి). ఈ సందర్భంగా బడేటి చంటి మీడియాతో మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం సంఘ విద్రోహశక్తులను ప్రోత్సహించడం వల్ల ప్రతిరోజు రాష్ట్రంలో ఏదో మూల ఇటువంటి దారుణమైన సంఘటనలు చోటుచేసుకుంటున్నాయని ఆరోపించారు. మరోవైపు రాష్ట్రంలో గంజాయి సాగు విపరీతంగా సాగుతూ, యువత దానికి బానిసై ఇటువంటి సంఘటనలకు పాల్పడుతున్నారని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విష సంస్కృతిని ప్రోత్సహిస్తూ నిందితులపై కఠిన చర్యలు తీసుకోకపోవడం వలన ప్రజలకు ముఖ్యంగా మహిళలకు రక్షణ లేకుండా పోయిందని ఆయన తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. దుండగుల యాసిడ్ దాడిలో తీవ్రంగా గాయపడిన ఎడ్ల ఫ్రాంచిక పూర్తిస్థాయిలో కోలుకునేంతవరకు అయ్యే వైద్య ఖర్చులను రాష్ట్ర ప్రభుత్వం భరించాలని ఆయన డిమాండ్ చేశారు. ఇదే సమయంలో ఆమెపై యాసిడ్ దాడి చేసిన దుండగులపై కఠిన చర్యలు తీసుకోవాలని, ఆమెకు ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని బడేటి చంటి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో ఆకుల జై సత్య స్టేట్ జనరల్ సెక్రెటరీ మహిళా విభాగంషేక్ ఆశ స్టేట్ ఉప అధ్యక్షులు, కడియాల విజయలక్ష్మి, లంకలపల్లి మాణిక్యాలరావు,పాలాసు పాల్గొన్నారు.

## అక్రమంగా వసూలు చేసిన డబ్బును తిరిగి ఇప్పించాలి

రైతు ప్రధాన కార్యదర్శి ఆకుల రామకృష్ణ



అకాల వర్షాలు, తుఫాన్ల కారణంగా పంట నష్ట పోయిన రైతులకు ధాన్యం కొనుగోలు సంబంధించి రైస్ మిల్లులు వద్ద అక్రమంగా రైతుల నుండి వసూలు చేసిన డబ్బు తిరిగి రైతులకు ప్రభుత్వం ఇప్పించాలని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ రైతు ప్రధాన కార్యదర్శి ఆకుల రామకృష్ణ కోరారు. కొత్తపేట నియోజకవర్గ పార్టీ ఇంచార్జ్ బండారు సత్యానందరావు సూచనలు మేరకు రావులపాలెం పార్టీ కార్యాలయం వద్ద కొత్తపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సమావేశం ఆకుల రామకృష్ణ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 16 నుండి 24వ తేదీ మధ్య గ్రామాల్లో నష్టపోయిన రైతుల నుండి దరఖాస్తులు ద్వారా వివరాలు తీసుకుని జిల్లా కలెక్టర్ అందజేయడం జరుగుతుందన్నారు. ఈ ప్రభుత్వాన్ని పరిహారం అందించాలని కోరుతామని లేని పక్షంలో రానున్న రోజుల్లో వచ్చే చంద్రబాబు నాయుడు ఆ నష్టాన్ని రైతులకు అందిస్తానని హామీ ఇచ్చారని తెలిపారు.

## నిమ్మగడ్డ ఆధ్వర్యంలో 'ఫీజు ఎక్కడ కంసమామ' పోస్టర్ ఆవిష్కరణ



కృష్ణాజిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు జిల్లా టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు నిమ్మగడ్డ సత్యసాయి ఆధ్వర్యంలో జగన్ ప్రభుత్వంలో విద్యార్థులకు జరుగుతున్న అన్యాయ నిరసిస్తూ "ఫీజు ఎక్కడ కంసమామ?" అంటూ పోస్టర్ను ఆవిష్కరించారు. అనంతరం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మరియు మాజీ పార్లమెంట్ సభ్యులు శ్రీ కొనకళ్ళ నారాయణరావు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కొనకళ్ళ జగన్నాధరావు (బుల్లయ్య ) ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

## యువగళం పాదయాత్ర ఏర్పాట్లకు మండలాల నాయకులతో సమీక్షా సమావేశం



వెంకటగిరి నియోజకవర్గములో ఈనెల 16 వ తేదీన వెంకటగిరి నియోజకవర్గంలో జరగబోయే యువగళం పాదయాత్రకి ముందుగా ఏర్పాట్లు సిద్ధం చేయడానికి అన్ని మండలాల ముఖ్య నాయకులతో నిర్వహించిన వెంకటగిరి నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు, నియోజకవర్గ ఇంఛార్జీ కురుగొండ్ల రామకృష్ణ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గంగోడు నాగేశ్వరరావు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమా నికి అన్ని మండలాల అధ్యక్షులు, ముఖ్య నాయకులు, అన్నిఅనుబంధ కమిటీల అధ్యక్షులు పాల్గొన్నారు.

చైతన్యరథం

# రాష్ట్రాన్ని అప్పులాంధ్రప్రదేశ్‌గా మార్చిన జగన్‌రెడ్డి

▼ భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమానికి మద్దతు తెలిపిన కాపు నాయకులు
▼ విజయవాడ తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్



ముఖ్యమంత్రి వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రాన్ని అప్పులాంధ్రప్రదేశ్ మార్చారని తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ అన్నారు. కేంద్రం నుంచి ఐదు లక్షల కోట్లు, రాష్ట్ర ప్రభుత్వం పది లక్షల కోట్ల రూపాయాలను జగన్‌రెడ్డి అప్పులు చేసి రాష్ట్ర ప్రజలపై అప్పుల భారాలను మోపిందన్నారు. బుధవారం ఉదయం 20వ డివిజన్ కృష్ణలంక సత్యం దొడ్డి డొంక రోడ్డు చివర ఉన్న సాయిబాబా గుడి ప్రాంతంలో భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమం జరిగింది. ఎమ్మెల్యే గద్దె రామమోహన్ హజరై ప్రతి ఇంటికి వెళ్ళి వచ్చే ఎన్నికల్లో టీడీపీ గెలిచి అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేసే సంక్షేమ కార్యక్రమాల గురించి వివరించారు.

**డివిజన్ లోని పి. ఏడుకొండలకు స్వయం** ఉపాధి నిమిత్తం రూ.25 వేలు విలువ చేసే ఇస్త్రీ బండిని ఎమ్మెల్యే గద్దె రామమోహన్ ఉచితంగా అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గద్దె రామమోహన్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం అప్పుల పాలైందన్నారు. అమిత్ తాజాగా వైజాగ్లో చేసిన వాఖ్యలే నిదర్శనమన్నారు. కేంద్రం ఇచ్చిన 5 లక్షల కోట్లు రూపాయిలకు జగన్‌రెడ్డి ప్రభుత్వం లెక్కలు చెప్పడం లేదన్నారు. అప్పు తెచ్చిన పది లక్షల కోట్ల రూపాయాలకు కూడా జగన్మోహన్ రెడ్డి లెక్కలు చూపించడంలేదన్నారు. ఒక ఏడాది బడ్జెట్ లో రూ.40 వేల కోట్లకు లెక్క చెప్పలేని పరిస్థితిలో జగన్‌రెడ్డి ప్రభుత్వం ఉందన్నారు. ప్రతి ఏడాది రాష్ట్ర ఖజానాలోని ప్రతి రూపాయికి ఆదాయ, వ్యయాలను ప్రజలకు లెక్కలు చెప్పాలన్నారు. ఈ ప్రభుత్వం బాధ్యతగా వ్యవహారించడం లేదన్నారు. ముఖ్యమంత్రి ఏ రోజు ఆయన స్వయంగా ఏ విషయం ప్రజలకు చెప్పలేదన్నారు. వివేకానందరెడ్డి హత్య కేసులో ఇప్పటికీ ఏమి జరిగిందో జగన్‌రెడ్డి ప్రభుత్వం నోరు విప్పడం లేదన్నారు. రాష్ట్రంలో అపధర్మ ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు ఉన్న సమయంలో వివేకానందరెడ్డి హత్య జరిగిందని, అప్పుడు టీడీపీ వారే ఈ హత్య చేశారని వైఎస్సార్సీపీ నాయకులు ప్రచారం చేశారన్నారు. జగన్ ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసి నాలుగు సంవత్సరాలు దాటుతున్నా నేటికి ఈ కేసులపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదన్నారు. ఈ కేసును విచారిస్తున్న సీబీఐ వారు ఒక వ్యక్తిని అరెస్ట్ చేస్తామంటే జగన్మోహన్రెడ్డి ఎందుకు అడ్డు పడుతున్నారని ఎమ్మెల్యే గద్దె రామమోహన్ ప్రశ్నించారు. రూ.8లక్షల కోట్లు జగన్మోహన్రెడ్డి అప్పు తెచ్చారని అది రాష్ట్ర ప్రజలపైనే పడుతుందని, అస్సలుతో పాటుగా వడ్డీ కూడా రాష్ట్ర ప్రజలే చెల్లించాలన్నారు. ఇదే విధంగా పాలన జరిగితే లీటరు మంచి నూనె ప్యాకెట్ ధర రూ.2వేలు అవుతుందన్నారు. అప్పులు తీర్చడానికి ప్రజలపై భారాలు వేస్తున్నారని చెప్పారు. ఈ విషయాలు అన్ని ప్రజలు గమనించి వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి ఓట్లు వేసి రాష్ట్రాన్ని కాపాడుకుందామని ఎమ్మెల్యే గద్దె రామమోహన్ చెప్పారు.

**కాపు సంఘం నాయకుడు ముళ్ళపూడి నాగేశ్వరరావు మాట్లాడుతూ..** మంచి మనిషి, మంచి మనస్తత్వం ఉన్న గద్దె రామమోహన్ను తూర్పు నియోజక వర్గ ఎమ్మెల్యేగా మళ్ళీ గెలిపించుకుంటా మన్నారు. వైఎస్సార్సీపీ మళ్ళీ అధికారం లోకి వస్తే ప్రజలపై భారాలు మోయలేనంతగా మోపుతారన్నారు. సంక్షేమ పథకాలు ఇస్తానంటూ అధికారంలోకి వచ్చిన జగన్మోహన్రెడ్డి కరెంట్ బిల్లు ఎక్కువ వచ్చిందని ప్రభుత్వ పథకాలను నిలిపివేస్తున్నారని చెప్పారు. హైదరాబాద్ను తానే అభివృద్ధి చేశానని గతంలో చెప్పిన కేసీఆర్ ఇప్పుడు హైదరాబాద్ను చంద్రబాబునాయుడే అభివృద్ధి చేశారని చెబుతున్నారు. అందువల్ల రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకోవా లంటే వచ్చే ఎన్నికల్లో టీడీపీకే ఓట్లు వేయాలన్నారు. జగన్‌రెడ్డి చెబుతున్న మాటలు విని ప్రజలు మోసపోవద్దని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో మోటేపల్లి చిన్నా, చింతా వెంకటేశ్వర రావు, పునమోలు లక్ష్మీ, గళ్ళా శ్రీను, పాలడుగు సాంబశివరావు, వన్నెంరెడ్డి రాధాకృష్ణ, అడపా శివ, రావి శేషు, మాదాల చిన్నతల్లి, తన్నీరు పుల్లారావు, ఇస్రం దానియేలు, వేముల దుర్గారావు, గోగుల రమేష్, మైలమూరి పీరుబాబు, జయరామ్, మోటేపల్లి రాజా తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ పాలనలో విశాఖ అభివృద్ధి శూన్యం

- హైదరాబాద్‌తో పోటీ పడాల్సిన నగరం నానాటికి దిగజారిపోతుంది
- టీడీపీ విశాఖ పార్లమెంట్ నియోజకవర్గం ఇంచార్జ్ ఎం భరత్



వైసిపి పాలనలో విశాఖ అభివృద్ధి శూన్యం అని తెలుగుదేశం పార్టీ విశాఖ పార్లమెంట్ నియోజకవర్గం ఇంచార్జ్ ఎం భరత్ అన్నారు. బుధవారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల శ్రీ భరత్ మాట్లాడుతూ.. విశాఖ పార్లమెంటు పరిధిలో ఏడు నియోజకవర్గాల్లో పర్యటిస్తాం. విశాఖలో వైసిపి పాలనలో అభివృద్ధి శూన్యం, జీవన పరిస్థితులు దారుణంగా వున్నాయన్నారు. డ్రైనేజీ గోడలు కూలిపోయి ఏళ్ళు గడుస్తున్న నిర్మాణాలు లేవు. కాలుష్యం ఒక ప్రధాన సమస్యగా ఉందని, దోమల బెడదకూడా విపరీతంగా వుందన్నారు. పేదలకు మేలు చేయాలనుకుంటే టిడ్కో ఇళ్ళు ఇప్పటికీ ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. అమరావతిలో తొందరగా పేదలకు ఇళ్ళు ఇవ్వాలన్న ఆత్రుతా దేనికి. ఎయిడ్ స్కూల్స్ రద్దుతో సెయింట్ ఆంథోనీ, సెయింట్ పీటర్ స్కూల్స్ మూత పడడం చాల బాధాకరమైన విషయమని అన్నారు. ఇచ్చిన పథకాలతో సంతోషంగా వున్నామని ఏఒక్కరూ చెప్పడంలేదని అన్నారు. ప్రతి వార్డులో పథకాలు ఆగిపోయాయన్న అంశాలే మా దృష్టికి వచ్చాయని చెప్పారు. హైదరాబాదుతో పోటీ పడాల్సిన నగరం నానాటికీ దిగజారిపోతోందన్నారు. శాసనసభ మాజీ సభ్యులు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ గండి బాబ్జి మాట్లాడుతూ.. ఆరు వారాల పాటు మీకోసం మీభరత్ కార్యక్రమం నిర్వహించాము అని అన్నారు ప్రజల కష్టాలు సమస్యలు స్వయంగా తెలుసుకున్నాము అని అన్నారు. పోర్టు ప్రదేశంలో బల్క్ కార్గో బహిరంగంగా విడిచి పెడుతున్నారని అన్నారు. దీని వల్ల కాలుష్య సమస్య తీవ్రంగా వుంది దానికి ప్రత్యామ్నాయం చూపాలి అని చెప్పారు. పాతనగరంలో డ్రైనేజీ సమస్య వుంది. తాగునీటి పైప్ లైన్లు దెబ్బతినడంతో చాలా ప్రాంతాలలో కలుషిత నీటి సమస్య ఉందన్నారు. 33 వార్డు వెంకటేశ్వర మెట్టలో భూములపై దేవాదాయ శాఖ విభాగం వేధిపులు ఎక్కువగా వున్నాయని అన్నారు. జగదాంబ , పూర్ణ మార్కెట్ కూడళ్లలో ఫుట్ ఓవర్ బ్రిడ్జి లు కావాలి అని చెప్పారు. పాతనగరం వాసులకు సబ్బవరం, పైడివాడ, అగ్రహారం గ్రామాలలో గృహాలు ఎందుకు ఇచ్చారో చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.

## నష్టపోయిన రైతుకు నష్టపరిహారం చెల్లించాలి

- మాజీమంత్రి గొల్లపల్లి సూర్యారావు



దాళ్వా పంట కోతల సమయంలో కురిసిన వర్షాలకు నష్టపోయిన రైతులకు నష్ట పరిహారం ఇవ్వాలని మాజీమంత్రి గొల్లపల్లి సూర్యారావు అన్నారు. శంకరగుప్తం గ్రామంలో సర్పంచ్ రాపాక ఆనందకుమార్ ఇంటి వద్ద "పంట పోయింది నష్టపరిహారం ఇవ్వండి" అనే నినాదంతో జరిగిన నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశంలో మాజీమంత్రి గొల్లపల్లి సూర్యారావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీమంత్రి గొల్లపల్లి సూర్యారావు మాట్లాడుతూ దాళ్వా పంట కోతల సమయంలో కురిసిన అకాల వర్షాలకు ఉభయ గోదావరి జిల్లాల రైతులు తీవ్రంగా నష్టపోయారని, నష్టాన్ని అధికారులు ఇప్పటి వరకు అంచనా వెయ్యలేదని, నష్టపోయిన రైతులకు ఇప్పటి వరకు నష్టపరిహారం కొరకు ప్రభుత్వం ఏ విధమైనా ప్రకటన చెయ్యలేదని రైతుకు ఏ విధమైన లబ్ధి ప్రభుత్వం అందజేయ్యలేదని అన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిరసనగా జూన్16 వ తేదీ నుండి 24వ తేదీ వరకు గ్రామాలలో ప్రతీ మూడు వందల కుటుంబాలకు స్టాల్స్ ఏర్పాటు చేసి రైతుల నుండి ప్రజాభిప్రాయాన్ని ఒక పత్రం ద్వారా సేకరిస్తామని నియోజకవర్గ స్థాయిలో సేకరించిన పత్రాలను 26వ తేదీన జిల్లా స్థాయిలో ఉన్న నియోజక వర్గాల ఇన్చార్జ్‌లు కలెక్టర్‌కు అందజేస్తారని గొల్లపల్లి అన్నారు. టిడిపి సమయంలో రైతు ఒక రాజు లా జీవిస్తే వైస్సార్సీపీ ప్రభుత్వ పాలనలో రైతు పరిస్థితి అగమ్యగోచరంగా మారిపోయిందన్నారు. రైతు సంతోషంగా జీవించాలంటే చంద్రబాబు సీఎం కావాలి అని మాజీమంత్రి గొల్లపల్లి అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ పాలనలో బానిసల్లా బతుకీడుస్తున్న దళితులు

- మాదిగ జాతికి అన్యాయం చేసిన జగన్ రెడ్డికి భజన చేయడానికి సిగ్గనిపించటం లేదా?
- ఆదిమూలపు సురేష్, నందిగం సురేష్, తానేటి వనితలు లు నోరు అదుపులో పెట్టుకోవాలి
- మాజీ మంత్రి కె. ఎస్ జవహర్



మంత్రి ఆదిమూలపు సురేష్ తండ్రి గుర్రంపై తిరిగి దళితుల గౌరవాన్ని పెంచితే.. ఆయన కుమారుడైన సురేష్ మాత్రం పదవి కోసం జగన్ దగ్గర బానిసగా మారి చొక్కా విప్పి దళిత జాతి పరువు తీశారని మాజీ మంత్రి కె ఎస్ జవహర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీలోని దళితులు బానిసలుగా బ్రతుకీడుస్తున్నారు. వారిని చూస్తూ జాలితో కూడిన బాదేస్తోంది. మంత్రి ఆదిమూలపు సురేష్, ఎంపీ నందిగం సురేష్ నోరు అదుపులో పెట్టుకోవాలన్నారు. ఎస్సీలపైనే ఎస్సీ, ఎస్టీ కేసులు పెట్టి జైలుకు పంపినపుడు మీ దళిత పౌరుషం ఏమైంది? పదవుల కోసం జాతిని తాకట్టు పెట్టిన వారు జాతి గురించి మాట్లాడితే నవ్వొస్తోంది. దళిత రాజధాని అమరావతిని నిర్వీర్యం చేసి సిగ్గులేకుండా రాజధానిలో పేదలకు ఇళ్ల స్థలాలిచ్చామంటారా? జగన్ రెడ్డి నాలుగేళ్ల పాలనలో దళితుల్ని బిచ్చగాళ్లలా మార్చారు. దళితుల గురించి మాట్లాడే నైతిక హక్కు వైసీపీకి లేదు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో మలుపు పథకం ద్వారా మాదిగల అభివృద్ధికి అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేశామని ఆయన గుర్తు చేశారు. ముందడుగు పథకం తెచ్చి, మాదిగలకు 2 ఎకరాలు భూమితో పాటు 2 పాడి గేదెలు ఇచ్చి, వారిని అభివృద్ధి పథంలో నడిపించిన ఘనత టీడీపీదే అన్నారు. చంద్రబాబు చేసిన వర్గీకరణ వల్ల గ్రూప్ 1 ఉద్యోగులుగా ఉన్న మాదిగలకు కన్ఫార్డ్ కలెక్టర్లుగా అవకాశం దక్కింది. ఉపాధ్యాయ, అనేక ప్రభుత్వ ఉద్యోగాలతో పాటు ఇంజనీరింగ్, మెడికల్ సీట్లలో పూర్తి న్యాయం జరిగింది. కానీ వర్గీకరణ చేయను అని చెప్పిన జగన్ కి భజన బృందంగా మారి ఆదిమూలపు సురేష్, నందిగం సురేష్, తానేటి వనితలు భజన చేయటం సిగ్గుచేటని ఆయన ఎద్దేవా చేశారు. టీడీపీ హయాంలో జీవో 25 తెచ్చి మాదిగలకు న్యాయం చేశాం. కానీ నేడు ఈ జీవోను జగన్ రెడ్డి తుంగలో తొక్కి మాదిగలకు అన్యాయం చేశారన్నారు. దేశంలో మొట్టమొదటిసారి చర్మకారులకు, డప్పు కళాకారులకు ఫించన్లు ఇచ్చిన ఘనత తెలుగుదేశానిదేనన్నారు.

వైసీపీ ప్రభుత్వం వచ్చాక అదనంగా ఒక్క ఫించన్ అయినా ఇచ్చారా? టీడీపీ హయాంలో నెల్లూరు, దుర్గి ప్రాంతాల్లో లిడ్ క్యాప్‌కి భూములు కేటాయిస్తే...జగన్ రెడ్డి ఆ భూముల్ని ఇళ్ల పట్టాల పేరుతో ఫలహారం చేశారు తప్ప మాదిగలకు ఆయన ఏం చేసిందేంటి అని ప్రశ్నించారు. లిడ్ క్యాప్ ద్వారా సాంకేతిక శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేసి లెదర్ వస్తువుల ఉత్పత్తిలో మాదిగ యువతకు శిక్షణ ఇచ్చి, ఉపాధి కల్పించాం. కానీ నేడు లిడ్ క్యాప్ జగన్ రెడ్డి నిర్వీర్యం చేశారు. రోడ్ల వెంట చెప్పులు కుట్టేవారికి ఓపెన్ కిట్స్ అందించాం. వైసీపీ నాలుగేళ్ల పాలనలో మాదిగలకు ఏం చేశారో చెప్పే దైర్యం మీకుందా?

మీకు చేతనైతే మాదిగలకు న్యాయం చేయండి తప్ప మాదిగ లకు అన్ని విధాల న్యాయంచేసిన చంద్రబాబు నాయుడు ని విమర్శిస్తే సహించేది లేదని బుధవారం ఒక ప్రకటనలో జవహర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

# మంగళగిరిని అవినీతి గడ్డగా మార్చిన ఘనుడు ఆర్కే

- విచ్చలవిడిగా వందల కోట్ల రూపాయల అవినీతికి పాల్పడిన ఎమ్మెల్యే
- నియోజకవర్గంలో మొత్తం గ్రావెల్ దోపిడీ రూ 200 కోట్లు
- వందల కోట్ల అవినీతికి పాల్పడిన ఎమ్మెల్యే ఆర్కే శాసనసభ్యుడుగా అనర్హుడు
- అక్రమ క్వారీ తవ్వకాలను ఆపకపోతే ప్రజా సంఘాలతో నిరసన కార్యక్రమాలు చేపడతాం



మంగళగిరి నియోజకవర్గంలో అభివృద్ధి పనులను మరిచి ఎమ్మెల్యే ఆర్కే విచ్చలవిడిగా వందల కోట్ల రూపాయల అవినీతికి పాల్పడుతూ నియోజకవర్గంలో అవినీతికి బ్రాండ్ అంబాసిడర్‌గా నిలిచాడని టీడీపీ నేతలు ఆరోపించారు. బుధవారం గుంటూరు జిల్లా మంగళగిరి పట్టణంలోని ఎమ్మెస్సెస్ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర అధికార ప్రతినిధి తమ్మిశెట్టి జానకీదేవి, గుంటూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు, రాష్ట్ర తెలుగుమహిళ ప్రధాన కార్యదర్శి ఆకుల జయసత్య రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు కాండ్రు శ్రీనివాసరావు, గుంటూరు పార్లమెంట్ ఎస్సీ సెల్ అధ్యక్షులు వేమూరి మైనర్ బాబులు మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అవినీతి గురించి దుయ్యబట్టారు. నియోజకవర్గంలో వందల కోట్ల అవినీతికి పాల్పడిన ఎమ్మెల్యే ఆర్కే శాసనసభ్యుడుగా అనర్హుడని ధ్వజమెత్తారు. మంగళగిరిని అవినీతి గడ్డగా మార్చిన ఘనత ఆర్కేకు దక్కుతుందన్నారు. ఉండవల్లి కొండను నామ మాత్రపు అనుమతితో రూ.100 కోట్ల దోపిడీకి పాల్పడిన ఇప్పటి వరకు అధికారులు ఉండవల్లి క్వారీపై ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం శోచనీయం అన్నారు. ఎమ్మెల్యే అండతో నీరుకొండలో అక్రమ మట్టి తవ్వకాలలో వాటాలు కుదరక వర్గపోరుతో సొంత పార్టీ నాయకులే విచక్షణా రహితంగా కొట్టుకున్నారు. ఈ సంఘటనలో ఎన్ని ట్రాక్టర్లను సీజ్ చేశారు. ఎంత మందిని అరెస్ట్ చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు.

మంగళగిరి డివైడర్ తొలగింపులో టెండర్ లేకుండా డివైడర్, మట్టి మాయం చేసి దోపిడికి పాల్పడ్డారు. గౌతమ బుద్ధ రోడ్డు వెడల్పుపై బినామీ కాంట్రాక్ట్ తో దోపిడి చేయించింది నిజం కాదా అని పశ్నించారు. రోడ్డు వెడల్పు పేరుతో నాశిరక నిర్మాణం వల్ల ఎమ్మెల్యే ఆఫీసు ఎదుటే మళ్ళీ రోడ్డు వేయాల్సిన దుస్థితి వచ్చినా ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. ఆస్తుల విలువ పెంచడం కోసమే ముడుపులు తీసుకొని ఆత్మకూరులో 70కి పైగా గృహాలు తొలగించింది నిజం కాదా అని వాఖ్యనించారు. కుంచనపల్లి-ప్రాతూరు రోడ్డు వెంబడి కుటుంబాలను బయటకు నెట్టి ఆ చుట్టూ ఉన్న వెంచర్ల వారి వద్ద నుంచి అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేసింది నిజం కాదా అని పశ్నించారు. గతంలో యూనివర్సిటీ వద్ద గల రామకృష్ణా వెంచర్ పై కేసులు వేసి ముడుపులు తీసుకుని కేసు వెనక్కి తీసుకుంది నిజం కాదా..? ప్రకాష్ నగర్ లో గల గేటెడ్ కమ్యూనిటీ అపార్ట్మెంట్ ల విలువలు పెంచడానికి స్పెన్సర్ వద్ద నుండి తాడేపల్లి వరకు ఆక్రమణ తొలగింపు పేరుతో అవినీతికి పాల్పడింది నిజం కాదా అని విమర్శలు గుప్పించారు. ఇప్పటం గ్రామంలో నామ మాత్రపు పర్మిషన్ తో 3 కోట్ల రూపాయలు మట్టి దోపిడీకి పాల్పడింది నిజం కాదా..? గిరి ప్రదక్షిణ పేరుతో కొన్ని కోట్ల రూపాయల మట్టిని దోచుకెళ్లింది నిజం కాదా అని ఆరోపించారు. కాజ గ్రామంలో 20 ఎకరాలలో మట్టిని త్రవ్వించి రూ.10 కోట్ల అవినీతికి పాల్పడ్డారు. గోడవర్రు భూబాగంలో ఉన్న ఇసుకను కృష్ణా జిల్లా నుండి దోపిడీ చేయించి కోట్ల రూపాయలను ముడుపులుగా తీసుకున్నా రని ఆరోపించారు. గుండిమేడ గ్రామంలో ఇసుక దోపిడీ, గడువు తీరినా వ్యవస్థలను అడ్డుపెట్టుకొని కోట్లాది రూపాయల అక్రమార్జనకు పాల్పడ్డారని ఆరోపించారు. ఆర్కే తన అనుచరులు తవ్వే ఇసుక అక్రమ గుంతలలో పడి అనేక మంది పిల్లలు చనిపోయారని వ్యాఖ్యనించారు. స్థానిక ఒక బీసీ నాయకుడికి ఎమ్మెల్సీ పదవిని కట్టబెట్టేందుకు కోట్లాది రూపాయల ముడుపులు తీసుకున్నారు.

ఇందులో ఆర్కే వాటా ఎంత..? అని పశ్నించారు. టిడ్కో గృహ మౌలిక సదుపాయాల పేరుతో బినామీ కాంట్రాక్టర్ లను పెట్టి పూర్తి మౌలిక సదుపాయాలు కల్పించ కుండానే కోట్లు కొల్లగొట్టారు. మట్టి రోడ్ల పేరుతో ఉండవల్లి కొండవద్ద నుండి ఫ్రీగా మట్టి తెచ్చి బిల్లుల రూపంలో దోపిడీ చేస్తున్న వ్యక్తి ఆర్కే అని ఆరోపించారు. వచ్చే ఎన్నికలలో ఎమ్మెల్యే ఆర్కేకు ప్రజాగ్రహం తప్పదని జోస్యం చెప్పారు. అక్రమ క్వారీల తవ్వకాలను ఆపకపోతే ప్రజా సంఘాలను కలుపుకొని నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ మీడియా సమావేశంలో మంగళగిరి పట్టణ టీడీపీ ఉపాధ్యక్షులు గోవాడ దుర్గారావు, ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మల్లవరపు వెంకట్రావు, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు కారంపూడి అంకమ్మరావు, నియోజకవర్గ క్రిస్టియన్ సెల్ అధ్యక్షులు యర్రగుంట్ల భాగ్యరావు, పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు వాకా మాధవరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్యాపిలి పట్టణంలో వైసీపీ నుండి టీడీపీలోకి చేరిక

- రాష్ట్ర అభివృద్ధి చంద్రన్నతోనే సాధ్యం
- డోన్ నియోజకవర్గ టిడిపి అభ్యర్థి ధర్మవరం సుబ్బారెడ్డి

కర్నూలు జిల్లా ప్యాపిలి పట్టణంలో టిడిపి కార్యాలయం నందు అంకిరెడ్డి ఆధ్వర్యంలో డోన్ నియోజకవర్గ టిడిపి అభ్యర్థి ధర్మవరం సుబ్బారెడ్డి సమక్షంలో వై.వేంకటేష్, దుర్గారావు , మల్లిఖార్జున , మహేష్‌తో పాటు 30 కుటుంబాలు వైసిపి నుండి టిడిపి లోకి చేరారు. ప్యాపిలి పట్టణ టిడిపి అధ్యక్షులు భూశెట్టి సుంకయ్య అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో డోన్ నియోజకవర్గ టిడిపి అభ్యర్థి ధర్మవరం సుబ్బారెడ్డి, రాష్ట్ర తెలుగుదేశంపార్టీ కార్యదర్శి వై.నాగేశ్వరావు యాదవ్ మాట్లాడుతూ... ఈ వైసీపీ దుర్మార్గమైన పాలనలో రైతాంగం కానీ, నిరుద్యోగ యువత కానీ, సామాన్య ప్రజలు చాలా ఇబ్బందుకు గురైతున్నారని వచ్చే ఎన్నికల్లో నారా చంద్రబాబు నాయుడునే గెలిపించు కునే రాష్ట్ర అభివృద్ధి చెందుతుందనే నమ్మకంతో, నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు , సామాన్య ప్రజల కష్టాలు తీరుతాదనే ఉద్దేశ్యంతో వైసిపి నుండి టిడిపిలోకి చేరారని అన్నారు. జగన్ రెడ్డి ఒక ప్రణాళిక లేని పాలనతో రాష్ట్రాన్ని అస్తవ్యస్తంగా మార్చాడని, మళ్ళీ రాష్ట్రం గాడిన పడాలంటే వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీనీ తప్పక గెలిపించు కోవాలని అన్నారు.



ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి ఆర్.ఈ.రాఘవేంద్ర , ప్యాపిలి పట్టణ టిడిపి అధ్యక్షులు గండికోట రామ సుబ్బయ్య, నంద్యాల జిల్లా టిడిపి బీసీ సెల్ అధికార ప్రతినిధి రాంమోహన్ యాదవ్, ప్యాపిలి మండలం టిడిపి ప్రధాన కార్యదర్శి మెట్టుపల్లె సుదర్శన్ గారు, క్లస్టర్ ఇంచార్జ్ దానం మధు, బంకు నాగేంద్ర , గండికోట రామాంజనేయులు,చల్లా వీరా, ప్యాపిలి మల్లిఖార్జున, మౌలాలి రెడ్డి , వెంగళాంపల్లె బిసి రెడ్డి వేంకటేశ్వర రెడ్డి, బాలరంగన్న ,కొంగనపల్లె మధు తదితరులు పాల్గొన్నారు.

## ఇళ్లు కూల్చివేసిన బాధితులకు ఆర్థిక సాయం అందించిన దేవినేని ఉమ



ఎన్టీఆర్ జిల్లా, మైలవరం, శాంతినగర్‌లో ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన నలుగురు పేదలకు ఆర్థిక సహాయం మాజీ మంత్రి దేవినేని ఉమ అందజేశారు.

ప్రభుత్వం, అధికారులు కలిసి మంగళవారం మైలవరంలో ఇళ్లు కూల్చేసిన బాధితులు కందుల దమయంతి, నూతక్కి ప్రసాద్, వంగూరి వసంత, గురజాల సుబ్బమ్మ కుటుంబ సభ్యులకు ఒక్కొక్కరికి పదివేల చొప్పున ఆర్థిక సహాయం అందించారు. బాధితులతో కలిసి మైలవరం ఎస్ హెచ్ ఓ లో న్యాయం చేయాలంటూ ఫిర్యాదు చేశారు. నష్ట పరిహారంతో పాటు స్థలాలు ఇచ్చి భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. పేదల ఉసురు ప్రభుత్వానికి తగులుతుందని ఆయన హెచ్చరించారు.

## గౌరు దంపతుల సమక్షంలో టీడీపీలోకి 100 మంది యువకులు



నంద్యాల జిల్లా పాణ్యం నియోజకవర్గం కల్లూరు అర్బన్ 41 వ వార్డ్ వీకర్ సెక్షన్ కాలానికి చెందిన 100 మంది యువకులు, జనార్ధన్ ఆచారి మరియు శివ ఆధ్వర్యం లో పాణ్యం మాజీ ఎమ్మెల్యే టీడీపీ ఇంచార్జి గౌరు చరిత రెడ్డి, టీడీపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు గౌరు వెంకట రెడ్డి సమక్షంలో వారి నివాసంలో తెలుగుదేశం పార్టీ లో చేరడం జరిగింది.వీరిని పార్టీ కండువా కప్పి ఆహ్వానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ లో చేరినవారు శాంతిరాజు, మస్తాన్ వలి, విగ్నేష్,రవితేజ,నాసిర్ వేణు వీరేష్ సూరి,ప్రవీణ్,మహేంద్ర,మధు సిద్దు,తదితరులు పార్టీలో చేరారు.









శ్రీ సత్యసాయి జిల్లా, పుట్టపర్తి నియోజకవర్గం, నల్లమాడ మండల కేంద్రంలో బూత్ ఇంఛార్జిలు, క్లస్టర్ ఇంఛార్జిలు, మండల పార్టీ నాయకులతో బుధవారం సమావేశం నిర్వహించి మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి దిశా నిర్దేశం చేశారు.

ప్రత్యేకం

చైతన్యరథం

https://www.telugudesam.org/

# సొంత పార్టీలోని ఎస్సీలకే కుచ్చుటోపీ ఉద్యోగాలిస్తామని చెప్పి మోసం



## కొలువుల పేరుతో కాసుల దందా

### జీఏడీ పేరుతో నకిలీ ఉత్తర్వులు

- చీరాల సోషల్ మీడియా ఇన్‌చార్జి క్రాంతి కుమార్ అవినీతి బాగోతం
- బాపట్ల ఎంపీ నందిగం సురేష్ పేరుతో అక్రమ వసూళ్లు
- లబోదిబోమంటున్న బాధితులు
- కేసు నమోదు చేసిన పోలీసులు

ఆయన బాపట్ల ఎంపీ నందిగం సురేష్‌కు ముఖ్య అనుచరుడు. వైసీపీ కీలక నేత. ఇంకేముందీ.. ఆ ఎంపీ పేరుతో దందాలు మొదలు పెట్టాడు. ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పిస్తామని నిరుద్యోగుల బలహీనతను సొమ్ము చేసుకునే పనిలో పడ్డాడు. ఏకంగా రూ.70 లక్షల వరకు వసూలు చేసినట్లు తెలియవచ్చింది. అప్పులు చేసి మరీ డబ్బు ముట్టజెప్పిన వారు, కొలువు ఎంతకీ రాకపోవడంతో మోసపోయామని గ్రహించారు. డబ్బులు తిరిగి ఇవ్వాలని అడిగితే బెదిరించడంతో దిక్కుతోచని పరిస్థితిలో పడిపోయారు. కొందరు మానసిక క్షోభకు గురై ఆస్పత్రుల పాలైతే, మరికొందరు ధైర్యంగా పోలీసులకు ఫిర్యాదు చేశారు. సొంత పార్టీలోని ఎస్సీలకే కుచ్చు...



## ఎంపీ నందిగం సురేష్ పేరు చెప్పి చీరాల వైసీపీ సోషల్ మీడియా ఇంచార్జి బడా మోసం

## ఎస్సీ, ఎస్టీ బ్యాక్ లాగ్ పోస్టుల భర్తీ అంటూ నిరుద్యోగుల నుంచి లక్షల్లో వసూలు

# జీఏడీ పేరిట నకిలీ ఉత్తర్వులు

## ఉద్యోగాలు ఇవ్వకపోగా ఉన్నది ఊడ్చేస్తున్నావా జగన్ రెడ్డి?